30-12Pg1exHMNWJQE.qxd:30-12Pg1exHMNWJQE.qxd 01/01/01 9:13 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
30-12-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 332 పేజీలు: 12 వెల: 6.50

యమునలో మన్మోహన్ అస్థికల నిమజ్జనం

మహాకుంభ్ ఒక ఐక్యతా మేళా: పిఎం

9లో

# రాష్ట్రం 100% కరవు రహితం


ఆదివారం ఉండవల్లిలో సిఎం చంద్రబాబు ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన దృశ్యం

## • భారీ ప్రణాళికలు అమలు • వరదల సమయంలో 280 టిఎంసిల నీరు కృష్ణా డెల్టా, సీమకు తరలింపు • 80 లక్షల మందికి తాగునీరు, 7.5 లక్షల ఎకరాలకు సాగునీరు • రూ. 80వేల కోట్లతో 'జలహారం': సిఎం చంద్రబాబు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లు ఇచ్చి...రాష్ట్రాన్ని 100 శాతం కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు భారీ ప్రణాళికలను అమలు చేయబోతున్నారు. ఒకవైపు పోలవరం పూర్తి చేయడం ద్వారా 8 ఉమ్మడి జిల్లాలకు మేలు జరుగుతుంది. పోలవరంతో ఉత్తారంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలకు పోలవరంతో లబ్ధి చేకూరుతుంది. అయితే గోదావరి నదిలో వరదల సమయంలో సరాసరి ఏటా 2 నుంచి 3 వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటి నుంచి 280 టిఎంసిలను వరదల సమయంలో తీసుకోవడం ద్వారా... కృష్ణా డెల్టాకు, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలు సహా ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు లబ్ధి చేకూర్చేందుకు సీఎం చంద్రబాబు కార్యచరణ అమలు చేయబోతున్నారు. రాష్ట్రాన్ని కరువు రహితంగా మార్చేందుకు గోదావరి నీటిని బనకచర్లకు తరలించడమే మార్గం అని ముఖ్య మంత్రి చంద్రబాబు భావిస్తున్నారు. అందులో భాగంగానే గోదావరి వరద జలాలను తరలించడం ద్వారా రాష్ట్రానికి జలహారం కింద అన్ని ప్రాంతాల నీటి అవసరాలు తీర్చనున్నారు. అటు పోలవరం, ఇటు ఈ కొత్త ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలో ప్రతి ఎకరానికి నీళ్లిచ్చే అవకాశం ఏర్పడుతుంది. ప్రభుత్వం ఏర్పడ్డాక 6 నెలలుగా దీనిపై విస్తృత కసరత్తు చేస్తున్న ప్రభుత్వం...ప్రాజెక్టును కార్య రూపం ఇచ్చే విషయంలో కీలక అడుగులు వేస్తోంది. ఉండవల్లిలోని తన నివాసంలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఈ ప్రాజెక్టుపై ఆదివారం ఇరి గేషన్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టు వివరాలుఈ భారీ ప్రాజెక్టు ద్వారా విస్తృత స్థాయిలో రాష్ట్ర రైతాంగానికి, ప్రజలకు, పరిశ్రమ లకు మేలు జరగబోతోంది. ఈ ప్రాజెక్టు పూర్తిఅయితే 80లక్షలమందికి తాగునీరు, >>2



## వరల్డ్ ఛాంపియన్‌గా హంపి

### తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత

ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన హంపి

'ఆట'లో

# ఇక ప్రతినెలా జిల్లాలకు..



### జనవరి నెలాఖరునుంచి పర్యటనలకు ప్రణాళిక

### ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోనున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాపాలన అందిస్తామనే హామీతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్వయంగా రంగంలోకి దిగనున్నారు. కొత్త ఏడాది నుంచి జనం మధ్యకు వెళ్లి వారి ఇబ్బందులు తెలుసుకొనేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. ప్రతి నెల ఒక జిల్లాను ఎంచుకొని పర్యటిస్తారు. ఆ జిల్లాలో వెనుకబడిన, గ్రామీణ ప్రాంతాల్లో క్యాంపు చేసేలా ఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి దిశానిర్దేశం చేశారు.

జిల్లాలోని సమస్యలు, ప్రజల స్థితిగతులు, అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్య క్షంగా పరిశీలిస్తారు. రోజంతా ప్రజలతో మమేక మవుతారు. డిప్యూటీ సిఎం పవన్ అటు ప్రభుత్వం.. ఇటు పార్టీ పైన ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సమూల మార్పులు తీసుకొ స్తామని చెప్పుకొచ్చారు. అయితే, అధికారంలోకి వచ్చిన తరువాత పవన్ ఎలా స్పందిస్తున్నారనేది ప్రజల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో చెప్పిన విధంగా పవన్ స్పందన లేదనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అదే విధంగా గత ఎన్నికల్లో బలం లేదనే కారణంతో జనసేన 21 ఎమ్మెల్యే, 2 ఎంపీ సీట్లకే పరిమితం అయింది.

ఇప్పుడు అధికారంలోకి వచ్చి ఏడు నెలలు పూర్తి కావస్తోంది. అటు జగన్ జనవరి నుంచి జిల్లా పర్య టనలకు సిద్ధమయ్యారు. ఇటు ఢిల్లీ నేతల తోనూ పవన్ సన్నిహితంగా కొనసాగుతున్నారు. ఈ సమ యంలో కూటమిలో ఉంటూనే పార్టీ బలోపేతం కోసం కసరత్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా జనవరి చివరివారంనుంచి ప్రతీ జిల్లాలోనూ వరుసగా పర్యటనలు చేసేలా పవన్ తాజా నిర్ణయం తీసుకున్నారు. డిప్యూటీ సిఎంగా పవన్ ప్రభుత్వ పాలన .. ప్రజాభి ప్రాయం.. లోటుపాట్లు దిద్దుబాటు దిశగా ఈ పర్యటనలు ఉండనున్నాయి. ప్రజలతో మమేకం అయ్యేలా పవన్ తన జిల్లా పర్యటనల పైన కసరత్తు చేస్తున్నారు.

పార్టీ బలోపేతానికి అధికారంలో ఉన్న సమయం లోనే సరైన నిర్ణయాలు తీసుకోవాలని పవన్ భావిస్తున్నారు. ఇందు కోసం ప్రతీ నియోజకవర్గం లోనూ పార్టీ బలం పెరిగేలా తన జిల్లాల పర్యటన వేళ వరుస సమావేశాలకు సిద్దం అవుతున్నారు. పర్యటనల సమయంలో జిల్లాల్లో వెనుకబడిన, గ్రామీణప్రాంతాల్లో క్యాంపు చేసేలాఏర్పాట్లు ఉండాలని తన కార్యాలయ అధికారులకి డిప్యూటీ సిఎం దిశానిర్దేశం చేశారు.అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రత్యక్షంగా ఆయన పరిశీలించనున్నారు. పర్యటనలో రోజంతా ప్రజలతో మమేకం కానున్నారు. అదే విధంగా పార్టీ శ్రేణులకు సమయం ఇవ్వనున్నారు. దీంతో, పవన్ తాజా నిర్ణయంతో ఏపీలో రాజకీయాలు కొత్త మలుపు తీసుకునే అవకాశం కనిపిస్తోంది.

# పేలిపోయిన విమానం

### ద. కొరియాలో లాండ్ అయ్యేముందు దుర్ఘటన

### 179 మంది మరణించినట్లు సమాచారం



**సియోల్, డిసెంబరు 29:** దక్షిణ కొరియాలో ముయూన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘోర ప్రమాదానికి కారణం ల్యాండింగ్ గేర్ వైఫల్యమే అని ప్రాథమికంగా తెలుస్తోంది. థాయ్ రాజధాని బ్యాంకాక్ నుండి బయల్దేరిన ది జేజు ఎయిర్ ఫ్లైట్‌కు చెందిన బోయింగ్ విమానం ల్యాండ్ అవుతూ అదుపుతప్పింది. రక్షణ గోడను ఢీకొని మంటల్లో చిక్కుకుని పేలిపోయింది. విమానం ల్యాండ్ కావడానికి ప్రయత్నించిన సమయంలో ల్యాండింగ్ గేర్ సమస్యతోనే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఇద్దరు సిబ్బంది తప్ప మిగిలిన 179 మంది మరణించినట్లు తెలుస్తోంది. ఈ విమానం అప్పటికే ల్యాండింగ్‌కు యత్నించి విఫలమైందని అధికారులు పేర్కొన్నారు. ఇది నేలపైకి దిగిన తర్వాత రన్‌వే చివరికి వస్తున్న సమయంలో కూడా వేగాన్ని నియంత్రించుకోవడంలో విఫలమైనట్లు చెప్పారు. >>2



## కొత్త సిఎస్‌గా విజయానంద్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్ర ప్రదేశ్ కొత్త ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా విజయానంద్ నియామితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డిసెంబర్ 31వ తేదీన మధ్యాహ్నం నుంచి ఆయన సిఎస్‌గా బాధ్యతలు చేపడతారని ఉత్తర్వులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. సిఎస్ విజయానంద్ పదవీ కాలం వచ్చే సంవత్సరం నవంబరు వరకు ఉంది. ఈ నెల 31 తేదీ మధ్యాహ్నం ప్రస్తుత సిఎస్ నీరబ్ కుమార్ ప్రసాద్ ఉద్యోగ విరమణ చేయనున్నారు. ఈ క్రమంలో దీంతో కొత్త సీఎస్ ఎవరనేది అధికార వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. ఆరుగురి పేర్లు కీలకంగా విన్పించినా ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌లో ఒకరికి అవకాశం దక్కవచ్చని ఈ ఉదయం వరకు భావించారు. సాయిప్రసాద్ పేరు ఎక్కువగా ప్రచారంలో ఉన్నప్పటికీ ఆయనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అవుతారని కచ్చితంగా చెప్పలేమని అధికారవర్గాలు స్పష్టీకరించిన నేపథ్యంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి విజయానంద్‌నే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా సిఎం చంద్రబాబు నాయుడు ఎంపిక చేసారు.ఆయన ఎంపికకు సంబంధించి జిఒ ఆదివారంరాత్రి విడుదలయ్యింది.

# మాతృభాషతోనే మన మనుగడ


### అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సులు నిర్వహించాలి: మంత్రి సత్యకుమార్ యాదవ్

### ఘనంగా ప్రపంచ తెలుగు మహాసభలు


ప్రపంచ తెలుగు మహాసభల వేదికపై నుంచి మాట్లాడుతున్న సత్యకుమార్

**విజయవాడ డిసెంబరు 29 ప్రభాతవార్త ప్రతినిధి:** అనుకరించడం ద్వారా పిల్లలు భాషను నేర్చుకుంటారని ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. మాతృభాషతో మమేకమైతే తెలివితేటలు పెరుగుతాయన్నారు. విజయవాడలో జరుగుతున్న ప్రపంచ తెలుగు రచయితల మహాసభల్లో ఆయన మాట్లాడారు. మాతృభాష నేర్చుకున్న పిల్లల్లో సృజనాత్మకత ఎక్కువగా ఉంటుందన్నారు. విజయవాడలో జరుగుతున్న 6వ ప్రపంచ తెలుగు మహాసభల్లో మంత్రి సత్యకుమార్ పాల్గొన్నారు.తెలుగు భాషాభివృద్ధి, తెలుగు భాషా పరిరక్షణ,రాజకీయ నాయకుల పాత్ర అనే సదస్సులో మంత్రి సత్యకుమార్ ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ.. నా మాతృభాష మరాఠీ అయినా తెలుగులోనే చదువుకున్నాను. నా పిల్లలకు పెద్ద బాలశిక్ష ఇచ్చి చదవమంటున్నా. సంస్కృతి వారసత్వం, పండుగలు అన్నీ భాషతోనే ముడిపడి ఉంటాయి.

తల్లిదండ్రుల చొరవతోనే మాతృభాష మనుగడ సాధ్యపడుతుంది. మన తెలుగుభాష ఎప్పటికీ నిలిచి ఉంటుంది. మైసూరులో తెలుగు భాష అధ్యయన కేంద్రం ఉండేది. 2020లో ఏపీకి తీసుకొని వచ్చారు. కానీ భవనం కేటాయించడానికి వైఎస్సార్సీ ప్రభుత్వం కృషి చేయలేదు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆయన ట్రస్టుకు చెందిన ఓ భవనాన్ని ఇచ్చారు. ప్రాచీన తెలుగు భాష అధ్యయన కేంద్రానికి కూటమి ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది.తర్వలోనే సొంతభవనం అందుబాటులోకి వస్తుంది. భాషాభివృద్ధి ప్రభుత్వం చేతిలో ఉంటుంది. గత ఐదేళ్లలో తెలుగులో విద్యాబోధనపై నిర్లక్ష్యం ప్రదర్శించారు. తెలుగులో చదివితే ఉద్యోగం రాదు అన్న భావన పెరిగింది. ఆంగ్ల భాషపై మక్కువ పెంచే ప్రయత్నం చేశారు. అని సత్యకుమార్ యాదవ్ అన్నారు. అధికారుల కోసం కూడా తెలుగు భాషపై సదస్సు నిర్వహించాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రభుత్వ శాఖల్లో ఆదేశాలు తెలుగులో వచ్చేలా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. >>2



30-12pg2exHMNWJQE.qxd:30-12pg2exHMNWJQE.qxd 01/01/01 9:10 AM Page 1





ప్రయాగ్‌రాజ్‌లో 2025 మహాకుంభమేళా జరుగనున్న గంగా, యమునా, సరస్వతి నదుల సంగమం వద్ద ఆదివారం ఒంటెలపై షికారు చేస్తున్న పర్యాటకులు

# భర్త మరణిస్తే భార్యకు వెంటనే పెన్షన్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక పెన్షన్ తీసుకుంటున్న భర్త చనిపోతే ఆ మరుసటి నెలలోనే భార్యకు వితంతు పింఛన్ మంజూరు చేయాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. సామాజిక పెన్షన్లు అంశంపై నిర్వహించిన కీలక సమీక్షా సమావేశంలో కచ్చితంగా ఫ్యామిలీ పెన్షన్ తరహాలో విధానం ఉంటుంది.అయితే మరణించిన భర్తకు ఎంతయితే పెన్షన్ వస్తుందో ఆ తరువాతి నెల నుంచి అదే మొత్తంలో ఫించను ఇవ్వాల్సి ఉంటుంది, సిఎం చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా అధికారులు వారికి పెన్షన్లు మంజూరు చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి ఈ నెల 15 మధ్య వితంతువులుగా మారిన 5,402 మందికి స్పౌజ్ కేటగిరీలో పెన్షన్ మంజూరు చేశారు. ఈ నెల 31న వీరికి రూ.4 వేల చొప్పున ప్రభుత్వం పింఛన్ అందించనుంది. వీరితో పాటు గత 3 నెలలుగా పింఛన్ తీసుకోలేని 50 వేల మందికి కూడా సర్కారు పెన్షన్ అందించనుంది. కాగా, నవంబరులో శ్రీకాకుళం జిల్లాలో పర్యటన సందర్భంగా సిఎం చంద్రబాబు వితంతు పెన్షన్లపై కీలక ఆదేశాలిచ్చారు. అయితే, గతంలో పింఛన్ తీసుకునే భర్త చనిపోతే భార్యకు పెన్షన్ అందించేవారు. అప్లై చేసుకున్న ఆరేడు నెలలకు పెన్షన్ మంజూరయ్యేది. అలా కాకుండా ఆ తర్వాతి నెలలోనే వారికి పెన్షన్ అమలు చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

**ఒకరోజు ముందుగానే..**

కాగా, ప్రతి నెలా ఒకటో తేదీనే పెన్షన్లు పంపిణీ చేస్తుండగా.. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు లబ్ధిదారులకు పింఛన్ అందిస్తారు. ఈసారి ఒకటో తేదీన సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే డిసెంబర్ 31వ తేదీనే పెన్షన్ అందించనున్నారు. ఏదైనా సాంకేతిక కారణాలతో పెన్షన్ అందుకోలేకపోయిన వారికి ఆ మరుసటి రోజు పింఛన్ అందిస్తారు.

# 'న్యూఇయర్' రోజున గ్రీటింగ్ కార్డులపై జాగ్రత్తలు

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** న్యూఇయర్ పేరిట శుభాకాంక్షలంటూ సైబర్ నేరస్థులు మోసాలకు పాల్పడే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే ప్రజలను అనేక రకాలుగా బురిడీ కొట్టించారని, న్యూ ఇయర్ సందర్భంగా కొత్త తరహా మోసా లకు పాల్పడే అవకాశం ఉందని సైబర్ పోలీ సులు యంత్రాంగం వివరిస్తూ ప్రకటనలు జారీ చేసింది.. గ్రీటింగ్ కార్డుల పేరుతో నేరాలు జరిగే ప్రమాదం ఉన్నందున ప్రజలు దీనిపై అవగాహన పెంచుకోవాలని సూచిస్తున్నారు. డిసెంబర్ 31 నుంచి జనవరి మెదటి వారం వరకూ గ్రీటింగ్ కార్డులపేరుతో వాట్సాప్ మెసే జ్‌లు, మెయిల్స్‌ను సైబర్ కేటుగాళ్లు పంపే అవకాశం ఉందని పోలీసులు చెబుతున్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులకు మీ పేరుతో న్యూ ఇయర్ గ్రీటింగ్ కార్డులు పంపాలను కుంటే ఈలింక్‌ను క్లిక్ చేయాలంటూ మెసేజ్‌లు పంపే ప్రమాదం ఉందనిహెచ్చరిస్తున్నారు. సైబర్ కేటుగాళ్లు పంపే అలాంటి లింకులపై ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయెద్దని సూచిస్తు న్నారు. ఆలింకులపై నొక్కితే ఏపీకే ఫైల్ రకం మాల్వేర్‌తో మీ ఫోన్ లేదా ల్యాప్ ట్యాప్‌లు హ్యాక్ చేస్తారని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీ ఫోన్ హ్యాక్ అయితే దాని యాక్సెస్ సైబర్ కేటుగాళ్ల చేతుల్లోకి వెళ్తుందని చెబుతున్నారు. దీంతో మొబైల్ డేటా, ఫొటో, వీడియో గ్యాలరీలు, కాంటాక్ట్ నంబర్లు వంటివి దొంగిలిస్తారని హెచ్చరిస్తున్నారు. మీ బ్యాంక్ ఖాతా వివరాలు సైతం వారి గుప్పిట్లోకి వెళ్తాయని, దీంతో మీరు ఆర్థిక మోసానికి గురయ్యే ప్రమాదం ఉందని చెబుతున్నారు.

# కరవు రహితం

>> 7.5 లక్షల ఎకరాల ఆయకట్టుకు కొత్తగా సాగునీరు అందుతుంది. దీనితో పాటు 22.5 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించవచ్చు. పరిశ్రమలకు దాదాపు 20 టిఎంసిల నీటిని వినియోగించవచ్చు. ఎగువున ఉన్న ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నదికి తగిన విధంగా నీటి ప్రవాహాలు రావడం లేదు. మరో వైపు గోదావరి నదిలో ప్రతి ఏడాది వేల టిఎంసిల నీరు వృధాగా సముద్రంలో కలుస్తోంది. ఈ నీటిలో కనీసం 280 టిఎంసిల నీటిని వరద సమయంలో వినియోగించుకోవాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యం. దీని కోసం రెండు మూడు రకాల ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గోదావరి నీటిని కృష్ణా నదికి తరలిస్తారు. కృష్ణా నది నుంచి నాగార్జున సాగర్ కుడి కాలువ ద్వారా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలిస్తారు. 200 టిఎంసిల సమర్థంతో బొల్లాపల్లి రిజర్వాయర్ నిర్మిస్తారు.

అక్కడి నుంచి బనకచర్ల హెడ్ రెగ్యులేటర్‌కు నీటికి తరలిస్తారు. బొల్లాపల్లి నుంచి బనకచర్లకు 31 కి.మీ టన్నెల్ ద్వారా నీటిని తరలిస్తారు. బనకచర్ల హెడ్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ, నిప్పుల వాగుకు నీళ్లు వెళుతుంటాయి. నిప్పుల వాగు ద్వారా సోమశిల, కండలేరుకు నీటిని తరలిస్తారు. ఇప్పుడు ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే నీటిని వివిధ లిఫ్టులు, కాలువల ద్వారా అన్ని ప్రాజెక్టులకు తరలిస్తారు.ఇటు కృష్ణా డెల్టాకు..అటు సీమకు...ఈ ప్రాజెక్టు పూర్తైతే ఎంత దుర్భర పరిస్థితులున్నా సీమ జిల్లాలకు, పెన్నా ద్వారా నెల్లూరుకు నీరు ఇవ్వొచ్చు. ఈ ప్రాజెక్టు ద్వారా నాగార్జున సాగర్ కుడికాలువ ద్వారా సాగయ్యే పంటలకు కూడా సమృద్ధిగా నీటిని అందజేయవచ్చు. అలాగే ఉమ్మడి ప్రకాశం జిల్లాలో కరువు ప్రాంతంగా ఉన్న వెలుగొండ ప్రాజెక్టు నీటి అవసరాలను కూడా తీర్చుతుంది. గోదావరిలో వరద సమయంలో 280 టిఎంసిల నీటిని సీమకు తరలిస్తారు. పోలవరం ప్రాజెక్టు ఎగువ నుంచి రోజుకు మూడు టిఎంసి నీటిని తరలిస్తారు. ఒక టిఎంసి నీళ్లు కృష్ణా డెల్టాకు ఇస్తారు. అంటే 280లో కనీసం 80 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు కేటాయిస్తారు. ఈ స్థాయిలో నీటిని గోదావరి నుంచి తరలించాలంటే పోలవరం కుడికాలువ సామర్థ్యాన్ని పెంచాల్సి ఉంటుంది.

పోలవరం కుడికాలువను 17 వేల క్యూసెక్కుల సామర్థం నుంచి 28 వేల నుంచి 30 వేల క్యూసెక్కులకు పెంచుతారు. అదే విధంగా తాడిపూడి లిఫ్ట్ స్కీమ్ కాలువ సామర్థ్యాన్ని కూడా 1500 క్యూసెక్కుల నుంచి 10 వేల క్యూసెక్కులకు పెంచి నీటిని తరలిస్తారు. కేవలం గోదావరికి వరదల సమయంలోనే నీటిని తీసుకోవడం ద్వారా....సముద్రంలో వృధాగా పోయే నీటిని మాత్రమే తీసుకోవడం ద్వారా గోదావరి డెల్టాకు ఈ కొత్త ప్రాజెక్టు వల్ల నీటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.కేంద్ర ఆర్థిక సాయానికి ప్రయత్నాలుప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ ప్రాజెక్టు చేపట్టడం అంత సులభం కాదు. అయితే ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే ఇదే పెద్ద గేమ్ ఛేంజర్ అవుతుందని సిఎం చంద్రబాబు భావిస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం రూ.70 వేల నుంచి రూ.80 వేల కోట్లు ఖర్చు అవుతుందని తెలుస్తోంది.

54 వేల ఎకరాల భూ సేకరణ జరపాల్సి ఉంటుంది. 4 వేల మెగావాట్ల విద్యుత్ అవసరం అవుతుంది. పెద్ద మొత్తంలో ఫారెస్టు భూములు కూడా సేకరించాల్సి ఉంటుంది. ఇవన్నీ జరగాలంటే భారీ వ్యయం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఇంత వ్యయం చేసే అవకాశం లేదు. దీంతో ఈ ప్రాజెక్టు అవసరాన్ని, ప్రయోజనాలను కేంద్రానికి వివరించిన ముఖ్యమంత్రి కేంద్ర సాయం కూడా తీసుకుని దీన్ని పూర్తి చెయ్యాలని భావిస్తున్నారు. ఈ వారంలో జరిగిన ఢిల్లీ పర్యటనలో కేంద్ర పెద్దలతో ఈ ప్రాజెక్టుపై సీఎం చంద్రబాబు చర్చించారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్‌కు ప్రాజెక్టు అవసరాన్ని వివరించి ఆర్థిక సాయంపై విన్నవించారు. సాధ్యమైనంత త్వరగా ప్రాజెక్టుకు అనుమతులు పొంది, టెండర్ల ప్రక్రియ పూర్తి చెయ్యాలని సిఎం ఆదేశించారు.

రాష్ట్ర ప్రజల అవసరాల దృష్ట్యా అత్యంత వేగంగా, ప్రాధాన్యంతో ఈ ప్రాజెక్టు పూర్తి చెయ్యాలని భావిస్తున్నామని...అందులో భాగంగా ఈ ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు వేగంగా జరగాలని సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్ కుమార్ తో పాటు ఇతర ఇరిగేషన్ శాఖ అధికారులు, సిఎంవో అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణా ప్రజాప్రతినిదుల లేఖలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు : టిటిడి

**తిరుమల, డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వివాదాలు...తెలంగాణా ప్రజాప్రతినిధుల విమర్శలు ఉన్నా టిటిడి వారి సిపార్సు లేఖలకు దర్శనాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు మీడియాకు తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న తెలంగాణా ప్రజాప్రతినిదుల లేఖలకు రెండు రోజులు దర్శనాలు కల్పిస్తారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని ఆయన తెలిపారు. దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.



ఆదివారం విజయవాడలో ప్రపంచ తెలుగురచయితల మహాసభల ముగింపు సభలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్

# మాతృభాషలోనే విద్యాబోధన జరగాలి

## తెలుగు రచయితల మహాసభల ముగింపు కార్యక్రమంలో మంత్రి దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలోనే ప్రాథమిక విద్యాబోధన జరగాలని రాష్ట్ర సాంస్కృతిక శాఖా మంత్రి కందుల రమేష్ అన్నారు.మాతృభాషకు తల్లిపాలకు,పోత పాలకు ఉన్నంత తేడా ఉందన్నారు.విజయవాడలో గత రెండు రోజులుగా జరుగుతున్న 6వ ప్రపంచ మహా సభల ముగింపు కార్యక్రమానికి దుర్గేష్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు.మహాసభల నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలిపారు.ఈ మహా సభలో చేసిన మొత్తం 18 తీర్మానాల ప్రతిని మంత్రికి అందజేసారు.ఈ సందర విజయవాడ కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో రెండోరోజూ సాహితీ ప్రేమికులు సందడి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామోజీ పేరిట ప్రధాన వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు.గత అయిదేళ్లుగా తెలుగు భాషకు తూట్లు పొడిచేలా గత ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు.ఆంగ్ల భాషలోనే భోదన జరగాలని గత ప్రభుత్వం నిర్ణయించి ద్రోహం చేసిందన్నారు. సిఎం చంద్రబాబుకు తెలుగు భాష, తెలుగు కళల పట్ల సంపూర్ణ అవగాహన ఉంది. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ స్వయంగా కళాకారుడు. భాషా పరిరక్షణలో ప్రభుత్వంతో పాటు పౌర సమాజం పాత్ర కూడా కీలకమే అన్నారు. యువత పుస్తకాలు చదివేలా ప్రేరేపించే చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు భాష పరిరక్షణ ప్రోత్సాహనిక కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. భాషాభివృద్ధిక 'డాక్టరేట్లు కొనుగోలు చేసే పరిస్థితి ఓ కార్యచరణ ప్రణాళిక తయారు చేసుకోవాలన్నారు.ఇంటా బయట మాతృభాషలోనే మాట్లాడాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రచయితలు తెలుగు భాషకు పూర్వవైభవం రావాలంటూ తమ అభిప్రాయాలను స్పష్టం చేశారు. మాతృభాషలోనే ఈ మహాసభల్లో తీర్మానించడం అభినందనీయమన్నారు.

**డాక్టరేట్లును కొనుగోలు చేసే పరిస్థితి మారాలి**

మహాసభల్లో భాగంగా తొలుత పరిశోధనరంగ ప్రతినిధులు, తర్వాత భాషోద్యమ ప్రతినిధులు హాజరై తమ మనోభిష్టాన్ని వెల్లడించారు. ప్రస్తుతం భాషా పరిశోధన స్థాయి దిగజారిందని, డబ్బులతో డాక్టరేట్లు కొనే స్థాయి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వాడని భాష వాడిపోతుందని, వాడిన భాష వికసిస్తుందని భాషోద్యమ ప్రతినిధులు పేర్కొన్నారు. వివిధ రచనా వ్యాసాంగాలతో సభలను రక్తి కట్టించారు. కొందరు కవితలు వినిపిస్తే, మరికొందరు సాహితీ ఉపన్యాసాలు చేశారు. పరిశోధనరంగ ప్రతినిధుల సదస్సుకు విశ్రాంత చరిత్ర ఉపన్యాసకులు సవరం వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధానంగా పరిశోధనరంగంపై జరిగిన సదస్సు వాడివేడిగా సాగింది. పదో తరగతి తప్పినవాడు సైతం డాక్టరేట్ చేశానని చెబుతున్నాడని, వీటిపై ప్రభుత్వం నిషేధం విధించాలని దుగ్గిరాలకు చెందిన మన్నవ సత్యనారాయణ వంటివారు డిమాండ్ చేశారు. భాషా పరిశోధన ఎందుకు చేయాలి, ఎలా చేయాలనే అంశాన్ని ఎవరూ పట్టించుకోవడం లేదన్నారు. ఈ నేపథ్యంలో తెలుగు సాహిత్యం బతకాలని, మాతృభాషను పరిరక్షించుకోవాల్సిన అవసరాన్ని రచయితలు నొక్కిచెప్పారు. ఢిల్లీకి చెందిన ప్రబల జానకీదేవి మాట్లాడుతూ, ఓ పుస్తకాన్ని చదవగానే సంతృప్తి రావాలని, విలువలు లేని అక్షరాలను రాయవద్దని యువ రచయితలకు ఆమె పిలుపునిచ్చారు. రచనల్లో, కథల్లో ఆత్మహత్యలు వంటి నెగెటివ్ టచ్ ఉన్న అంశాలను ప్రస్తావించరాదని చెప్పారు. భాషోద్యమ సదస్సుకు తెలుగు భాషోద్యమ సమాఖ్య అధ్యక్షుడు ఆచార్య గారపాటి ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించగా, గౌరవ అతిథులుగా ఐఎఎస్ అధికారి ముక్తేశ్వరరావు, మునిరత్నం నాయుడు, అమ్మనుడి సంపాదకులు సామల రమేశ్ బాబు, తులసీనాథం నాయుడు, సకిలి సుధారాణి తదితరులు హాజరయ్యారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 315574
2nd Prize Rs.7000/- 34634
3rd Prize Rs.3500/-
14873 18017 28965 30679 32469
42130 43256 47039 55725 59850
4th Prize Rs.200/-
0155 1578 1903 2538 2985
5353 6060 8790 9690 9940
5th Prize Rs.100/-
0391 1419 1654 2708 4811
5506 5578 8413 8657 9360
6th Prize Rs.50/-
0035 1479 2941 4118 5875 7420
0089 1561 2970 4320 5943 7445
0159 1664 2991 4353 6027 7487
0191 1722 3197 4380 6054 7592
0296 1733 3229 4730 6184 7662
0360 1881 3349 4737 6222 7810
0374 2026 3398 4931 6320 7878
0386 2034 3413 5004 6386 8194
0677 2146 3606 5280 6439 8296
0703 2162 3618 5308 6554 8340
0809 2258 3673 5318 6617 8365
0854 2276 3690 5334 6784 8915
0976 2385 3734 5411 6790 9333
1000 2444 3825 5671 6871 9498
1099 2477 4054 5710 7062 9990
1200 2518 4105 5815 7186
1314 2735 4107 5867 7419

SINGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 623493
2nd Prize Rs.7000/- 24817
3rd Prize Rs.3500/-
12981 65704 77914 81549 85047
87313 90289 91162 95608 96496
4th Prize Rs.200/-
1104 1738 1966 2617 5164
5634 5645 8172 8546 9040
5th Prize Rs.100/-
2489 3678 4284 4341 4749
5526 5821 6413 7240 9930
6th Prize Rs.50/-
0049 1708 2679 4619 7110 8657
0095 1755 2786 4650 7123 8708
0139 1759 2799 4928 7159 8743
0301 1978 2917 5048 7225 8803
0382 1999 2960 5265 7259 8869
0439 2018 3059 5406 7299 9036
0513 2168 3161 5409 7434 9064
0576 2180 3268 5469 7473 9238
0784 2185 3366 6124 7564 9352
0858 2204 3640 6194 7712 9575
0898 2248 3840 6251 7723 9616
1002 2399 3923 6536 7770 9618
1015 2519 3976 6770 7777 9632
1165 2528 4003 6803 7795 9640
1365 2553 4221 6819 7855 9647
1499 2567 4304 6951 8336
1542 2657 4446 6982 8414

KUIL SERIES Dr No:26
1st Prize Rs.100000/- 707168
2nd Prize Rs.7000/- 28811
3rd Prize Rs.3500/-
01912 09707 29048 30024 50176
62203 68320 75041 93166 97640
4th Prize Rs.200/-
0649 0764 1048 1307 2079
3374 7332 7566 9324 9882
5th Prize Rs.100/-
1428 1972 2380 3189 4375
6597 7008 7896 8674 9710
6th Prize Rs.50/-
0037 1667 3164 4889 6035 8520
0073 1905 3307 4966 6547 8541
0455 2059 3478 4985 6567 8624
0493 2188 3619 5002 6943 8644
0500 2294 3863 5136 7085 8678
0539 2358 3975 5297 7174 8817
0552 2424 4094 5300 7499 9083
0635 2582 4142 5337 7528 9165
0742 2608 4345 5462 7541 9174
0845 2709 4387 5472 7613 9200
0994 2747 4556 5550 7729 9297
0998 2847 4583 5654 7744 9421
1314 3011 4791 5754 7752 9550
1499 3036 4814 5798 7963 9598
1506 3040 4850 5940 8099 9980
1575 3065 4855 5970 8231
1578 3161 4874 6008 8332

ROSA SERIES Dr No:26
1st Prize Rs.100000/- 276701
2nd Prize Rs.7000/- 39046
3rd Prize Rs.3500/-
25377 42693 45626 50667 54997
61602 62070 65574 75149 90849
4th Prize Rs.200/-
0627 0847 2154 2868 3745
5401 5426 5477 5588 8876
5th Prize Rs.100/-
3068 4330 5288 7020 7056
7422 7837 8478 8775 8875
6th Prize Rs.50/-
0146 2298 4052 5342 7247 8764
0763 2306 4059 5419 7284 8915
0791 2459 4214 5444 7453 9049
0848 2708 4263 5514 7502 9192
0927 2820 4266 5884 7660 9209
0981 2906 4276 5904 7696 9302
1352 3145 4374 5965 7698 9619
1518 3217 4385 6255 7817 9686
1682 3280 4484 6274 7820 9721
1819 3399 4499 6381 7852 9744
1852 3482 4672 6533 8047 9861
1896 3552 4721 6616 8089 9894
1911 3626 4798 6706 8186 9930
1963 3651 4853 6774 8247 9931
1967 3759 5064 7013 8430 9967
1972 3827 5127 7018 8570
2141 3909 5184 7154 8624

KUMARAN SERIES Dr No:26
1st Prize Rs.100000/- 437839
2nd Prize Rs.7000/- 26314
3rd Prize Rs.3500/-
04331 07187 20965 31551 46419
61742 62819 66056 71207 87855
4th Prize Rs.200/-
0991 1574 4386 5451 5957
7217 7690 8703 8896 8923
5th Prize Rs.100/-
0325 0769 0784 1083 3184
3992 6280 6442 7206 8350
6th Prize Rs.50/-
0161 2031 4104 5485 7080 8905
0262 2142 4129 5698 7252 8909
0329 2149 4230 5715 7464 8946
0569 2265 4255 5732 7526 8988
0585 2513 4522 5832 7657 9066
0674 2580 4563 5882 7862 9071
0677 2635 4687 5943 7867 9165
0871 2763 4724 6021 7886 9185
0881 2988 4731 6096 8032 9212
1347 3015 4782 6107 8080 9237
1452 3239 4827 6119 8383 9465
1607 3499 4929 6372 8411 9546
1746 3531 4940 6451 8482 9618
1812 3809 5002 6881 8558 9665
1826 3886 5307 6901 8715 9753
1869 3890 5463 6940 8736
2028 4032 5466 6948 8753

VISHNU SERIES Dr No:26
1st Prize Rs.100000/- 336554
2nd Prize Rs.7000/- 53764
3rd Prize Rs.3500/-
12753 14936 20055 49559 67361
71566 80256 86860 90060 95476
4th Prize Rs.200/-
0771 1140 3733 4898 5451
5517 7579 9221 9468 9922
5th Prize Rs.100/-
0753 3212 3951 3990 5493
5814 6168 7834 8435 8752
6th Prize Rs.50/-
0074 1114 2945 4600 6908 8052
0093 1304 3637 4716 6910 8094
0119 1436 3710 4901 6967 8139
0324 1485 3804 5070 7013 8262
0332 1573 3827 5458 7015 8349
0353 1749 3858 5585 7093 8545
0490 1868 3926 5648 7154 8619
0570 1900 4120 5903 7200 8768
0582 1910 4201 6058 7260 8949
0605 1945 4242 6067 7424 9177
0619 2145 4271 6108 7455 9334
0624 2158 4363 6124 7509 9469
0732 2489 4410 6302 7578 9687
0880 2507 4467 6332 7644 9765
0882 2595 4470 6424 7666 9772
0951 2653 4471 6581 7717
0995 2782 4489 6774 8050

THE GOVERNMENT OF BODOLAND
Results of 29/12/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:26
1st Prize Rs.100000/- 985634
2nd Prize Rs.7000/- 40212
3rd Prize Rs.3500/-
47540 54732 67982 70330 76355
81902 91159 92332 94599 94639
4th Prize Rs.200/-
0017 1559 5511 6861 8501
8572 8645 9235 9878 9914
5th Prize Rs.100/-
0524 1747 2271 2449 4086
5131 7120 8223 8265 9931
6th Prize Rs.50/-
0037 2326 3376 5081 6563 8136
0105 2355 3389 5135 6605 8261
0241 2411 3422 5152 6628 8318
0363 2425 3532 5221 7018 8385
0427 2476 3556 5386 7028 8486
0430 2619 3742 5435 7030 8512
0553 2641 3899 5472 7040 8543
0657 2722 4176 5492 7081 8590
0718 2775 4203 5759 7184 8748
1046 2793 4232 5789 7407 8841
1198 2867 4239 5922 7508 8861
1498 2904 4572 5959 7587 8878
1802 3102 4762 5965 7787 9243
1842 3122 4792 6162 7857 9303
2074 3174 4812 6441 7949 9692
2175 3270 4895 6487 7975
2307 3347 4925 6518 8073

THANGAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 537222
2nd Prize Rs.7000/- 43403
3rd Prize Rs.3500/-
10301 15342 28517 31924 35219
49910 66649 71289 86353 95490
4th Prize Rs.200/-
0712 1086 3404 3628 4455
4646 5523 5644 6987 8804
5th Prize Rs.100/-
0852 1674 2221 3204 4506
4808 5474 7252 8500 9758
6th Prize Rs.50/-
0437 2085 3582 5076 6744 8831
0495 2234 3670 5202 6822 8847
0662 2323 3866 5207 6950 8886
0664 2368 3941 5217 7156 8929
0667 2509 4005 5234 7209 9077
0690 2579 4205 5269 7346 9379
0759 2591 4263 5276 7347 9386
0800 2789 4358 5387 7353 9407
1236 2927 4446 5443 7411 9550
1323 2977 4487 5841 7520 9594
1680 2993 4541 5845 7598 9749
1710 3067 4559 6080 8026 9752
1719 3074 4584 6171 8160 9833
1768 3088 4618 6351 8193 9895
1880 3131 4829 6402 8330 9958
1939 3436 4847 6422 8455
1997 3523 5015 6430 8675

ABBLE SERIES Dr No:26
1st Prize Rs.100000/- 663443
2nd Prize Rs.7000/- 52027
3rd Prize Rs.3500/-
03051 05105 10391 44421 45183
55042 69375 96565 98291 99596
4th Prize Rs.200/-
1069 1427 3366 3632 3790
3899 5178 5381 8436 9977
5th Prize Rs.100/-
1693 2799 3277 4065 4585
7097 8843 9280 9745 9818
6th Prize Rs.50/-
0014 1812 3866 5722 7276 8992
0082 2072 4047 5926 7321 9094
0179 2134 4070 5938 7416 9212
0199 2200 4081 6055 7519 9355
0201 2264 4152 6068 7583 9445
0230 2488 4411 6203 7816 9503
0407 2655 4745 6332 7844 9643
0437 2846 4808 6481 7917 9662
0837 2883 4820 6692 8114 9679
0857 3001 4824 6705 8222 9698
0887 3240 4834 6721 8287 9726
1054 3437 4869 6774 8352 9763
1138 3601 4874 6960 8387 9778
1184 3645 5190 7027 8521 9844
1273 3729 5369 7211 8524 9969
1598 3794 5613 7216 8724
1727 3815 5657 7231 8819

NALLANERAM SERIES Dr No:26
1st Prize Rs.100000/- 156931
2nd Prize Rs.7000/- 50035
3rd Prize Rs.3500/-
01909 13819 36905 38596 39381
45262 66432 77108 80264 98668
4th Prize Rs.200/-
0842 2439 3467 3581 4471
4635 4932 5254 6709 7721
5th Prize Rs.100/-
0509 1300 3736 3766 6223
7106 7740 7901 8163 8995
6th Prize Rs.50/-
0157 1394 3024 4924 6396 8741
0309 1410 3066 5053 6442 8764
0327 1564 3223 5180 6768 8767
0429 1733 3508 5249 6849 8938
0491 1801 3513 5300 6856 9031
0517 2134 3614 5349 7076 9036
0613 2182 3723 5535 7335 9086
0646 2225 3767 5539 7369 9235
0676 2341 3861 5573 7416 9389
0704 2387 3893 5658 7631 9508
0755 2534 4116 5696 7794 9544
0784 2618 4120 5739 7814 9590
0965 2626 4196 5871 7840 9619
1096 2632 4243 5873 7856 9835
1138 2716 4248 5998 7863 9946
1282 2802 4434 6218 8088
1310 2900 4581 6316 8534

SWARNALAXMI SERIES Dr No:26
1st Prize Rs.100000/- 241841
2nd Prize Rs.7000/- 74930
3rd Prize Rs.3500/-
17994 28433 39346 41734 52376
52834 63515 74444 85825 96532
4th Prize Rs.200/-
1042 2186 2569 3287 3970
6173 7607 8510 8588 9882
5th Prize Rs.100/-
2870 3028 3476 3769 5374
6378 6683 9199 9809 9912
6th Prize Rs.50/-
0000 1268 3516 5063 7067 8721
0031 1337 3600 5121 7103 8739
0041 1379 3689 5127 7378 8887
0162 1386 3845 5574 7443 9055
0198 1479 3900 5773 7500 9071
0351 1495 4077 5894 7682 9342
0488 1525 4225 5947 7785 9397
0577 1621 4295 6152 7792 9401
0616 1694 4319 6170 7854 9443
0656 2111 4375 6297 7864 9709
0790 2271 4420 6502 7956 9804
0819 2425 4642 6511 8008 9838
1057 2512 4657 6746 8010 9883
1119 2597 4761 6750 8285 9925
1126 2652 4891 6787 8519 9955
1180 3150 4897 6872 8544
1185 3330 5059 6994 8651

LION SERIES Dr No:26
1st Prize Rs.100000/- 795357
2nd Prize Rs.7000/- 62499
3rd Prize Rs.3500/-
16352 16794 27411 38996 49759
51317 62571 73335 84696 95543
4th Prize Rs.200/-
1040 1503 4053 4257 6825
7233 7309 8058 8161 9378
5th Prize Rs.100/-
0045 1268 2219 2480 2899
4030 6720 6745 6958 7096
6th Prize Rs.50/-
0086 1413 3121 4422 6463 9061
0088 1757 3152 4506 6765 9245
0126 1876 3244 4726 7002 9305
0186 1901 3298 4772 7127 9366
0232 1965 3362 4990 7134 9400
0268 2125 3713 5008 7476 9594
0341 2158 3728 5215 7512 9656
0356 2268 3748 5235 7578 9668
0446 2356 3860 5248 7755 9686
0468 2479 4097 5402 7791 9693
0647 2546 4111 5412 7868 9704
0709 2608 4159 5453 8041 9729
0808 2673 4229 5559 8208 9816
0974 2734 4272 5575 8307 9870
1047 2745 4289 5910 8412 9923
1213 2800 4296 5917 8660
1385 2962 4329 6043 8684

# మాతృభాషతోనే మన మనుగడ

>> తెలుగు భాష ఔన్నత్యం గురించి అందరూ తెలుసుకోవాలని మంత్రి సత్యకుమార్ తెలిపారు. గొప్ప వారి ముందు కూర్చున్నప్పుడు తనలో ఆత్మనూన్యతాభావన వస్తుందని.. వారి ద్వారా తాను ఎన్నో విషయాలు తెలుసుకుని.. ఆచరిస్తానని చెప్పారు. ఆంగ్లం మాట్లాడితే తాము చాలా గొప్ప అనే భావన చాలా మందిలో ఉందని.. కానీ దేశ భాషలందు తెలుగు లెస్స అన్న రాజులెందరో ఉన్నారని గుర్తుచేశారు. రాజకీయంగా నేతల మధ్య సైద్ధాంతిక విభేదాలు ఉన్నా.. భాష కోసం అందరూ కలిసి నడవాలని సూచించారు. తెలుగు భాష కోసం చేపట్టిన యజ్ఞంలో తాను కూడా భాగస్వామిగా నడుస్తానని మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఇతర భాషల నుంచి తెలుగులోకి అనువదించే వాళ్లు లేకుండా పోయారు భవిష్యత్తులో తెలుగులో జిఒ లు తీసుకురావడానికి కృషి చేస్తాం ఇంగ్లీష్ నుంచి తెలుగులో అనువాదం చెయ్యలేక గూగుల్ ట్రాన్స్‌లేట్ చేస్తున్నారు అందులో తప్పులు దొర్లుతున్నాయి తెలుగులో చదువుకునే అనేకమంది ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తులుగా తయారయ్యారు ప్రాంతీయ భాషలకు ప్రధాని మోడీ ప్రాధాన్యత ఇస్తున్నారు భవిష్యత్తులో ప్రాంతీయ భాషలకు మంచి రోజులు వస్తాయి. పిల్లలకు మాతృభాషలో కాకుండా ఇతర భాషల్లో భోదన చేయడం దుర్మార్గం అని విశ్రాంత పోలీసు అధికారి జేడీ లక్ష్మీ నారాయణ అన్నారు. సహజ సిద్ధంగా వచ్చేద మాతృభాష అమ్మ అనే మాటలో ఉన్న మాధుర్యం మమ్మీ అనే మాటలో ఉండదని పేర్కొన్నారు. భాష అభివృద్ధిలో రాజకీయ నాయకుల పాత్ర చాలా ముఖ్యమైంది. భాషపై సమాజం ఎంత ఆధారపడింది. అన్నదాన్ని బట్టి భాష ప్రాధాన్యత గొప్పదనం తెలుస్తుంది. కృత్రిమ భాషతో పిల్లలకు విద్యాబోధనలు చేయడం వారి వ్యక్తిత్వాన్ని హరించడమే అవుతుంది. ఐదో తరగతి వరకు మాతృభాషలో బోధించాలని జాతీయ విద్యా విధానంలో స్పష్టంగా చెప్పారు. పదోతరగతి వరకు తెలుగు తప్పనిసరిగా ఉంచేలా ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలి పాఠ్యాంశాల్లో ఏయే అంశాలు ఉండాలో ప్రభుత్వం చర్చించి తగిన చర్యలు తీసుకోవాలి అన్నారు. ఇంగ్లీష్ మీడియం వద్దంటే.. ఇంగ్లీష్ భాషను వ్యతిరేకించినట్లు కాదన్నారు. ఐదోతరగతి లేదా ఎనిమిదో తరగతి వరకు మాతృభాషలో విద్యాబోధన జరగాలని చెప్పారు. భాష పట్ల సహజత్వం ఉండాలే తప్ప.. కృత్రిమ భాష కరెక్టు కాదని అన్నారు. రాజకీయ వ్యవస్థ తలచుకుంటేనే తెలుగు భాష అభివృద్ధి చెందుతుందని టిడిపి ఎమ్మెల్సీ పి. అశోక్ బాబు అన్నారు. తెలుగుభాష పరిరక్షణకు వ్యక్తిగతంగా సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఏపిసిసి నాయకులు డాక్టర్ ఎన్,తులసిరెడ్డి,ఎంఎల్సీ కెఎస్ లక్ష్మణరావు,ఎంఎల్ఎ కామినేని శ్రీనివాసరావు, సీపీఐ రామకృష్ణ, అధికార భాషా సంఘం పూర్వ సంచాలకులు కత్తివెంకటేశ్వరరావు తదితరులు ఆహ్వానితులుగా ఉన్నారు.

# పేలిపోయిన విమానం

>> ఇది ఎయిర్‌పోర్టు గోడను ఢీకొనడంతో విమానంలో ఇంధనం ఒక్కసారిగా మండిపోయి మంటలు వ్యాపించినట్లు తెలిపారు. విమానం నేలపైకి దిగే సమయంలో ల్యాండింగ్ గేర్, టైర్లు పనిచేయడంలేదని కొందరు ప్రత్యక్ష సాక్షులు చెప్పినట్లు అధికారులు చెబుతున్నారు. ఏదైనా పక్షిని ఢీకొనడం వల్లే అవి పనిచేయకపోయి ఉండవచ్చని అనుమానాలున్నాయి. దీనిని బలపరిచేలా విమానం ల్యాండింగ్ యత్నించే సమయంలో ఓ ఇంజిన్ నుంచి ఒక్కసారిగా నిప్పులు బయటకు వచ్చిన దృశ్యాలను స్థానిక టెలివిజన్ ఛానల్ ప్రసారం చేసింది. దక్షిణ కొరియా ఫైర్ చీఫ్ లీ జియోంగ్ హైయూన్ మాట్లాడుతూ విమానం ఇంజిన్‌ను పక్షి ఢీకొనడం, వాతావరణ పరిస్థితుల కారణంగా ల్యాండింగ్ గేర్‌లో సమస్య కారణమై ఉండవచ్చని పేర్కొన్నారు. ప్రమాదం జరిగిన వీడియో దృశ్యాల్లో కూడా విమానం రన్‌వేపై అదుపుతప్పి దూసుకెళుతూ గోడను ఢీకొనే సమయానికి ల్యాండింగ్ గేర్ వెనక్కే ఉన్నట్లు భావిస్తున్నారు. ఈ ఘటనలో విమానం మొత్తం పూర్తిగా కాలిపోయిందని అధికారులు ధృవీకరించారు. ఈ విమాన ప్రమాదంపై తాత్కాలిక అధ్యక్షుడు చోయ్‌సాంగ్‌మోక్ స్పందించారు. తక్షణమే అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు.ఈ మేరకు ఇంటీరియర్, ల్యాండ్ మినిస్టర్లకు, పోలీసులు, అగ్నిమాపక శాఖకు మార్గదర్శకాలు జారీ చేశారు. ముయాన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అన్ని విమానల రాకపోకలను రద్దు చేశారు.

**మరో రెండు విమానాలకు ప్రమాదాలు**

హాలిఫాక్స్ ఎయిర్‌పోర్టులో ఎయిర్ కెనడాకు చెందిన విమానం అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఆ సమయంలో దాని ల్యాండింగ్ గేర్ విఫలం కావడంతో రన్‌వేపై ఓ పక్కకు జారిపోయి మంటలు వచ్చాయి.ఈ విమానం కెనడాలోని సెయింట్ జోన్స్ నుంచి హాలిఫాక్స్‌కు ప్రయాణిస్తోంది.ఈ ప్రమాదంలో దాని రెక్కలు పూర్తిగా రన్‌వేకు రాసుకుపోయాయి. ఆ సమయంలో మంటలు వచ్చినట్లు ప్రయాణికులు తెలిపారు. దీంతో ఎయిర్‌పోర్టును తాత్కాలికంగా మూసివేశారు. దక్షిణ కొరియాలో విమాన ప్రమాదం జరిగిన కొన్ని గంటల్లోనే ఇది చోటు చేసుకుంది. రాయల్‌డచ్‌కు చెందిన విమానం ఒకటి నార్వేలోని టోర్ప్ ఎయిర్‌పోర్టులో రన్‌వైపై అదుపు తప్పింది. బోయింగ్‌విమానం ఓస్లో ఎయిర్‌పోర్టులో టేకాఫ్ తీసుకొన్న వెంటనే హైడ్రాలిక్ ఫెయిల్యూర్ చోటుచేసుకుంది. దీంతో 110 కిలోమీటర్ల దూరంలోని టోర్ప్ ఎయిర్‌పోర్టుకు దీనిని మళ్లించారు. ఇది సురక్షితంగా నేలపైకి దిగినా రన్‌వేపై మాత్రం అదుపుతప్పింది. అయితే ఇది సురక్షితంగా సమీపంలోని గడ్డి మైదానంలోకి వెళ్లి ఆగిపోయింది. ఈ ఘటన జరిగిన సమయంలో విమానంలో మొత్తం 182 మంది ఉన్నారు. ప్రయాణికులను అత్యవసరంగా విమానం నుంచి దించేశారు. విమానాశ్రయాన్ని తాత్కిలికంగా మూసివేసి సహాయక చర్యలు చేపట్టారు.

## వారం - వర్జ్యం

తేది : 30-12-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
అమావాస్య రా.3.57
మూల రా.11.56
వర్జ్యం ఉ.7.33-9.11,
2) రా.10.19-11.57
దు.ము.12.40-1.24,
2) మ.2.53-3.37
రాహుకాలం – ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, ఉద్యోగాలపరంగా మీ వ్యక్తిగత రహస్య సమాచారం ఇతరులకు చేరుతుంది.

**వృషభం :** మీ వైరి వర్గానికి కొమ్ము కాస్తున్న వారు బలహీనులవడం మీకు ఆయాచితవరంగా మారుతుంది.

**మిథునం:** ఆర్థిక పురోభివృద్ధి, పొదుపు మొదలగు అంశాలు నామమాత్రంగా ఉంటాయి.

**కర్కాటకం :** మహోన్నతమైన పనులు సాధించుకొనడానికి మహోన్నత వ్యక్తుల సహకారం అవసరం.

**సింహం:** జీవిత భాగస్వామితో సఖ్యత చాలా విషయాలను ప్రభావితం చేస్తుంది.

**కన్య :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. వృత్తి, వ్యాపారాలలో స్వల్పమార్పులు ఉంటాయి.

**తుల :** ఉద్యోగులకు ఆకస్మిక బదిలీలు సూచన. కళా, రాజకీయ రంగాల వారికి విదేశీ పర్యటనలు.

**వృశ్చికం:** జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలు చేపడతారు. వస్తులాభం.

**ధనుస్సు:** సోదరులను కలుసుకొని సంతోషంగా గడుపుతారు. క్రయవిక్రయాలలో స్వల్పమార్పులు.

**మకరం:** ఉద్యోగాలలో స్థానమార్పులు పొందుతారు. శ్రమానంతరం ఫలితం దక్కుతుంది. క్రయ విక్రయాలలో ప్రోత్సాహం.

**కుంభం:** పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన.

**మీనం :** కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

30-12Pg3exHMNWJQE.qxd:30-12Pg3exHMNWJQE.qxd 01/01/01 8:57 AM Page 1



# మాతృభాషలో అధ్యయనంతో పరిపూర్ణ మనో వికాసం

## తెలుగు రచయితల మహాసభల్లో హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి

### తెలుగులో న్యాయపాలన అంశంపై సదస్సులో న్యాయమూర్తులు జస్టిస్‌కె, మన్మధరావు, జస్టిస్ భీమపాక నగేష్, జస్టిస్ కె.లక్ష్మణ్,జస్టిస్ బి. కృష్ణమోహన్

**విజయవాడ,డిసెంబరు29,ప్రభాతవార్తప్రతినిధి:** మాతృభాషలో అధ్యయనం పరిపూర్ణ మనో వికాసాన్ని,జీవ జ్ఞానాన్ని పెంచుతాయని హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి అన్నారు తెలుగులో చదువుకుంటే ఉద్యోగాలు రావని భయపడాల్సిన అవసరం లేదన్నారు.విజయవాడ నగరంలోని కేబిఎన్ కళాశాలలో ప్రపంచ తెలుగు రచయితల ఆరో మహాసభలు రెండో రోజు కార్యక్రమాలు ఆదివారం ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగులో న్యాయపాలన అంశంపై సదస్సు జరిగింది.ఈ కార్యక్రమంలో జస్టిస్ ఆకుల వెంకటసాయి అధ్యక్షోపన్యాసం చేస్తూ తెలుగులో చదువుకుని ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్ళారన్నారు.తాము కుడా మాతృ భాషలోనే చదువుకున్నామన్నారు. వృతిరీత్యా ఆంగ్ల నేర్చుకున్నామన్నారు.తామంతా తెలుగు లోనే చదువుకున్నామన్నారు.వృతిరీత్యా ఆంగ్లం నేర్చుకున్నామన్నారు.కొందరు న్యాయ మూర్తులు తెలుగులో తీర్పులు ఇవ్వడం సంతోష కరమన్నారు.న్యాయధికారి కొరిశపాటి బాల కృష్ణారెడ్డి మాటలను గుర్తుచేసుకుం దమ న్నారు." తేట


ఆదివారం తెలుగులో న్యాయపాలన అంశంపై జరిగిన సదస్సులో జస్టిస్ ఆకుల వెంకట శేషసాయి

తెలుగులో న్యాయస్థానాన్ని నింపే ద్దామన్నారు. మన కక్షిదారులు, ముద్దాయిలు, న్యాయమూర్తులు, న్యాయవాదులు అందరికి తెలుగు వచ్చునన్నారు. కోర్టులో వాద,ప్రతివా దనలు వచ్చీరాని ఇంగ్లీషులోనే కొనసాగుతాయన్నారు. మన చట్టాలు కుడా ఆంగ్లంలో ఉన్నాయన్నారు. కోర్టు వ్యవహారాలు అందరికి అర్ధం కావాలన్నారు. కేసులు విచారణ గురించి కోర్టుకు వచ్చిన వారికి తెలియాలన్నారు.

**తీర్పులు తెలుగులోనే ఉండాలి:** తెలుగు భాష అమల్లో లోపాలను సరిదిద్దుకుని ముందు కెళ్దామని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె,మన్మద రావు అన్నారు. అమ్మభాషను మాట్లాడ దామన్నారు. ఆత్మాబిమానం చాటుకుందామని పిలుపుని చ్చారు. తెలుగులో తీర్పు రాశాను అనే విషయం ఆనందంగా ఉందన్నారు.న్యాయమూర్తి అయ్యాక ఎక్కడికి వెళ్ళిన మాతృభాషలోనే మాట్లాడానన్నారు.తెలుగులో తీర్పులు ఇస్తేనే ప్రజలకు సులువుగా అర్ధమడుతుందన్నారు. తెలుగులో తీర్పు ఇచ్చినప్పుడుకొన్ని జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.ఆంగ్లంలో ఉన్న తీర్పును తెలుగులోకి మార్చి తీర్పు ఇచ్చానన్నారు. తీర్పు తెలుగులో ఉంటే మరింత పారదర్శకత ఉంటుందన్నారు,.తెలుగులో తీర్పులకు మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, జస్టిస్ ఎన్వీ రమణ స్పూర్తితో తెలుగులో తీర్పులు ఇచ్చామన్నారు,మాతృభాషలో డాక్యుమెంట్ ఉన్నా కొందరు ఆత్మనూన్యతతో ఆంగ్లంలో చదువుతున్నారని జస్టిస్ భీమపాక నగేష్, అన్నారు. తెలుగుభాష మాధుర్యాన్ని అనుభవించాలని జస్టిస్ బి,కృష్ణమోహన్ అన్నారు. మాతృభాషను వాడుక భాషగానే పరిగణించడం సరైందన్నారు. తెలుగు అభివృద్ధి కోసం తన వంతు కృషి చేసినట్లు జస్టిస్ కె.లక్ష్మణ్ తెలిపారు,మాతృభాషలో భావ వ్యక్తీకరణ చాలా స్పష్టంగా ఉంటుందన్నారు. కింద కోర్టు వ్యవహా రాలు మాతృభాషలో జరుపుకోవచ్చని ఆదేశాలు న్నాయి. మాతృభాష ఉండాలని కొన్ని రాష్ట్రాలు సుప్రీం కోర్టును కోరాయి.తెలుగు రాష్ట్రాల నుంచి మాత్రం ఒక్క ప్రతిపాదన వెళ్ళలేదనానఓనరు.హైకోర్టు వ్యవహారాలు తెలుగులో ఉండాలనే అంశంపై చర్చ జరగాలన్నారు.

# తిరుమల సమాచారం



## జనవరి 7న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

### విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దు

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ నెల 23వతేదీ వైకుంఠ ఏకాదశి పర్వదినానికి ముందు వచ్చే మంగళవారం 19వతేదీ ఆలయంలో ఉదయం మహాయజ్ఞంలా ఆలయ శుద్ధి చేపడతారు. ఉదయం 6గంటల నుండి 10గంటల వరకు ఆనందనిలయంలోని మూల విరాట్టు సన్నిధి నుండి మహద్వారం వరకు, ఉప ఆలయాలు పూర్తిగా పవిత్ర జలంతో శుద్ధి చేస్తారు. పూజా సామాగ్రిని కూడా కడుగుతారు. అనంతరం స్వామివారికి అలంకరణ చేసి ప్రత్యేక నివేదనలు పూర్తయిన వెంటనే భక్తులను దర్శనానికి అనుమతినిస్తారు. ఈ సందర్భంగా 19వతేదీ మంగళవారం విఐపి బ్రేక్ దర్శనాలు రద్దు చేశారు. 18వతేదీ సోమవారం విఐపి బ్రేక్ దర్శనాలకు సిఫార్సు లేఖలు స్వీకరించరు.

## అందరికీ శుభాలు కలగాలి: డిజిపి ద్వారకా తిరుమలరావు

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని వేడుకున్నట్లు రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమలరావు తెలిపారు. రానున్న నూతన ఆంగ్ల సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆదివారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన డిజిపి దయం విఐపి బ్రేక్ దర్శనంలో ఇష్టదైవమ్ వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. డిజిపి



వెంట తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి సివిఎస్ఒ శ్రీధర్, టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం ఉన్నారు.

# టిక్కెట్,టోకెన్లు ఉంటేనే ఆ పదిరోజులు దర్శనాలు!

### ఆ రోజుల్లో సిఫార్సులు స్వీకరించరు

### సామాన్యుడికే వైకుంఠద్వార దర్శనం ప్రాధాన్యత దిశగా టిటిడి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** ధనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి(జనవరి 10),ద్వాదశి(జనవరి 11)పర్వదినాలతోబాటు మరో ఎనిమిదిరోజులు జనవరి 19వరకు టిక్కెట్,టోకెన్లు పొందిన భక్తులకు మాత్రమే వైకుంఠద్వార దర్శనం కల్పించేలా టిటిడి అధికారులు సిద్ధమవుతున్నారు. తిరుమల ఆలయంలో మోక్షమార్గం వైకుంఠద్వారం జనవరి 10వతేదీ శుక్రవారం వేకువజామున 1.30గంటలకు తెరచుకోనున్నాయి. ఆ తరువాత ఆలయంలో శుద్ధి,నిత్యకైంకర్యాలు జరిపించి దేవదేవుని మూలవిరాట్టుకు అభిషేకం నిర్వహిస్తారు. కైంకర్యాలు ముగిసిన తరువాత ఏడుకొండల



వేంకటేశ్వరస్వామికి ఆలయ అర్చకులు విశేష ఆభరణాల అలంకృతుల్ని చేస్తారు. ఉదయం 5గంటలలోపే తొలుత ప్రోటోకాల్ పరిధిలోని ప్రముఖులకు,ఆ తరువాత ప్రజాప్రతినిధులకు వారి కుటుంబసభ్యుల వైకుంఠద్వార దర్శనం కల్పించి సామాన్యభక్తులను ఉదయం 7గంటలలోపే దర్శనాలకు అనుమతించాలని ప్రణాళికలు రూపొందించారు. ఆ పదిరోజులు సిఫార్సు లేఖలు కూడా స్వీకరించరు. అన్ని ఆర్జితసేవలు ,ప్రత్యేక దర్శనాలు రద్దుచేసిన విషయం విదితమే. ఇప్పటికే వైకుంఠద్వార దర్శనాలకు సంబంధించి 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల టిక్కెట్లు 1.40లక్షలు భక్తులు పొందారు. ఇంకా శ్రీవాణి బ్రేక్ దర్శనాలు కూడా వైకుంఠ ఏకాదశిరోజు 1,500 టిక్కెట్లు, మిగిలిన తొమ్మిదిరోజులు 18వేల టిక్కెట్లు భక్తులు పొందారు.

తిరుపతిలో ఆఫ్‌లైన్‌లో జనవరి 9వతేదీ నుండి 10,11,12 తేదీలకు సంబంధించి మూడురోజులకు 1.20లక్షల దర్శన టైమ్‌స్లాట్ టోకెన్లు జారీచేస్తారు. ముక్తిమార్గంలో ప్రవేశించి ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే తమ పాపాలు తొలగిపోతాయని, స్వామివారి ఆశీస్సులందుకుంటామని భక్తుల ప్రగాఢ విశ్వాసం. రానున్న జనవరిలో కూడా పదిరోజుల వైకుంఠద్వార దర్శనాలకు తిరుమల తిరుపతి దేవస్థానం ఏర్పాట్లు చేసింది. ధనుర్మాసంలో ఏకాదశిఘడియలు వైకుంఠ ఏకాదశిగా వైష్ణవాలయాలలో అత్యంత పవిత్రంగా భావిస్తారు. జనవరి 10వతేదీ శుక్రవారం వైకుంఠ ఏకాదశి, 11న శనివారం వైకుంఠ ద్వాదశి ఘడియలతో బాటు అదనంగా మరో ఎనిమిదిరోజులు పవిత్రమైన "వైకుంఠద్వారం"తెరచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. ఆ పదిరోజులు భక్తులు నిరీక్షణ లేకుండా సమయానికి వైకుంఠం క్యూలైన్లకు చేరుకుంటే వీలైనంత త్వరగా దర్శనం చేయించాలని నిర్ణయించారు.ఆలయంలో ఏర్పాట్లు, పుష్పాలంకరణలుపై టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. జనవరి 10న మాజీ టిటిడి ఛైర్మన్లకు, మాజీ మంత్రులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్‌లకు కూడా ఎటువంటి దర్శనాలు కల్పించరు.

**10న స్వర్ణరథం, 11న చక్రస్నానం:** పవిత్రమైన దనుర్మాసంలో వైకుంఠ ఏకాదశి పర్వదినాన తిరుమలలో జనవరి 10వతేదఈ ఉదయం 9గంటల నుంచి 10గంటల వరకు స్వర్ణరథం ఊరేగుతుంది. శ్రీదేవిభూదేవిసమేతంగా మలయప్పస్వామివారు విశేష అలంకరణలో స్వర్ణరథాన్ని అధిరోహించి ఆలయ మాఢవీదుల్లో ఊరేగనున్నారు. 11వతేదీ ద్వాదశిరోజు పవిత్ర పుష్క రిణిలో స్వామివారి చక్రత్తాళ్వార్‌కు చక్రస్నాన మహోత్సవం జరిపిస్తారు.

## శ్రీవారి భక్తులకు అంకిత భావసేవలు

### ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి



**తిరుపతి,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోనే అత్యున్నత బ్యాంకింగ్ వ్యవస్థ భారతీయ స్టేట్ బ్యాంకు శ్రీవారి భక్తులకు కూడా అంకితభావ సేవలందిస్తోందని ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి తెలిపారు. ఇక్కడ టిటిడి డిపాజిట్లు కూడా ఎస్‌బిఐలో ఉండటం సంతోషకరమన్నారు. భక్తుల సేవలోనూ ఎస్‌బిఐ తరిస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్‌బిఐ ఛైర్మన్ చల్లా శ్రీనివాసులుశెట్టి కుటుంబం ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులుస్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులు అందుకున్న విఐపిలు

**తిరుమల,డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నానని, స్వామివారి దర్శనం బాగా జరిగిందని మానవహక్కుల కమిషన్ ఛైర్‌పర్సన్ విజయభారతి సహాని, డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయంలోనికి చేరుకుని విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా వీళ్ళు శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారు



లు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# స్థానికులకు 'అంగప్రదక్షిణ'దర్శనాలు గోవిందా!

### సిఎం చంద్రబాబు సొంతజిల్లా భక్తుల ఆవేదన

### ఆ ఒక్కరోజు అవకాశం ఇవ్వాలని వినతి

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తరతరాలుగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి పలు రకాలుగా సేవచేసుకుంటూ ఎంతో ప్రాధాన్యత ఉన్న శనివారం రోజు అంగప్రదక్షణచేసి ఆ స్వామిని దర్శించుకుంటే తమ కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం చూపుతున్న స్థానికులకు ఆంగప్రదక్షణ దర్శన కష్టాలు తప్పడంలేదు. ప్రతి శనివారంవేకువజామున ఎంతో భక్తితో, దేవుని నమ్ముకుని తిరుపతి,తిరుమల,చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్ ప్రాంతాల్లోని భక్తులు సుమారుగా 300మంది వరకు అంగప్రదక్షణకు వస్తారు. వీరికి 2020వ సంవత్సరం వరకు తిరుమలలోని పిఎసి 1వద్ద కౌంటర్‌లో ఆఫ్‌లైన్‌లో అంగప్రదక్షణ దర్శన టోకెన్లు 750టోకెన్లు జారీచేసేవారు. శుక్రవారం ఈ టోకెన్లను అందుకున్న స్థానిక భక్తులు శనివారం వేకువజామున 1.30గంటలకు పుష్కరిణిలో స్నానం చేసి తడిబట్టలతోనే ఆలయంలోనికి ప్రవేశిస్తారు. వీళ్ళంతా సుప్రభాతసేవ సమయంలో ఆనందనిలయం చుట్టూ ప్రదక్షణ చేసి ఆ తరువాత మూలవిరాట్టును దర్శించుకుని భక్తితత్వం పొందుతారు. అలాంటిది గత కరోనా వైరస్ వ్యాప్తి నుండి కొన్ని నెలలు దర్శనాలు రద్దుచేశారు. ఆ తరువాత అంగప్రదక్షణ టోకెన్లను ఆన్‌లైన్‌లో టిటిడి విడుదల చేస్తోంది. అయితే ఒక్క శుక్రవారం రోజుమాత్రం ఈ సేవ ఉండదు. శనివారం రోజు స్థానికుల కోసం తిరుమలలోని అదనపు ఇఒ క్యాంపు కార్యాలయంలో టోకెన్లు జారీ చేసేవారు. అప్పటి వైసిపి ప్రభుత్వంలోని వైసిపి టిటిడి బోర్డు కూడా సానుకూలంగానే స్థానికులకు అంగప్రదక్షణకు సహకరించారు. ఈ ఏడాది మేనెలలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో ఆ విధానాన్ని రద్దుచేశారు.



**శనివారం అంగప్రదక్షణ స్థానికులకు అవకాశం ఇవ్వాలి:** ఈ ఏడాది జూన్‌లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో కొత్తగా టిటిడి అదికారులు బాధ్యతలు చేపట్టారు. అప్పటి వరకు ఆఫ్‌లైన్‌లో శనివారంరోజుకు జారీచేస్తున్న 250 అంగప్రదక్షణ టోకెన్ల విధానాన్ని నిలుపుదలచేశారు. వాటిని కూడా ఆన్‌లైన్‌లో విడుదల చేసేశారు. కొన్ని వారాలు స్థానికులు ఇబ్బందులు పడ్డారు. అయితే సిఎం చంద్రబాబునాయుడు సొంతజిల్లా తిరుపతి వాసులు ప్రతిశనివారం వేకువజామున అంగప్రదక్షణలో దర్శనం చేసుకునేందుకు జారీచేసే టోకెన్లు విధానం గందరగోళంగా మారింది. టిటిడి అధికారుల అనాలోచిత నిర్ణయాలతో స్థానికులనుండి విమర్శలు, నిరసన వ్యక్తమవుతోంది. శనివారం రోజుకు 250 టోకెన్లు కూడా ఆన్‌లైన్‌లోఉంచడంతో స్థానిక భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆన్‌లైన్‌లో టోకెన్లు పొందిన భక్తులు కూడా చాలావరకు రావడం లేదని టిటిడి వర్గాల సమాచారం. గత కొద్దిరోజులు లక్కీడిప్‌లో అంగప్రదక్షణ టోకెన్లు జారీచేశారు. ప్రతి గురువారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు తమ ఆధార్‌కార్డుతో ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకో వాల్సి ఉండేది. ఈ విధానం కూడా స్థానికులకు ఇబ్బందిగానే మారింది. అయితే రానున్న నూతన సంవత్సరం నుండైనా శనివారం ఒక్కరోజు మాత్రం పూర్తిగా లేకున్నా 300వరకు టోకెన్లు స్థానికులకే ఆఫ్‌లైన్‌లో జారీచేసేలా టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సానుకూలంగా ఆలోచన చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు: టిటిడి

**తిరుమల,డిసెంబరు29ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నో వివాదాలు, తెలంగాణ ప్రజాప్రతినిధుల విమర్శలు ఉన్నా టిటిడి వారి సిపార్సులేఖలకు దర్శనాలపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయంపై టిటిడి ఇఒ శ్యామలరావు మీడి యాకు తెలిపారు.సామాజిక మాధ్యమాల్లో వస్తు న్న తెలంగాణ ప్రజాప్రతినిధుల లేఖలకు రెండు రోజులు దర్శనాలు కల్పిస్తారనే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని, దీనిపై చర్చలు జరుగుతున్నాయని, అయితే ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్నారు.

## 'కల్తీనెయ్యి' కేసు ఏం తేల్చారో!?: సిబిఐ సిట్ అధికారుల మౌనవ్రతం

**తిరుమల,డిసెంబరు 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలేశుని లడ్డూప్రసాదాల తయారీలో కల్తీనెయ్యి కేసు దర్యాప్తు ఏం తేల్చారనేది ఇప్పుడు అంతా హాట్‌టాఫిక్‌గా మారింది. ఈ కేసును తొలుత దర్యాప్తు చేపట్టిన రాష్ట్ర పోలీసు సిట్ బృందంపై గత వైసిపి పెద్దలు అనుమానాలు వ్యక్తం చేయడం, సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో సిట్‌ను రద్దుచేసి ఆ స్థానంలో సిబిఐ చీఫ్ నేతృత్వంలోని సిబిఐ అధికారులు, రాష్ట్ర పోలీసు అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఎఐ అధికారితో టీమ్ రెండు నెలల క్రిందట ఏర్పాటైంది. గత నెలరోజులుగా ఈ సిబిఐ సిట్ టీమ్ అధికారులు తిరుమల,తిరుపతికి చేరుకుని దాదాపు మూడు వారాలు పాటు అన్ని కోణాల్లో దర్యాప్తు చేశారు. పలు రకాల రికార్డులు, ఆధారాలు సేకరించారు. ఈ వివరాలను మీడియాకు కూడా వెల్లడించకుండా సిట్ అధికారులు మౌనం దాల్చారు. మరీ సిట్ అధికారులు కల్తీనెయ్యి కేసును ఎంతవరకు క్లూ లాగారు, ఎవరి ప్రమేయం ఉంది, ఇలా కల్తీ ఎందుకు చేయాల్సి వచ్చిందనే విషయాలు గోప్యంగా ఉంచుతున్నారు. సిబిఐ



సిట్ అధికారులు నాలుగు టీమ్‌లుగా తమిళనాడులోని దిండిగల్‌లో ఉన్న ఏఆర్ డైరీని, పాలు సేకరణ,చిల్లింగ్ ప్లాంట్‌లు, నెయ్యితయారీ, టిటిడికి ఎవరి ద్వారా నెయ్యిసరఫరా టెండర్లు దక్కించుకున్నారు, ఈ డైరీకి అర్హతలు ఉన్నాయా అనే కోణంలో ఆరా తీశారనేది నెలరోజుల క్రిందట సమాచారం. ఆయా చోట్ల నుండి అవసరమైన రికార్డులు కూడా స్వాధీనం చేసుకున్నారు. నాయుడుపేటసమీపంలోని వైష్ణవి డైరీలో కూడా ఇదే తరహాలో విచారణ సాగించి కొన్ని కీలకమైన పైళ్ళను, పాలు, నెయ్యితయారీ నమూనాలను సేకరించారు. తిరుమలలోని గోడౌన్‌లను, నెయ్యి నమూనాల పరిశీలనకు సంబంధించి ఆధారాలు ,వివరాలు రాబట్టుకున్నారు.వీటన్నిటినీ దగ్గర ఉంచుకుని ఏం తేల్చారనేది మాత్రం గోప్యంగానే ఉంది. లడ్డూల తయారీకి జంతువుల కొవ్వు,చేపనూనె, పలు రకాల శాఖాహారపదార్థాల నూనెలతో కలసిన 'కల్తీనెయ్యి' ఉపయోగించారనే వివాదంలో అసలు నిజాలు ఎప్పుడు వెల్లడిస్తారనేది కూడా టీమ్‌కే ఎరుక. కల్తీనెయ్యి వివాదం వెలుగులోకి రావడంతో గత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు తీవ్రంగా ప్రతిస్పందించారు. పవిత్రంగా తయారుచేశామని, తామె లాంటి తప్పులు చేయలేదని ప్రమాణం కూడా చేయడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. ఈ దర్యాప్తులో దేవుని లడ్డూలు తయారుచేసేందుకు వినియోగించిన ఆవు నెయ్యిలో కల్తీ జరిగిందనే అంశం ఇప్పుడు సిట్ తేల్చాల్సిన ప్రధాన విషయం.

## న్యాయవాదులపై పోలీసు అధికారుల ప్రవర్తనను ఖండించిన రాష్ట్ర బార్ కౌన్సిల్

### బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని

### హోంమంత్రి, డిజిపిలకు వినతి

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త:** గాలివీడు, అనంతపురంలలో న్యాయవాదులపై పోలీసు అధికారుల ప్రవర్తనను ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఛైర్మన్ నల్లారి ద్వారకానాథ్‌రెడ్డి,వైస్ ఛైర్మన్ కృష్ణమోహన్‌లు బార్ కౌన్సిల్ తరఫున తీవ్రంగా ఖండించారు. మాజీ ప్రాసిక్యూషన్ డైరెక్టర్ జల్లా సుదర్శనరెడ్డిపై జరిగిన దాడిని, లక్కిరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన సిఐ కొం డారెడ్డి, జల్లా సుదర్శనరెడ్డిని బలవంతంగా చొక్కా కాలర్ పట్టుకొని లాక్కెళ్ళి పోలీసు జీపులో బలవంతంగా కూర్చోబెట్టడం, చట్టపరమైన మార్గదర్శకాలను పాటించకుండా అరెస్ట్ చేయడం తీవ్ర ఆందోళన కల్గిస్తోందని వారు పేర్కొన్నారు. ఈ చర్యలు రాజ్యాంగం కల్పించిన మౌలిక హక్కులను ఉల్లంఘించడమే కాకుండా సుప్రీంకోర్టు, హైకోర్టు జారీ చేసిన మార్గదర్శ కాలను అంగీకరించకపోవడం కూడ తీవ్ర ఆందోళన కల్గిస్తోందన్నారు. అనంతపురంలోని 3టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన అధికారులు, సివిల్ కేసని స్పష్టత ఇచ్చినప్పటికీ,పోలీసులకు సంబంధంలేని విషయమని వివరణఇచ్చిన న్యాయవాది వివి శేషాద్రిపై అప్రజాస్వామికంగా ప్రవర్తించారని, ఈ వేధింపుల వలన ఆయన గుండెపోటుతో మృతి చెందడం తీవ్రంగా విచారించదగ్గ విషయమని, బార్ కౌన్సిల్ ఇటువంటి హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తోందని వారు తెలిపారు. ఈ ఘటనలకు బాధ్యులైన పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని,హోం మంత్రి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్,ఇతర సీనియర్ పోలీసు అధికారులను ఈ సందర్భంగా వారు కోరారు.

అంతేకాక బార్ కౌన్సిల్ న్యాయవాదుల వృత్తి,కర్తవ్యాల అమలులో వారి హక్కులను రక్షించేందుకు,చట్ట పరిపాలనను పాటించేందుకు ప్రాధాన్యతను ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## కోనేరు హంపీని అభినందించిన మంత్రులు రాంప్రసాద్‌రెడ్డి, అచ్చెన్నాయుడు, శాప్ ఛైర్మన్ రవినాయుడు

**విజయవాడ.డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** 2024 మహిళల ప్రపంచ ఫిడే ఛాంపియన్‌గా కోనేరు హంపీ కిరీటాన్ని కైవసం పట్ల క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేసారు. 11 రౌండ్‌లో ఇండోనేషియాకు చెందిన ఇరిన్ ఖరిష్మా సుకందర్‌ను ఓడించి విజేతగా నిలిచిన హంపి ప్రదర్శనను మంత్రి కొనియాడారు. అసాధారణమైన పట్టుదల, సంకల్పం నైపుణ్యానికి మంత్రి ప్రశంసించారు. యువత కు స్ఫూర్తినిస్తూ మరిన్ని విజయాలు సాధించాలని మంత్రి రాంప్రసాద్ కోరారు.

ఫిడే చెస్ ఛాంపియన్ ద్వారా కోనేరు హంపీ కీర్తి కిరీటంలో మరో రత్నం చేరిందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్న నాయుడు అన్నారు.ఆమె మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించాలన్నారు.న్యూయార్క్‌లోని వాల్ స్ట్రీట్‌లో జరిగిన ఫిడే వరల్డ్ ఫిడే ఛాంపియన్‌షిప్ 2024, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్ మహిళల విభాగంలో భారత ప్లేయర్ కోనేరు హంపీ విజేతగా నిలిచింది.న్యూయార్కులో జరిగిన 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా కోనేరు హంపీ నిలవడం హర్షించదగ్గ విషయం శాప్ ఛైర్మన్ రవినాయుడు వ్యాఖ్యా నించారు. ఇండోనేషియా ప్లేయర్ ఇరిన్ ఖరిష్మా సుకందర్‌పై 11వ రౌండ్‌లో హంపీ ప్రదర్శన అత్యద్భుతంగా ఉందన్నారు. ఆమె విజయం తెలుగుజాతికి గర్వకారణమన్నారు.మరిన్ని విజయాలు సాధించి యువతకు స్ఫూర్తిగా నిలవాలని శాప్ ఛైర్మన్ రవినాయుడు అన్నారు.



## తిరుపతి రాయలచెరువులో రాష్ట్రస్థాయి డ్రాగన్ బోటింగ్ శిక్షణ

**తిరుపతి,డిసెంబరు 29 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిజిల్లాలో చంద్రగిరి నియోజకవర్గంలోని రాయలచెరువు ఇప్పుడు పుష్కలంగా నీటితో కళకళలాడుతుండటంతో బోటింగ్ శిక్షణకు అనువుగా మారింది. ఇక్కడ శిక్షణకు వచ్చిన డ్రాగన్ బోటింగ్ ట్రైనర్లకు బోటింగ్‌పై చెరువులో విహరిస్తూ తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆదివారం ఉదయం ఈ శిక్షణను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని స్థానిక నాయకులతో కలసి ప్రారంభించారు.

అంతకుముందు రాయల చెరువుకు జలహారతి ఇచ్చి,సారెను సమర్పిం చారు. ఈ శిక్షణకు వచ్చిన వారికి అవసరమైన కిట్లను పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వంలో రాయలచెరువుకు మహర్దశ వచ్చిందని, ఇక్కడ డ్రాగన్ బోటింగ్ శిక్షణ ఇవ్వడం శుభపరిణా మమన్నారు. దీనివల్ల పర్యాటకప్రాంతంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.

## వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా కోనేరు హంపి

### అభినందించిన మాజీ సిఎం వైఎస్ జగన్

**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఫిడే మహిళల వరల్డ్ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్‌గా నిలిచిన భారత గ్రాండ్ మాస్టర్,తెలుగు తేజం హంపికి వైసీపీ అధినేత,మాజీ సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందనలు తెలిపారు. ప్రతిష్టాత్మకమైన 2024 ఫిడే మహిళల ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాపంయిన్షిప్‌లో అద్భుత విజయం సాధించడం అందరికీ గర్వకారణమన్నారు. ఈ అపూర్వ విజయంతో ఆమె స్వస్థలంంతో పాటగు రాష్ట్ర,దేశమంతటికీ గర్వకారణంగా నిలిచిందని ఆయన ప్రశంసించారు. ఆమె విజయం యువ ప్రతిభావంతులకు,ముఖ్యంగా బాలికలకు మరింత స్ఫూర్తిదాయకమన్నారు. కోనేరు హంపి నిరంతర కృషి,నిబద్ధతతో ప్రపంచ అత్యుత్తమ చెస్ క్రీడాకారిణిగా నిలిచిందని చెప్పుకొచ్చారు. ఆమె భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని కోరుకుంటున్నానంటూ వైఎస్ జగన్ అభినందనలు చెప్పుకొచ్చారు.

వార్త

మనిషి అన్నవాడు ముందు ఆత్మాభిమానం కలిగి ఉండాలి. ఆత్మాభిమానం లేనివాడు అసలు మనిషిగా ఎదగలేడు.

-పాస్కల్

# చైనా జలప్రళయ అస్త్రం!

అవకాశం వచ్చినపుడల్లా భారత్‌ను ఏదోరకంగా ఇరుకున పెట్టాలని ప్రయత్నించే చైనాతాజాగా భారత్‌కు తీవ్ర ముప్పును తెచ్చిపెట్టే భారీ ఆనకట్టను నిర్మించేందుకు తలపెట్టింది. ఇదే జరిగితే ఈశాన్య రాష్ట్రాలకు జలముప్పు తప్పదు. బ్రహ్మపుత్రా నది భారత్‌లోకి ప్రవేశించే కీలకమైన మలుపు వద్ద ఈ ఆనకట్టను నిర్మించేందుకు ప్రతిపాదనలు తెచ్చింది. ఇప్పటికే చైనాలో అతిపెద్ద డ్యామ్‌గా 'త్రీగోర్జెస్' డ్యామ్‌ను పేర్కొంటారు. కానీ ఇప్పుడు తలపెట్టే డ్యామ్ ప్రపంచంలోనే అతిపెద్ద డ్యామ్‌గా గుర్తించబడుతుంది. ఈడ్యామ్ నిర్మాణంచైనా జలప్రయోజనాలు నెరవేర్చుకోవడమేకాకుండా పొరుగుననే ఉన్న భారత్‌కు చిక్కులు తెచ్చి పెట్టడమే లక్ష్యంగా కనిపిస్తోంది. ఈ ప్రాజెక్టుపై 137 బిలియన్ డాలర్ల భారీమొత్తం వ్యయంచేస్తోంది. ఈ ప్రాజెక్టుతో చైనా తనపరిధిలో ప్రవహించే బ్రహ్మపుత్రా నదీజలాలను మొత్తం నియంత్రించుకోగలుగుతుంది. అంతేకాకుండా వరదల సమయంలో అవసరమైతే పెద్ద మొత్తంలో నీటిని వదిలి భారత్‌లో జలవిధ్వంసం సృష్టించేఅవకాశాలుకూడా ఎక్కువే. ఈ కొత్తడ్యామ్ నిర్మాణంపై భారత్ సత్వరమే మేలుకోవాల్సిన అవసరంఎంతో ఉంది. అయితే నదీజలాల ఒప్పందాలమేరకు భారత్‌తో చైనా ఈజలాలను పంచుకోవాల్సి ఉంది. ఈ ఒప్పందం 2023తో ముగియడంతో ఇదే అదనుగా భావించిన చైనా ఆఘమేఘాల మీద కొత్త డ్యామ్ నిర్మాణానికి శ్రీకారంచుట్టింది. 2008లో ఒకసారి 2013లో మరోసారి చివరిగా 2018లో అప్పటి పరిస్థితులకు అనుగుణంగా మార్పులుచేస్తూ ఒప్పందాలు జరిగాయి. ఈ చివరి ఒప్పందం కాలపరిమితి కూడా 2023తో ముగిసింది. ఆ తర్వాత రెండుదేశాల మధ్య సరిహద్దుల్లో ఉద్రిక్తతలు కూడా పెరిగాయి. సరిహద్దు ప్రాంతాల్లోరోడ్లు, రైల్వే లైన్లు, వైమానిక స్థావరాల నిర్మాణాలు చేపడుతున్న చైనా ఇప్పుడు నదీజలాల పైనా ఫోకస్ పెట్టింది. చైనా యుద్ధప్రాతిపదికన ఈ ప్రాజెక్టు నిర్మాణాన్నిపూర్తిచేస్తే భారత్‌కు కోలుకోలేని విధం గా నష్టం కలుగుతుంది. ఎండాకాలంలో తనకు అనుకూలంగా నీటిని మళ్లించుకునే అవకాశం ఉంది. దీనివల్లప్రతి పాదిత ఒప్పందం మేరకు నదీజలాలు భారత్‌లోకి రాకపోవచ్చు. అందువల్ల ఈశాన్య ప్రాంతంలోనిఅరుణాచల్‌ప్రదేశ్, అస్సాం రాష్ట్రాలు ఎక్కువ ఈ ప్రభావానికి లోనవుతాయి. వర్షాకాలంలో బ్రహ్మపుత్ర నదికి వరదలు కనుక వస్తే ఆ వరదనీటిని మిగులునీటిని ఒక్కసారిగా దిగువకు వదిలిపెడితే ముందు నష్టపోయేది భారత్‌ప్రాంతాలే. ఎందుకంటే చైనా నిర్మించే ఈప్రాజెక్టు అంతర్జాతీయ సరిహద్దుకు కేవలం 30కిలోమీటర్ల దూరంలోనే ఉంది. అందువల్ల రక్షణ పరంగా కూడా ఈశాన్య ప్రాంత ప్రజానీకానికి తీవ్రనష్టం కలుగుతుంది. యుద్ధ వాతావరణం ఉండే రీత్యా ఈ డ్యామ్ నుంచిభారీమొత్తంలో నీటిని వదిలి చైనా భారత్‌లోని ఈశాన్యప్రజలపై జల యుద్ధం ప్రకటించే ప్రమాదంఉంది. అందుకే భారత్‌లోని ఈశాన్యప్రజలు ఈ డ్యామ్‌నిర్మాణ అంశాన్ని వాటర్‌బాంబ్ అని పేర్కొంటున్నారు. ఈభారీ ప్రాజెక్టు వల్ల బంగ్లాదేశ్‌కు కూడా నష్టమే. టిబెట్‌లోని యార్లంగ్ జంగ్బోనదిగాప్రసిద్ధి చెందిన బ్రహ్మపుత్ర నదిపై జలవిద్యుత్ ప్రాజెక్టుకుఅత్యవసరంగా ప్రతిపాదనలు సిద్ధంచేయడం వెనుక చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ కేవలం భారత్‌ను దృష్టిలో ఉంచుకున్నారనే చెప్పాలి. ఇటీవలే బంగ్లాదేశ్ కూడా పాకిస్థాన్‌కు చేరువ అవుతోంది. ఇరుదేశాల అధిపతులు ఈజిప్టులోని కైరోలో భేటీ సంగతి తెలిసిందే. అలాగే మరోపక్క సరిహద్దుల్లో తరచూ చొరబాట్లకు పాల్పడటం, అరుణాచల్‌ప్రదేశ్ మాదేనని చెప్పుకుంటూ వాటితో చైనా కొంతకాలంగా కవ్వింపు చర్యలకు దిగుతున్నది. ఇప్పటివరకూ 20పర్యాయాలు సరిహద్దు ఉద్రిక్తతలపై ఇరుసైన్యాల కమాండర్లు చర్చలు సంప్రదింపులు జరిపినా తాత్కాలిక సర్దుబాటు మాత్రమే. వీటన్నింటికంటే ఇప్పుడు జలవిద్యుత్ ప్రాజెక్టు, డ్యామ్ నిర్మాణం చేపడితే భారత్‌కే ఎక్కువ నష్టం. అంతర్జాతీయ వేదికలపై భారత్ తక్షణమే స్పందించి చైనా దూకుడుకు అడ్డుకట్టవేయకపోతే జలప్రళయం తప్పేట్లులేదు. వాస్తవానికి బ్రహ్మపుత్రనది అరుణాచల్‌ప్రదేశ్ మీదుగా బంగ్లాదేశ్‌కు వెళుతుంది. సరిగ్గా యూ ఆకారంలో ఉండే ఈ మలుపు వద్దనేచైనా ఈభారీ ప్రాజెక్టును నిర్మించతలపెట్టింది. 2015లోనే టిబెట్ నదీజలాల్లో చైనా 1.5బిలియన్ డాలర్ల వ్యయంతో జామ్ హైడ్రోపవర్ స్టేషన్‌ను నిర్మించింది. జాతీయ ఆర్థిక సామాజిక అభివృద్ధి, దీర్ఘకాలిక లక్ష్యాల సాధనకోసం ఈప్రాజెక్టు అవసరమని ఈ డ్యామ్ నిర్మాణాన్ని 14వ పంచవర్షప్రణాళిక సమయంలోనే 2035 నాటికే అమలుకు తెచ్చుకోవాలని 2020 నాటి అధికారక కమ్యూనిస్టు పార్టీ ప్లీనరీలో నిర్ణయించారు. అందుకు అనుగుణంగానే ఇప్పుడు పావులు కదుపుతూ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. యుద్ధ తంత్రం పనిచేయకపోవడంతో చైనా భారత్‌పై సామదాన భేద దండోపాయాలకు దిగుతున్నదని ఈ ప్రాజెక్టునిర్మాణం స్పష్టం చేస్తోంది. అన్నింటికంటే ముఖ్యంగా భారత్ పరంగా ఈప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటివరకూ అభ్యంతరాలు వ్యక్తం చేయకపోవడం భారత్ వైఖరిపైనా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. భారత సార్వభౌమత్వానికి ముప్పుతెచ్చే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించేదిలేదని అటు ప్రధాని మోడీ నుంచి రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోం మంత్రి అమిత్‌షాలు పదేపదే చేస్తున్న ప్రకటనలుఇలాంటి ప్రాజెక్టుల నిర్మాణంపై దృష్టిపెట్టాల్సిన అవసరాన్ని హెచ్చరిస్తున్నాయి. మీనమేషాలు లెక్కించకుండా భారత్ వెంటనే స్పందించకపోతే ఈశాన్య రాష్ట్రాలకు జలప్రళయం తప్పదన్నది మన పాలకులు గుర్తుంచుకోవాలి.

తెలిసినవాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు. తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.



టాల్‌స్టాయ్

మధ్యవర్తి మాట, అడవిలోని బాట ఎంతవరకు తీసుకెళ్తాయో ఎవరికీ తెలీదు.



సెయింట్ అగస్టిన్

## ప్రజావాక్కు



### రూపాయి పతనం

చరిత్రలో ఇది వరకూ ఎప్పుడూ లేని విధంగా ప్రపంచ మార్కెట్‌లో రూపాయి విలువరికార్డు పతనాన్ని చవి చూస్తోంది. గత మంగళవారం అమెరికా డాలర్‌తో రూపాయి మారకం విలువ 9పైసలు క్షీణించి 85.20 కనిష్ట స్థాయికి దిగజారింది. రూపీ క్షీణించడంతో పేద, సామాన్య, ధనిక భారతీయులందరి పై ప్రత్యక్షంగా, పరోక్షంగా తీవ్ర ప్రభావం చూపనుంది. భవిష్యత్తు రోజుల్లో ఇది మరింత క్షీణించొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. డాలర్‌తో రూపాయి మారకంవిలువ బలహీనంగాఉండటంతో ఇప్పటికే వాణిజ్య లోటు అమాంతం పెరిగి విదేశాల్లో ఉన్నత విద్య చదువుకొనే భారతీయ విద్యార్థుల విద్య, వీసాలు, వసతి కోసం భారీగా చెల్లించాల్సి వస్తుంది అని కూడా నిపుణులుఅభిప్రాయపడుతున్నారు. రానున్న రోజుల్లోనైనా రూపాయి విలువను మరింత పటిష్టం చేయాలి.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### మార్పుకు ప్రయత్నం మంచిదే

అల్లుఅర్జున్ కారణంగా మృతి చెందిన రేవతి ఉదంతం అవసరం లేనంతగా ముదిరి ఎంతదూరం వెడుతోందంటే ఆంధ్రప్రాంతానికి చెందిన టాలీవుడ్ తెరకు ముందు వెనుక నున్నవారందరిని హైదరాబాద్‌నువదలిపోవాలనే సంకేతాలు వస్తున్నాయి. వీరంతాగత ప్రభుత్వాలపిలుపుమేరకు మద్రాసులోనున్న ఇళ్లువాకిళ్లు అమ్ముకుని హైదరాబాద్ తరలివచ్చి స్టూడియోలు నిర్మించి,ఆస్తులుపెంచుకొని భాగ్యనగరా నికి పేరు ప్రఖ్యాతులను తెచ్చిపెట్టారు. ఒక్క తొక్కిసలాటవిషాద సంఘటన ఇన్నిదారుణ పరిమాణాలకుదారితీస్తుందని ఎవరూ ఊహించిఉండరు.ముఖ్యమంత్రి రేవంతరెడ్డి గారుదీన్ని అంత సీరియస్‌గా తీసుకునే విషయం కాదు.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### విజయవాడ ట్రాఫిక్ ఇబ్బందులు!

రాజధాని అమరావతి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం కావడంతో విజయవాడలో ట్రాఫిక్ ఇబ్బందులు రోజు రోజుకూ పెరిగిపోతున్నాయి. రానున్న కాలంలో ఇది మరింత జటిలం అవుతుంది! దీనికి పరిష్కారం విజయవాడ వెస్ట్ బైపాస్ రహదారికి నగరం నుంచి లింక్ రోడ్లు నిర్మించాలి. అలాగే ఇప్పటికే ఉన్న రోడ్లు అభివృద్ధి పరిస్తే నగరంలో ట్రాఫిక్ చాలావరకు తగ్గుతుంది!

-జి. ఆర్. కృష్ణ, ముస్తాబాద, కృష్ణా జిల్లా

### పోటీ ఇలా ఉండాలి

నేడు సమాజంలో అన్ని రంగాలలో పోటీ పెరిగిపోయింది. ఫలితంగాఒత్తిడిపెరుగుతుంది. పోటీఆశావాదంగా ఉత్సాహంగా ఉండాలి. నిర్మాణాత్మకంగా నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉండేది అసలైన పోటీ. చాలా మటుకు నేడు అసహజకరమైన అనైతిక పోటీ రాజ్యమేలుతుంది. ఈ రకమైన పోటీలో అనర్థాలు ఆవేశాలు అహంకారాలు ఎక్కువ. కానీ అభివృద్ధి నీ కలిగించే రకమైన పోటీలో ఆలోచన ఆశావాదం ఆత్మ విశ్వాసం నిండుగా ఉంటాయి. నేటి విద్యా వ్యవస్థలో పూర్తిగా విలువలు లేని పోటీ రాజ్యమేలుతుంది. అలాగే రాజకీయాలలోకూడా. కృతిమ పోటీ ప్రపంచంలో మనిషిఅనేక విధాలుగా దిగజారుతున్నాడు. నష్టపోతున్నాడు.ఎంతో మానసిక ఒత్తిడికి గురైతున్నారు. కావునా ఏ విధమైనపోటీ అయినా సహజంగా సున్నితంగా ఉండాలి.అసలు పోటీ మనతో మనకుమాత్రమే ఉండాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### సంక్షోభంలో వ్యవసాయరంగం

మన దేశంలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడానికి ఒక కనీస మద్దతు ధర రైతులకు లభించకపోవడం అని స్వామినాధన్ కమిటీ ఏనాడో తేల్చి చెప్పింది. పండించిన పంటలకు కనీస మద్దతు ధర ఇవ్వాలన్న అంశానికి చట్టబద్ధత కల్పించటం ఇంకా ఎండమావిగానేఉంది. కేంద్ర ప్రభుత్వం తక్షణం కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలి వంటి తదితర 11డిమాండ్లతో ఢిల్లీసరిహద్దుల్లో రైతుల ఆందోళన కొనసాగుతోంది. రైతునాయకుడు జగ్జిత్‌సింగ్ దల్లేవాల్ నవంబరు 26వ తేదీననిరాహార దీక్షచేపట్టి నెలరోజులు గడిచిపోయినాఈ అంశం ఇప్పటికీపార్లమెంటులో చర్చకు నోచుకోకపోవడం బాధాకరం.

- సి.హెచ్. ప్రతాప్, కోటివీధి, శ్రీకాకుళం

### కేంద్రం తీరు సందేహాస్పదం!

రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణం శరవేగంగా ముందుకు దూసుకుపోతున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ సహకారం విషయంలో అప్రమత్తంగా ఉండాలి! ముఖ్యంగా ఇంతవరకు అమరావతి రాష్ట్ర రాజధానిగా కేంద్రం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయలేదు. ప్రపంచ బ్యాంకు ఇస్తున్న రుణం కూడా ఎపిసిఆర్‌డిఎకే విడుదల చేయడం, రుణం చెల్లింపులకు బాధ్యత వహించాల్సి ఉంటుంది? అంటే రుణ భారం రాష్ట్రం మీద పడుతుంది! రాష్ట్ర పాలకులు ఈ విషయంలో ప్రజ లకు స్పష్టత నివ్వాలి?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఎన్నికల సంబంధిత రూల్ సవరణ అవసరమా?

**ఎన్నికలు ముగియగానే ఇచ్చే ఓట్ల సంఖ్యకు ఫైనల్‌గా ఇచ్చే సంఖ్యకు తేడా విషయంలో సంతృప్తికర వివరణ మరిన్ని వివరాలతో ఇవ్వాలని ఓటర్లు ప్రజలు విపక్ష నాయకులు ఆశిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టిందంటే ఎన్నికల కమిషన్ల సామర్థ్యం వల్లనే! ఇంతపెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియ ఇన్నేళ్లూ సజావుగా నడవడానికి కారణం అధికారులా, ఎన్నికల కమిషన్లూ, పోలీసులూ ప్రభుత్వా లే! చిన్నచిన్న అనుమానాలు, లోపాలూ లొసుగులు ఇంత పెద్ద వ్యవస్థ పనితీరులో వ్యక్తపర్చినంత మాత్రాన పూర్తిగా వ్యవస్థ విఫలమైనట్లు కానేకాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఈ సవరణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సూచన మేరకు తేవటం వల్లనే ఈ ఆరోపణలు వెలుగు చూశాయి.**



రావులపాటి సీతారాంరావు

మనదేశంలోని రాష్ట్రాల ఎన్నికల కమిషన్లు కేంద్రంలోని ప్రధాన ఎన్నికల కమిషన్ సమర్థవంతంగా పనిచేస్తున్న మాట నిజం. బాలెటు ఓటింగ్ నుంచి ఇ.వి.యం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్)కు పరివర్తన చెంది దాదాపు చాలా తక్కువ విమర్శలతో దేశం అంతటా లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం అంత తేలికైన పనికానేకాదు. అయితే ఒకఅంశం వివాదాస్పదంగా మారే సూచనలు ఎలక్షన్ కమిషన్ నిర్వహించే విధానానికి సవరణ తేవడంతో ప్రస్ఫుటంగా కనపడుతున్నాయి. ఎలక్షన్ నిర్వహణలో నిజాయితీని ఎవరూ శంకించడం లేదుకానీ, కొన్ని విషయాలలో సున్నితమైన పరిష్కారాలకు బదులు అనుమానస్పద పరిష్కారాలవైపు మొగ్గు చూపుతుండటంతో అటు ప్రజలు,ఇటు రాజకీయ పార్టీలు అలాంటి పరిష్కారాలను శంకిస్తున్నాయి. ఈ సంవత్సరం డిసెంబర్ 20నాడు ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా సూచనల మేరకు కేంద్రం ఎలక్షన్ కండక్ట్ రూల్స్‌లో సవరణను తీసుకొని వచ్చింది. పోల్‌కు సంబంధించిన డాక్యుమెంట్లను, సిసిటీవి ఫుటేజీలను ఇప్పటివరకు ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాన్ని ఈ సవరణ వల్ల తొలగించడం జరిగింది. సెక్యూరిటీ కారణాల వల్ల, ప్రైవసీని కాపాడటం కోసం ఈ చర్య తీసుకోవాల్సివచ్చిందని చెప్పింది. ఈ సత్వర నిర్ణయానికి కారణం పంజాబ్, హర్యానా హైకోర్టు హర్యానా ఎన్నికలకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను ప్రైవేట్ సిటిజన్ పిటిషన్ వేయడం వల్ల అతనికి అందచేయాల్సిందిగా డైరక్షన్ ఇవ్వటం వల్లనే ఈ సవరణఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రతిపాదించింది అని అనుకోవటంలో ఎవర్నీ తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎలక్షన్ విధానపరమైన 93(2)రూల్ ప్రకారం అన్ని డాక్యుమెంట్లను (ప్రత్యేకంగా మినహాయించినవి తప్ప) పబ్లిక్‌తో షేర్ చేసుకోవచ్చని హైకోర్టు అభిప్రాయపడింది. అయితే సవరించబడిన రూల్ ప్రకారం ప్రత్యేకంగా నిర్దేశించిన డాక్యుమెంట్లు మాత్రమే పబ్లిక్ పరిధిలో ఉంటాయి. ఎలక్షన్ కమిషన్ చాలా కష్టమైన బాధ్యతను విజయవంతంగా, సంతృప్తికరంగా నిర్వహిస్తున్న మాట నిజం. కానీ పోలింగ్‌కు సంబంధించిన డాక్యుమెంట్లు, సిసిటీవిఫుటేజీలను చూడటం పబ్లిక్ పరిధిలోంచి (కొన్ని మినహాయించి) రూల్ సవరణ ద్వారా తీసి వేయడం వల్ల అనవసరపు సందేహాలకూ, ఎలక్షన్ కమిషన్ నిర్వహణ విషయంలో అనుమానాలకూ తావిచ్చినట్లయింది. రాజ్యాంగ ప్రతిపత్తి కలిగిన ఎలక్షన్ కమిషన్ లాంటి సంస్థల కార్యనిర్వహణ విషయంలో వీసమెత్తు అనుమానాలకూ, శంకలకూ తావివ్వకూడదు. ఇలాంటి ఎమెండ్‌మెంట్స్ వల్ల ఎలక్షన్ కమిషన్ స్వతంత్ర నిర్వహణ విషయంలో కొందరు ముఖ్యంగా ప్రతిపక్ష రాజకీయ నాయకులు పనిగట్టుకొని రాద్ధాంతం చేసే అవకాశం ఉంది. ఓటింగ్ మిషన్లు టాంపరింగ్ చేస్తున్నారన్న ఆరోపణలో అర్థం లేదు. నిజానికి అలాంటి ఆరోపణలు ఓడిపోయిన వారు కావాలనే చేస్తున్నట్లు కనపడుతున్నది. ఒక రాష్ట్రంలో గెలిచిన వారు మరో రాష్ట్రంలో ఓడిపోతే ఎన్నికల ఫలితాలు హుందాగా స్వీకరించాలి. ఒక చోట గెలుపు మరో చోట ఓటమి కంటే



మరో సాక్ష్యం అవసరమా! ఎన్నికల ఓటింగ్ మిషన్లు సక్రమంగా పనిచేస్తున్నాయని నిరూపించటానికి! అయితే ఎలక్షన్ల నిర్వహణ సక్రమంగా ఉండటమే కాదు ఉంటున్నట్లు కనపడాలి. ఏ విషయంలోనూ దాపరికం ఉండకూడదు. ముఖ్యంగా టివి సిసిల ఫుటేజీ, పోలింగ్ బూతులలో జరిగే ఓటింగ్ విధానం ఏవైనా లోపాట్లు అనుమానాలు ఉంటే తొలగించడానికి ఉపయోగపడతాయి. అలాంటి వాటినిఎన్నికలకు సంబంధించిన డాక్యుమెంట్లను బహిర్గతం చేసే అవకాశం ఇప్పటివరకూ ఉంది. సడెన్‌గా ఆ వెసులుబాటు తొలగించడమే విమర్శలకూ తావిస్తున్నది. అధికార యంత్రాంగం ఒక్కొక్కప్పుడు ఎన్నికలలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతుందన్న విమర్శలుప్రభుత్వాలు ఎదుర్కోకతప్పదు. ఇంతకు మునుపు జరిగిన ఎన్నికలలో ఇలాంటి ఆరోపణలు నిజమని కోర్టులు తేల్చబట్టే గెలిచిన కొందరు అభ్యర్థుల ఎన్నికలు కొట్టివేయబడ్డాయి. కొన్ని పోలింగ్ బూత్‌లలో పోలీసుల జోక్యం,అధికారుల పెచ్చరిల్లిన ప్రవర్తన, అభ్యర్థులు బాహాటంగా ఓటింగ్ మిషన్లను పగలకొట్టిన తీరు, లోకల్‌గా ఎన్నికల ప్రక్రియను సజావుగా జరపకుండా కొందరు అధికారుల మితిమీరిన జోక్యం ఇలాంటివన్నీ బాహాటంగా జరిగినవే.వీటన్నిటి సాక్ష్యాధారాలను ప్రజలు, కోర్టులు పరిశీలించడంలో ఎవరికీ అభ్యంతరం ఉండకూడదని నిపుణులు భావిస్తున్నారు. ఇలాంటి ఆరోపణలలో కచ్చితంగా దర్యాప్తు జరుపుతేనే నిజం నిగ్గు తేలుతుంది. ఈ మధ్యకాలంలో జరిగిన ఎన్నికలలో ఓటర్ టర్న్ అవుట్ ఫైనల్ ఫిగర్స్‌కూ పోలింగ్ టైమ్ అయిపోయిన తర్వాత ఎనౌన్సు చేసిన ఫిగర్స్ మధ్య వ్యత్యాసం కనపడుతున్నది. అయితే ఎన్నికల కమిషన్ చెప్పినట్లు కాలపరిమితి అయిపోయినా క్యూలలో ఉన్న ఓటర్లఓట్లను లెక్కించడంవల్ల ఫైనల్ ఫిగర్స్‌లో తేడా కనపడుతున్నది అన్నవిషయం కూడా పరిగణనలోకి తీసుకోవాలి. సంబంధిత వీడియో ఫుటేజి ఇలాంటి అనుమానాలను నివృత్తి చేస్తుంది అని కొందరి అనుభవజ్ఞుల అభిప్రాయం.ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా రూల్ సవరణ విషయంలో ఒక వివరణ ఇచ్చింది. అభ్యర్థులు అన్ని డాక్యుమెంట్లు,ఎలక్షన్‌కు సంబంధించిన పేపర్లు, రికార్డులు చూసుకోవచ్చు. వారి పరిశీలనకు ఈ సవరణ అడ్డురాదు అని వివరణతో స్పష్టపర్చింది. అయితే పబ్లిక్‌కు అందుబాటులో లేని ఈ ప్రక్రియను అభ్యర్థులు అడుగుతే ఎన్నికల అధికారులు అనుమతిస్తారో లేదో అన్న సందేహం చాలా మంది రాజకీయ నాయకులను వేధిస్తున్నది. ప్రైవసీ సెక్యూరిటీ కారణాలు అభ్యర్థులకు వర్తించవా?రూల్‌లో మార్పు ఏవిధంగా ఎన్నికల కమిషన్ అనుకున్న సమస్యను తొలగిస్తుంది? సంబంధిత రూల్‌ను సవరించడం సమస్యల నివృత్తికి దోహదపడుతుందో లేదో ముందు ముందు తెలు స్తుంది. ఓటింగ్ మిషన్లను తప్పుపట్టడం కూడదు అన్నది దేశంలోని చాలా మంది మేధావులకూ, ఎన్నికలను ఎన్నోసంవత్సరాల నుంచి పరిశీలిస్తున్నవారికి అర్థమవుతున్నది. ఎలక్షన్ కమిషన్ ఈ విషయంలో ఇచ్చిన వివరణ సంతృప్తికరంగానే ఉన్నది.కానీ ఎన్నికలు ముగియగానే ఇచ్చే ఓట్లసంఖ్యకు ఫైనల్‌గా ఇచ్చే సంఖ్యకు తేడా విషయంలో సంతృప్తికర వివరణ మరిన్ని వివరాలతో ఇవ్వాలని ఓటర్లు ప్రజలు విపక్ష నాయకులు ఆశిస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం బతికి బట్టకట్టిందంటే ఎన్నికల కమిషన్ల సామర్థ్యం వల్లనే! ఇంతపెద్ద దేశంలో ఎన్నికల ప్రక్రియ ఇన్నేళ్లూ సజావుగా నడవడానికి కారణం అధికారులా,ఎన్నికల కమిషన్లూ, పోలీసులూ ప్రభుత్వాలే! చిన్నచిన్న అనుమానాలు, లోపాలూ లొసుగులు ఇంత పెద్ద వ్యవస్థ పనితీరులో వ్యక్తపర్చినంత మాత్రాన పూర్తిగా వ్యవస్థ విఫలమైనట్లు కానేకాదు. హైకోర్టు ఇచ్చిన తీర్పువల్ల ఈ సవరణ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ సూచన మేరకు తేవటం వల్లనే ఈ ఆరోపణలు వెలుగు చూశాయి. •

# ప్రపంచ సవాళ్లను 2025 అధిగమించగలదా!

బి.మధుపాళి

ప్రపంచ జనాభా 2024కు వీడ్కోలు పలుకుతూ రానున్న 2025లోకి కోటి ఆశలతో ప్రవేశిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపడానికి ఎదురుచూస్తున్నది. ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరం2025లోకి అడుగిడుతున్న సంధికాలంలోఉన్న ప్రపంచ మానవాళిని పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతికష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది.మరోవైపు ఉక్రెయిన్ రష్యా, ఇజ్రాయిల్‌పాలస్తీనా యుద్ధాలతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ 2025లోనైనా కాల్పుల విరమణలతో చక్కటి పరిష్కారాలు దొరకాలని ఆశ పడుతున్నది. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు,వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025నాటికి మూడు దశాబ్దాలు పూర్తికావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొనవచ్చును. గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడడంతో పాటు సూడాన్, సిరియాలాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొనిఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజాదాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు, పిల్లలు, వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. ఈ సంక్షోభాలతో చమురు, ఆహార ధాన్యాలు, వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్30 సదస్సును 2025లో బ్రెజిల్, బేలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురుచూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణహిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, ప్యారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారకాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటివరకు ఐరాస పాత్రచాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. సాంప్రదాయ జీవనశైలి, వర్తక వ్యాపారాలను రానున్న రోజుల్లో కృత్రిమ మేధ లేదా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఎంతో ప్రభావితం చేయనున్నది. పనిలో వేగం పెరగడానికి ఏఐ సాంకేతికలను సన్మార్గంలో వినియోగించాల్సి ఉన్నది. నేటి ఆధునిక డిజిటల్ ఏఐ యుగంలో శాస్త్ర సాంకేతిక ఆయుధాలను దుర్వినియోగం చేస్తే మానవాళికి ఎంతో నష్టం వాటిల్లనున్నది. నేటి యుగంలో ఏఐ అనువర్తనాలు లేని రంగంలేదు. పొద్దున లేవగానే పళ్లు తోసుకోవడం నుంచి హుమనాయిడ్ రోబోటిక్స్‌తో ఇంటి పనులు చేయించేవరకు ఏఐ తన పనితనాన్ని చూపుతున్నది. మనిషి చేస్తున్న ప్రతి పనిని ఏఐ చేయడానికి సిద్ధం అయ్యింది. అమెజాన్ కంపెనీ ఇప్పటికే 7.5 లక్షల రోబోలనా వివిధ పనులకు పురికొల్పడం జరిగిందనే విషయం తెలుసుకోవాలి. కొరియా ప్రాంతం వేడెక్కడం,అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికకావడం, దక్షిణ చైనా సముద్రంలో పరిణామాలు, మిడిల్ ఈస్ట్‌లో చెలరేగుతున్న సంక్షోభాలల తోపాటు గత కొన్నేళ్లుగా మానవాళినా వెంటాతున్న పేదరికం, ఆకలి చావులు, ప్రజారోగ్యపరిరక్షణ, నీటికాలుష్యం,నగరాల్లో గాలి కాలుష్యం, నేలఎడారీకరణ, మానవ హక్కుల హననాలు, జీవవైవిధ్య విధ్వంసాలు, అణ్వాయుధాల ప్రయోగాలు, దివ్యాంగుల సమస్యలు, ఆర్థిక అసమానతలు, అవిద్య, నిరుద్యోగం, హింస, విపత్తుల దాడి, మానవ వలసలు, బాలల హక్కులు, అవినీతి చెదలు, ఇస్లామిక్ తీవ్రవాదం లేదా ఉగ్రవాదం, వేర్పాటువాదం, సైబర్‌నేరాల విష వలయాలు, అంటువ్యాధులదాడి, కోవిడ్19 లాంటి మహమ్మారుల ఆగమనాలు లాంటివి 2025లో తమ తీవ్రప్రతాపాన్ని చూపకముందే విశ్వ మానవాళి మేల్కొని, తమ కర్తవ్యాలను తెలుసుకొని, తమసుస్థిర భవితను తామేరచించుకోవాలి. •

# సూడాన్ దేశంలో హడలెత్తిస్తున్న కరవు

డి.జె.మోహన్‌రావు

సూడాన్ ఇటీవలి చరిత్రలో ప్రపంచంలోనే అతిపెద్ద ఆకలి సంక్షోభంగా మారే ప్రమాదం ఉంది. సుదీర్ఘమైన కరవుతో అల్లాడుతుంది. మానవతా సహాయం లేకుంటే వందల, వేల మంది ఆకలితో మరణించవచ్చు. ముగ్గురు పిల్లలలో ఒకరు తీవ్రమైన పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్నారు. 'కరవు మానవ బాధ అత్యంత తీవ్రమైన వ్యక్తీకరణ. ఇది మనుగడకు అవసరమైన వ్యవస్థలు,వనరుల వినా శకరమైన పతనాన్ని సూచిస్తుంది' అని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి)తాజా నివేదిక పేర్కొం ది. ఐపిసి కరవు సమీక్షా కమిటీ తాజా నివేదిక సూడాన్‌లో కనీసం ఐదు ప్రదేశాలలో కరవు పరిస్థితులున్నాయని సూచి స్తున్నాయి. వీటిలో ఉత్తర డార్ఫూర్‌లోని స్థానభ్రంశం శిబిరాలు, దక్షిణ కోర్డోఫాన్‌లోని పశ్చిమ నుబాపర్వతాలు ఉన్నాయి. రాబోయే నెలల్లో మరో ఐదు ప్రాంతాలు ప్రమాదంలో పడే అవకాశం ఉందని గుర్తించారు. ఇది కేవలం ఆహారం లేకపోవడం మాత్రమే కాదు, ఆరోగ్యం, జీవనోపాధి, సామా జిక నిర్మాణాలను తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తుంది. మొత్తం సమాజాలను నిరాశా నిస్పృహలో ఉంచుతుంది. భద్రతా పరిస్థితులు అనుమతించిన ప్రాంతాల్లో సగటు కంటే ఎక్కువ వర్షపాతం వ్యవసాయానికి మద్దతు ఇచ్చినప్పటికీ, కొనసాగుతున్న సంఘర్షణ వ్యవసాయ కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం కలిగించింది. రైతులు పొలాలను విడిచిపెట్టాల్సి వచ్చిందని, పంటలను కొల్లగొట్టారని లేదా నాశనం చేశారని నివేదిక తెలిపింది.నిర్వాసిత కుటుంబాలు, ముఖ్యంగా జనావాసాలు, ప్రభుత్వ భవనాలలో ఉన్నవారు పంట ప్రయోజనాలకు దూరంగా ఉన్నారు. ఐపిసి ఫేజ్ 4 (ఎమర్జెన్సీ)లో 81లక్షలమంది, ఫేజ్ 5 (విపత్తు)లో 6,38,000 మంది ఉన్నారు. ఫేజ్ 3 (సంక్షోభం)లో 1.59 కోట్లకు పెరిగింది. ఐపిసి ఫేజ్ 3క్లిష్టమైన ఆహార అంతరాలు లేదా సంక్షోభ వ్యూహాలపై ఆధారపడటం ద్వారా గుర్తించబడుతుం ది. ఫేజ్ 4 తీవ్రమైన పోషకాహార లోపం లేదా అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనే స్థితిని కలిగి ఉంటుంది. ఫేజ్ 5ఆకలి, మరణంతోపాటు తీవ్రమైన పోషకాహార లోపంతో కరవును సూచిస్తుంది. ఐపీసీ ప్రకారం దేశవ్యాప్తంగా లక్షలాది మందికి ఆహారం, పౌష్టికాహారం అందుబాటులో క్షీణిస్తుండటంతో సూడాన్‌లో ఆహార భద్రత పరిస్థితి వేగంగా క్షీణించడంపై సెక్రటరీ జనరల్ ఆందోళన వ్యక్తంచేశారు. సూడాన్ దేశంలో ప్రస్తుత పరిస్థితికి కారణం అధికారం, పలుకుబడి కోసం ఇద్దరి వ్యక్తుల మధ్య ఆధిపత్యపోరు. వీరిలో ఒకరుసుడానీస్ మిలటరీ అధిపతి జనరల్ అబ్దెల్ ఫత్తా బుర్హాన్ కాగా మరొకరు ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్‌కు అధిపతిగా ఉన్న మహ్మద్ హమ్దాన్ దగాల. ఈ ఆధిపత్య పోరు ఏప్రిల్ 2023లో పెద్ద ఎత్తున సంఘర్షణగా మారి సూడాన్ పౌరులు తీవ్ర కరవు కోరల్లో చిక్కడానికి కారణమైంది. క్రూరమైన సంఘర్షణ కోట్ల మంది ప్రజలు తమ ఇళ్లను వదిలి పారిపోయేలా



చేసింది.జూన్ 2024నాటికి స్థానభ్రంశం చెందినవారిసంఖ్య దాదాపు 1.2కోట్లకు చేరుకుంది. ఈ సంఘర్షణ ఈ పరిస్థితులను మరింత తీవ్రతరం చేసింది. దాదాపు వీరి సంఖ్య సూడాన్ జనాభాలో (2.50కోట్ల) సగానికి పైగా అవసరంలో ఉన్నారు. ఈ సంఘర్షణలో కనీసం 15,500 మంది మరణించారని అంతర్జాతీయ నివేదికలు తెలుపుతున్నాయి. గత ఇరవై నెలల నుండి జరుగుతున్న విధ్వంసకర సంఘర్షణ, పెరుగుతున్న ప్రజల స్థానభ్రంశం, నిధులలో అంతరాయంతో పాటు మానవతా సహాయం అందుబాటుపై వీరి తీవ్రమైన ఆంక్షలు మూలంగా సూడాన్‌లోని పంట ఉత్పత్తి ప్రాంతాలైన డార్ఫర్, కోర్డోఫాన్, ఖార్టూమ్, అల్జజీరా ప్రాంతాలలో అత్యంత ఘోరమైన కరవు తాండవిస్తుంది.వ్యాపార మార్కెట్లు, మానవతా సహాయ గిడ్డంగులను దోపిడీ చేయడం ఆహార కొరతకు మరింత దోహదం చేసింది. సంఘర్షణ మూలంగా సూడాన్లో ఆకలితో అలమటిస్తున్న వారి సంఖ్య రికార్డు స్థాయిలో పెరిగింది. ఊహా తీతమైన నిష్పత్తిలో ఆకలి సంక్షోభం ఉంది. సూడాన్ తీవ్ర స్థాయిలో ఆహార అభద్రతను ఎదుర్కొంటోంది. ప్రతిరోజూ లక్షలాది ప్రజలు తమ కుటుంబాలను పోషించుకోవడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కోట్లాది ప్రజలకు తగినంత ఆహారం అందుబాటులో లేదు. వ్యవసాయోత్పత్తిపై ప్రభావం చూపుతోంది. వేలాది మంది రైతులు మరణిస్తున్నారు. ఆహార వ్యవస్థలు దిగజారాయి. ఆహార మార్కెట్లుఖాళీగా ఉంటున్నాయి. అధిక ఆహార ధరలు, తక్కువ కొనుగోలుశక్తి మానవతా అవసరాలను పెంచుతున్నాయి. పంటలుపండించగల ప్రజలసామర్థ్యాన్ని తీవ్రంగాదెబ్బతీసింది. ఇంధన ధర పెరుగుతోంది.దక్షిణ సూడాన్‌లో అవసరాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రజల ఆదాయాలపై ప్రభావం చూపింది. సుడాన్ "బ్రెడ్‌బాస్కెట్", అల్ జాజిరా రాష్ట్రానికి సంఘర్షణ విస్తరించడంవలన ఐదు లక్షల మందికిపైగా ప్రజలు నిరాశ్రయులయ్యారు. ప్రతి సంవత్సరం ప్రపంచ మానవతా సంక్షోభాల అవకాశాల్ని విశ్లేషించే అంతర్జాతీయ రెస్క్యూ కమిటీ 'ఎమర్జెన్సీ వాచ్‌లిస్టు' లో సూడాన్ మొదటి స్థానంలో ఉంది. సూడాన్లో పెరుగుతున్న సంఘర్షణ, సామూహిక స్థానభ్రంశం,ఆర్థికసంక్షోభం,ఆరోగ్య సంరక్షణ సేవల పతనం కారణంగా సూడాన్ అగ్రస్థానంలో నిలవడానికి కారణాలుగా ఉన్నాయి. 2025లో సూడాన్ సంక్షోభం, పొరుగు దేశాలపైదాని ప్రభావం మరింత పెరగకుండా నిరోధించడానికి, ప్రాణాలను కాపాడటానికి శత్రుత్వాన్ని తక్షణమే నిలిపివేయాల్సిన అవసరాన్ని గుటెరస్ నొక్కి చెప్పారు. శాశ్వత కాల్పుల విరమణద్వారా వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి పార్టీలను దగ్గర చేయడానికి, మానవతా చర్యలకు నిధులను పెంచడానికి తక్షణ అంతర్జాతీయ మద్దతు,సహకారాన్ని ఆయన విజ్ఞప్తిచేశారు. తక్షణమే యుద్ధ విరమణ చేస్తేనే సంక్షోభం తీవ్రతరం కాకుండా నిరోధించవచ్చని ఐపీసీ నివేదిక స్పష్టంచేసింది. ముఖ్యంగా సంఘర్షణ ప్రాంతాలలో సురక్షితమైన, అంతరాయంలేని స్థిరమైన మానవతా ప్రాప్యతను పునరుద్ధరించాలని, బహుళ రంగాల మానవతా సహాయాన్ని గణనీయంగా పెంచాలని పిలుపునిచ్చింది. అలాగే, తీవ్రమైన పోషకాహార లోపానికి చికిత్సను పెంచాలని, బలహీనమైన కుటుంబాలు తమను తాము నిలబెట్టుకోవడంలో సహాయపడటానికి ముఖ్యమైన వ్యవసాయ సహాయాన్ని అందించాలని మెరుగుపరచడానికి విశ్లేషించని ప్రాంతాల్లో ఆహార భద్రత, పోషకాహార సర్వేలను నిర్వహించాలని పిలుపునిచ్చింది. •

# ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించిన పల్నాడు జిల్లా కలెక్టరు, ఎస్పీ

నరసరావుపేట, డిసెంబర్ 29 (ప్రభవార్త) : మండలంలోని యల్లమంద గ్రామంలో ఈ నెల 31వతేదిన జరగనున్న ముఖ్యమంత్రి నారా



చంద్రబాబునాయుడు పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ కె.శ్రీనివాసరావులు ఆదివారం పర్యవేక్షించారు. సిఎం పర్యటనలో భాగంగా లబ్ధిదారులకు పెన్షన్ అందజేసే ఇళ్లను స్వయంగా వెళ్ళి చూశారు. లబ్ధిదారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి పెన్షన్ అందించే కార్యక్రమాన్ని ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా ముఖ్యమంత్రి హెలిప్యాడ్‌కు సంబంధించి ఏర్పాటు చేసిన స్థలాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. అక్కడ తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధులకు సంబంధించి ప్రొటోకాల్‌ను పాటించాలన్నారు. భద్రతా ఏర్పాట్లలో ఎక్కడా లోపాలు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా కోటప్పకొండ పర్యటనకు సంబంధించి దేవాలయాన్ని, త్రికోటేశ్వరస్వామి ఆలయ పరిసరాలను, ఘాట్ రోడ్డును ప్రత్యేకంగా అధికారులు తనిఖీ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు త్రికోటేశ్వరస్వామిని దర్శించుకుంటారన్నారు. ఆలయ ఆవరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, పంచాయితీ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, ఇతరశాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. ఎస్పీ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశామన్నారు. అదనపు బలగాలతో ముఖ్యమంత్రి పర్యటనలో తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్, ఆర్డీవో మధులత, ఇతరశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ ఉద్యోగుల, విశ్రాంత ఉద్యోగుల,గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ కలయిక

### పాల్గొన్న కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్

గుంటూరు క్రైమ్, డిసెంబర్ 29,(ప్రభవార్త) : ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల మరియు గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ



స్పష్టమవుతుంది.రాష్ట్ర ప్రయోజనాల రీత్యా ప్రజల సంక్షేమం దృష్ట్యా కూటమి ప్రభుత్వ ఒప్పందాల కోసం పదవిని త్యాగం చేసిన వ్యక్తి,నాయకత్వానికి నిదర్శనంగా నిలిచే వ్యక్తి,నాయకుడిగా అందర్ని కలుపుకుని వెళ్లగలిగిన ఆలపాటి వంటి నాయకులు చట్టసభల్లో ఉండాలి, రాజేంద్రప్రసాద్ పడే కష్టం,ఆయనకున్న సహనం సాధారణంగా ఏ ఇతర నాయకుల్లోనూ అరుదుగా ఉంటుంది. మమ్మల్ని నమ్మి ఓటర్లు ఒక అడుగు ముందుకు వేయండి,మీ కోసం మేము వెయ్యి అడుగులు వేస్తాం.స్థానిక గుంటూరులోని అంబేద్కర్ భవన్‌లో కలయిక కార్యక్రమంలో గ్రామీణాభివృద్ది ,కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆదివారం పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆలపాటి రాజా అత్యంత ఆప్తులైన మిత్రులైన నక్కా ఆనంద్‌బాబు అని మీ అందరికీ తెలుసు,వారిద్దరి స్నేహం ఎంత ఆత్మీయమైందో ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా మరోసారి జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అభ్యర్థి మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు,గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్,పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి,క్రిస్టియన్ మైనార్టీ సెల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ టిడిపి రాష్ట్ర కార్యదర్శి కనపర్తి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## బాల పురస్కార్ గ్రహీత అంతర్జాతీయ స్కేటర్ జెస్సీరాజ్‌కు అభినందనలు

మంగళగిరి,డిసెంబర్ 29,(ప్రభవార్త) : అంతర్జాతీయ స్కేటింగ్ వేదికపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి క్రీడా ప్రముఖుల మన్ననలు పొందిన మంగళగిరి కి చెందిన క్రీడాకారిణి మాత్తువు జెస్సీ రాజ్ ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ 2025కు ఎంపికై,ఈనెల 26వ తేదిన ఢిల్లీ రాష్ట్రపతిభవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్మూ చేతుల మీదుగా అవార్డులను అందుకున్నందుకు జెస్సీ రాజ్ ను వారి కుటుంబ సభ్యుల సమక్షంలో వారి ఇంటివద్ద బిజెపి నాయకులు కలిసి అభినందించారు.జెస్సీ రాజ్ భవిష్యత్‌లో మరిన్ని విజయాలుసాధించి భారత దేశానికి,మంగళగిరికి మరింత పేరు తేవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పంచుమర్తి ప్రసాద్,జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు తుళ్లిమిల్లి రామకృష్ణ,జవ్వాజి అమ్మయ్య చౌదరి,కాండ్రు భానుకిషోర్,మారెళ్ల సాంబశివ,టంకసాల ఈశ్వర్ నాయుడు,కోవెలకార రాకేష్,మునగాల నాగేశ్వరరావు,పదమటి రాధాకృష్ణ,తమ్మిశెట్టి వసంత్ తదితరులు అభినందించారు.



## ఏఎన్యూలో ముగిసిన జూడో టోర్నమెంట్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 29,(ప్రభవార్త) : వర్సిటీ వేదికగా మూడు రోజులుగా జరుగుతున్న సీనియర్ స్టేట్ జూడో టోర్నమెంట్ ఆదివారంతో ముగిసిందని రాష్ట్ర జూడో అసోసియేషన్ అధ్యక్షుడు గణేష్ సుబ్బారావు,సీఈవో నామిశెట్టి వెంకట్,శ్రీహరి నాయుడులు తెలిపారు.ఈ టోర్నమెంట్‌కు జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పరిశీలకులుగా ఉమేష్‌కుమార్‌సింగ్ హాజరయ్యారని పేర్కొన్నారు.సీనియర్,క్యాడెట్,సబ్‌జూనియర్ కేటగిరిలో రాష్ట్రస్థాయి టోర్నమెంట్ జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీనియర్ మెన్ కేటగిరిలో 60కేజీలు,73,81,90,100,ప్లస్ కేజీల కేటగిరిలో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు.మహిళల



కేటగిరిలో 48కేజీలు,52,57,63,70,75,ప్లస్ 78కేజీల విభాగంలో పోటీలు జరిగాయని తెలిపారు.పోటీలు విజయవంతంగా నిర్వహించేందుకు అనుమతి ఇచ్చిన యూనివర్సిటీ ఇన్‌ఛార్జ్ విసి ఆచార్య గంగాధరరావు,ఇన్‌ఛార్జ్ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి,ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం,వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.


## ప్రపంచ తెలుగు మహాసభలలో డాక్టర్ ప్రజ్ఞాచారి

తెనాలి, డిసెంబర్ 29 (ప్రభవార్త) : కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీల్లో, ఆదివారంలో ఆరవ ప్రపంచ తెలుగు మహాసభలు కేబీఎన్ కాలేజీలో నిర్వహించారు. అధ్యక్షులు మండలి బుద్ధప్రసాద్ కార్య నిర్వాహకులు డా.జి.వి.పూర్ణచందు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం యం.ఎల్.ఏ.సుజనా చౌదరి సౌజన్యంతో నిర్వహించిన ప్రపంచ తెలుగు సభలలో



ప్రతినిధిగా తెనాలి మండలం కొలకలూరు గ్రామానికి చెందిన సాహితీ రత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి పాల్గొన్నారు. కావలి బ్రహ్మయ్య సభా వేదికపై ప్రజ్ఞాచారి ప్రాచ్యవరణ పరిరక్షణ శీర్షికతో కవితా గానం చేశారు. సభా నిర్వాహకులు డా.శ్రావ్యాయిని, డాక్టర్ సురేష్ రామచంద్రరాజు విజయవాడ దూరదర్శన్ సప్తగిరి డైరెక్టర్ గుత్తికొండ కొండలరావు విశ్రాంత గానం చేసిన ప్రజ్ఞాచారిని జాపిక ప్రశంసా పత్రం శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రజ్ఞాచారి మాట్లాడుతూ ఇప్పటి వరకు నాలుగు ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొనడం జరిగిందని, ఈ ఆరో ప్రపంచ తెలుగు మహాసభలలో పాల్గొని నా స్వీయ కవితా గానం చేయడం చాలా ఆనందంగా ఉందని డాక్టర్ ప్రజ్ఞాచారి అన్నారు.

# అమరావతి వార్త



## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు

గుంటూరు కలెక్టరేట్,డిసెంబర్ 29,(ప్రభవార్త) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని షెడ్యూల్ కులాల ఉప వర్గీకరణపై నిర్దిష్ట సిఫార్సులను వన్ మ్యాన్ కమిషన్ జిల్లా యంత్రాంగంతో నేడు అనగా సోమవారం 30.12.2024ఉదయం 10గంటలకు మీటింగ్ నిర్వహించనుంది. షెడ్యూల్ కుల సంఘాల ప్రతినిధుల నుండి అభిప్రాయాలు/వినతులు స్వీకరించే కార్యక్రమం ఉన్నందున సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం రద్దుచేయబడింది.మండల స్థాయిలో ఈ కార్యక్రమం యధావిధిగా నిర్వహించబడుతుందని తెలిపారు.



## చదువుతోపాటు క్రీడల్లో రాణించేందుకు విద్యార్థులు కృషిచేయాలి

### -ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు క్రైమ్,డిసెంబర్ 29,(ప్రభవార్త) : తమ ప్రతిభను చాటారు.పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించేందుకు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎమ్మెల్యే



అభినందించారు. పోటీలు ముగిసిన అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా రంగంతో పాటు క్రీడారంగాన్ని కూడా విస్తృతంగా అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని,పవర్ లిఫ్టింగ్ పోటీలకు గుంటూరు ప్రధాన కేంద్రంగా తయారు చేస్తామని గళ్ళామాధవి తెలిపారు.క్రీడల్లో యువత రాణించి విద్యార్థులు కృషిచేయాలని పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.ఆదివారం 29వ డివిజన్ ఏటి అగ్రహారం సెంట్రల్ పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలను ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు అన్ని జిల్లాలనుండి క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొని మాతృదేశానికే,భారత దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని క్రీడాకారులకు సూచించారు. కార్యక్రమంలో పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు విజయభాస్కర్ ,డివిజన్ అధ్యక్షులు మహబూబ్ సుభాని,సంధాని నేతలు పాల్గొన్నారు.

## 31న రోడ్లపై అర్ధరాత్రి వేడుకలకు అనుమతులు లేవు : సిపి రాజశేఖరబాబు

విజయవాడ క్రైం,డిసెంబర్ 29,(ప్రభవార్త): నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ డిసెంబరు 31వ తేది అర్ధరాత్రి రోడ్లపై ఎటువంటి అనుమతి లేదని, న్యూ ఇయర్ సందర్భంగా నిర్వహించుకునే వేడుకలకు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఆంక్షలు తప్పనిసరి చేసినట్లు సిపి రాజశేఖరబాబు స్పష్టం చేశారు. ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి పోలీసులకు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాత్రి 11 గంటల తర్వాత వాహనాలు నడిపే వ్యక్తి అతి వేగంగా,అజాగ్రత్తగా వాహనాలు నడపరాదని ఆయన స్పష్టం చేశారు. త్రిపుల్ రైడింగ్ చేసే వాహనాలను నడపరాదని వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదని,మద్యం సేవించి అల్లర్లకు పాల్పడితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని,మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. గుంపులు,గుంపులుగా చేరి నడి రోడ్లపై కేకులు కోసి అల్లర్లు చేయరాదన్నారు. డిసెంబరు



31వ తేదీ రాత్రి కేకలు వేస్తూ వాహనాలపై తిరగరాదన్నారు. హద్దు మీరి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధాన రహదారులైన బందరు రోడ్డు,ఏలూరు రోడ్డు,బీఆర్‌టీఎస్ రోడ్డు,రోడ్లపై పూర్తిగా ట్రాఫిక్ ఆంక్షలు విధించబడుతాయన్నారు. బెంజి సర్కిల్ పై ఓవర్లు(కొత్త,పాత),కనకదుర్గా ఫ్లై ఓవర్‌లపై ట్రాఫిక్ అనుమతించమని స్పష్టం చేశారు. ద్విచక్ర వాహనాలను సైలెన్సర్లు తీసివేసి అధిక శబ్దాలతో హోరెత్తించడం,అతి వేగంతో రోడ్లపై తిరగడం,వాహనాలు నడుపుతూ విన్యాసాలు ప్రదర్శించడం,బాణసంచా పేల్చడం వాటి వలన వృద్ధులకు,చిన్నపిల్లలకు,రోగులకు ఇబ్బంది కలుగుతుందని, అలాంటి వాటికి పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. వెస్ట్ బైపాస్ రోడ్డులో ప్రయాణానికి పూర్తిగా ఆంక్షలు విధించామని, అటువైపుకు ఎవరూ వెళ్లరాదని,నూతన సంవత్సర వేడుకలు జరుపుకోరాదని ఆయన స్పష్టం చేశారు. పై సూచనలు పాటించి నూతన సంవత్సర వేడుకలను ఆహ్లాదకర వాతావరణంలో జాగ్రత్తగా రోడ్డు ప్రమాదాలకు లోను కాకుండా జరుపుకోవాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు డయల్‌యువర్ కమిషనరు

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 29 (ప్రభవార్త) : నగరపాలక సంస్థ కమిషనర్ ఛాంబర్‌లో సోమవారం డయల్‌యువర్ కమిషనర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం తెలియజేశారు. ఉదయం 9.30 గంటల నుండి 10.30 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. నగర ప్రజలు తమ ఫిర్యాదులను తెలిపేందుకు 0863-2224202కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమం ద్వారా కౌన్సిల్ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1 గంట వరకు ప్రజల నుండి నేరుగా అర్జీలు, ఫిర్యాదులు తీసుకుంటామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.



## డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాలను పరిశీలించిన కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని

గుంటూరు క్రైమ్,డిసెంబర్ 29,(ప్రభవార్త) : ఎస్సీ ,ఎస్టీ వర్గాలు పేదరికం నుంచి బయటకు రావాలంటే చదువు ఒక్కటే మార్గం, చాలామందికి తమ ఇంటి పరిసర వాతావరణం చదువుకోవడానికి అనుగుణంగా ఉండకపోవచ్చు అలాంటి విద్యార్థులకు ఉపయోగపడేలా ఇలాంటి లైబ్రరీలు గురుకులాల్లా ఉపయోగపడతాయి..,విద్యార్థులకు ఇలాంటి భవనాలు ఉపయోగపడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు



ఆప్పట్లోనే రూ.5-6కోట్లు నిధులు కేటాయించారు.అయితేగడిచిన 5ఏళ్లలో వైసిపి ప్రభుత్వం కనీసం డోర్లు కూడా పూర్తి చేయని స్థితిలో అభివృద్ధిని గాలికి వదిలేసింది.తిరిగి అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాలు అందు బాటులోనికి తీసుకురావాలని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్‌బాబు తో కలసి భవన నిర్మాణ పరిశీలనలకు వచ్చాం,పేదవారు చదువుకోవడానికి వీలుగా ఉండేలా సౌకర్యాలతో కూడిన ఈ భవనాలు తీసుకురావడమే కూటమి ప్రభుత్వ లక్ష్యాలు .. స్థానిక డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ భవనాలు పరిశీలనానంతరం గ్రామీణాభివృద్ధి,కమ్యూనికేషన్ శాఖల కేంద్ర సహాయమంత్రి డాక్టర్ పెమ్మసాని గుంటూరుకలెక్టర్ నాగలక్ష్మితో ఫోన్ లో మాట్లాడారు.ఎస్సీ,ఎస్టీ,విద్యార్థులకు ఉపయోగపడేలా అంబేద్కర్ భవనాన్ని వెంటనే పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు.సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో కలిసి భవనాన్ని పరిశీలించాలని ఆయన కోరారు.తాత్కాలికంగా విద్యార్థులకు అవసరమైన కుర్చీలు,బల్లలు తదితర ఫర్నిచర్ ఏర్పాట్లతో లైబ్రరీని సిద్ధంచేయాలని చెప్పారు.అదేవిధంగా భవన నిర్మాణానికి సాంఘిక,సంక్షేమ శాఖ ద్వారా పూర్తి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు.


## క్రీడలను, క్రీడాకారులను ప్రోత్సహించండి : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 29 (ప్రభవార్త) : లడక్‌లో 2025లో జరగబోయే 42 కె మారథాన్ రన్నింగ్ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఛాంపియన్‌షిప్‌లో అర్హత పొందిన షేక్.అబ్దుల్లాకు ఆదివారం ఎమ్మెల్యే నసీర్ ఆర్థిక సహాయాన్ని స్థానిక పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలన్నారు. ఒక సామాన్య కుటుంబానికి చెందిన అబ్దుల్లా మారథాన్ రన్నింగ్‌లో జిల్లా స్థాయిలో 8 స్వర్ణ పతకాలు, రాష్ట్రస్థాయిలో 4 పతకాలు, జాతీయస్థాయిలో 8 పతకాలు సాధించాడన్నారు. 2025 సంవత్సరంలో లాడక్ లో జరగబోయే గిన్నిస్ వరల్డ్ రికార్డ్ మారథాన్ రన్నింగ్‌లో ఆడేందుకు తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందించి ప్రోత్సహించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు క్రీడలను మరింత ప్రోత్సహించేందుకు ఆహ్లాదకరమైన క్రీడా ప్రాంగణాలు, గవర్నమెంట్ ఉద్యోగాలలో రిజర్వేషన్ కల్పించి మరింత ప్రోత్సహిస్తున్నారని ఎమ్మెల్యే నసీర్ తెలియజేశారు.



## ది సిటీ ఎన్జీఓ అసోసియేషన్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక

మంగళగిరి,డిసెంబర్ 29,(ప్రభవార్త) : ది సిటీ ఎన్జీఓ అసోసియేషన్ డివిజన్ నూతన కార్యవర్గం ఎన్నిక ఆదివారం మంగళగిరిలోని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో జరిగింది.రాష్ట్ర అధ్యక్షులు భవానీ వెంకటేష్‌బాబు ఉత్తర్వుల మేరకు ది సిటీ ఎన్జీఓ అసోసియేషన్ గుంటూరు డివిజన్ ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. ఎన్జీఓ అసోసియేషన్ డివిజన్ అధ్యక్షులుగా



ఎం.నాగరాజు,సహాధ్యక్షునిగా డి.ప్రకాశరావు,ఉపాధ్యక్షులు బి.రాధిక,ఎస్.సాజిద్‌అలీ,కార్యదర్శిగా కె.సుబ్రహ్మణ్యం,కార్యాలయ కార్యదర్శిగా డి.రామకృష్ణయ్య,సహాయ కార్యదర్శులుగా టి.బాపూజీ, బి.ఏడుకొండలు,కోశాధికారిగా పి.శ్రీనివాసరావును ఎన్నుకున్నారు.ఈ ఎన్నిక ప్రక్రియకు ఎన్నికల అధికారిగా కెఆర్ఎస్ గణేష్,సహాయ ఎన్నికల అధికారిగా అడపా రవి,పరిశీలకులుగా ఆర్.విరాట్ కుమార్‌లు వ్యవహరించారు.అనంతరం ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి కెఆర్ఎస్ గణేష్ ప్రమాణస్వీకారం చేయించారు.

## సీనియర్ సిటిజన్స్ సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకండి

### -డిఎస్పీ బి.జనార్ధనరావు

తెనాలి, డిసెంబర్ 29 (ప్రభవార్త) : సీనియర్ సిటిజన్స్ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సైబర్ నేరగాళ్ళ ఉచ్చులో పడకుండా ఆ నేరాల నియంత్రణపై అవగాహన పెంచుకోవాలని తెనాలి డిఎస్పీ బండి జనార్దనరావు పేర్కొన్నారు. స్థానిక కవిరాజ పార్కులోని సీనియర్ సిటిజన్స్ సమావేశపు హాలులో ఆదివారం సాయంత్రం నిర్వహించిన సీనియర్ సిటిజన్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని సైబర్ నేరాలు అవగాహన అనే అంశంపై సదస్సు ఉపన్యాసం చేశారు. తరచూ మోసపోతున్న బాధితుల గురించి వివరించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మువ్వ సత్యనారాయణ మాట్లాడుతూ 2024సంవత్సరంలో సంస్థ ద్వారా నిర్వహించిన కార్యక్రమాలను వివరించారు. తెలుగు జాతీయ మృతి చెందిన మాజీ ప్రధాని మన్మోహన్ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళులర్పించారు. ఈ నెలలు జన్మదినోత్సవ జరుపుకున్న సీనియర్ సిటిజన్స్‌కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టూ టౌన్ సిఐ ఆర్.నాయక్, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ కార్యవర్గం, పలువురు సభ్యులు పాల్గొన్నారు. తరచూ బోసు చేసుకుంటున్న సైబర్ నేరాలు, తద్వారా మోసపోతున్న



## వైభవంగా ధనుర్మాస మహోత్సవాలు

మంగళగిరి,డిసెంబర్ 29,(ప్రభవార్త) : మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలోని బాపూజీ



విద్యాలయంలో త్రిదండి శ్రీచిన్నజీయర్ స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా ధనుర్మాస వ్రత మహోత్సవాలు ఆదివారం నాటికి 14వ రోజుకి చేరుకున్నాయి.ప్రత్యేకించి చిన్న జీయర్‌స్వామి భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. విజయనగరం, విజయ వాడ, గుంటూరు ప్రాంతాలకు చెందిన భక్తులు కోలాహలంగా గోదాదేవికి దీక్షాపరులు 500మందితో భక్తులు సారె సమర్పించారు.ఈ సందర్భంగా భజనలతో కూచిపూడి నృత్యాలను ప్రదర్శించారు.భక్తులకు చిన్నజీయర్‌స్వామి ప్రసాదాలను అందజేశారు.బాపూజీ విద్యాలయమంతా జైశ్రీరామ్,జైశ్రీరామ్ నినాదాలతో ప్రతిధ్వనించింది.ఈ ధనుర్మాస వ్రత మహోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు బాపూజీ విద్యాలయం అధినేత యార్లగడ్డ తులసీరామ్ యాదవ్ పర్యవేక్షిస్తున్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి 15వ వార్షికోత్సవ వేడుకలు

పెదకాకాని,డిసెంబర్29,(ప్రభవార్త): మండల కేంద్రమైన పెదకాకానిలోని గల వెంగళరావు నగర్‌లోని శ్రీఅభయాంజనేయస్వామి వారి 15వ



వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమాలకు స్థానిక నాయిబ్రహ్మణ సంఘ ఆధ్వర్యంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్రనాయి బ్రాహ్మణ సంఘ చైర్మన్ రుద్రకోటి సదాశివం,ఆలయ వ్యవస్థాపకులు రావిపూడి నాగరాజు పాల్గొన్నారు.ఆలయ ప్రధాన పూజరి వి.రంగా చార్యులు ఆధ్వర్యంలో ఉదయం 6గంటల నుంచి మంగళతోరణములతో,స్వామివారికి పంచ అమృతములతో,సుగంధద్రవ్యములతో అభిషేకాలు నిర్వహించారు.పొన్నూరు నియోజకవర్గంలో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ గెలిస్తే పట్టేళ్ళపూజలు చేస్తామని మొక్కుకోవడంతో స్థానిక తెలుగుదేశం పార్టీనాయకులు శ్రీఅభయాంజనేయ స్వామి వారికి పుష్పలంకరణలతో సహస్రనామ పట్టెళ్ళార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు.స్వామి వారి పూజా కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.అనంతరం విచ్చేసిన భక్తులందరికి అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈకార్యక్రమంలో సాధారణకారకమిటి అధ్యక్షులు నాదెళ్ళ వెంకటేశ్వరరావు,మండల సంఘ ఇన్చార్జ్ కాకాని సుబ్బారావు,జిల్లానాయకులు మున్నంగిబాజీ, మక్కెనరాజు, జిల్లాప్రధానకార్యదర్శి కొమ్మూరి మల్లికార్జునరావు, మండలనాయకులు ఎర్మూరి సదాశివరావు,పల్లికోన కోటేశ్వరరావు తదితరులు

## పవిత్ర ధనుర్మాసంలో త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

తాడేపల్లి, డిసెంబర్ 29,(ప్రభవార్త) : ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ,అనుబంధ ఆధ్యాత్మిక గ్రంధాలను ఆదివారం మండల పరిధిలోని ఉండవల్లి గ్రామంలో త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంధాల ప్రచారం జరిగింది.మార్గ శిర మాసం లో శిరము అనగా తల అని మార్గం అనగా దారి అని,తల లోనికి దారితెలిపే విధానం ఉందని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి...దీపావళి పండుగ అర్థం ప్రకారం గురువు జ్ఞానాన్ని పొందిన శిష్యుడు కార్తిక మాసం లో దీపపు వెలుగులో అనగా యోగమార్గంలో ప్రయాణించిన శిష్యుడు ఇక్కడ మార్గశిర మాసంలో తల్లోని ఆత్మ వద్దకు చేరుటకు సులభంగా దారి ఏర్పడుతుందనేందుకు గుర్తుగా ఉంది...కాబట్టి మార్గశిర మాసంలో ఎంతో భక్తి ప్రపత్తులతో ఉండాలి ,దైవ భక్తితో గ్రంధపఠనంతో జ్ఞానంలో ఉండాలని ప్రబోధించారు. మార్గంలో ప్రయాణించి జీవుడు తాను కూర్చు మానవ్వడం ధనుర్మాసంలో గురువును శరణువేడి తాను కూర్చుండా మిగిలిపోతే ఉత్తరాయణం లో మోక్షానికి చేరుతాడు.కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సమితి,ఇందూ జ్ఞానవేదిక గుంటూరు కమిటీ అధ్యక్షులు,సభ్యులు రౌతు శ్రీనివాసరావు టివి.కృష్ణారావు,శివలింగం నాయక్,హరిబాబు,సుబ్బారావు,గోపి,అన్నపూర్ణ,షేక్ దిల్‌సాలు పాల్గొన్నారు.

## ఆతుకూరి నాగేశ్వరరావుకు శుభాకాంక్షలు తెలిపిన పలువురు

సత్తెనపల్లి, డిసెంబర్ 29 (ప్రభవార్త) : ఉమ్మడి గుంటూరు జిల్లా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు, సత్తెనపల్లి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పల్నాడు జిల్లా బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆతుకూరి నాగేశ్వరరావును గుంటూరులో ఆదివారం జరిగిన ఎన్నికల్లో ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట,డిసెంబర్29,ప్రభాతవార్త:** ప్రజల సంతోషమే తన సంతోషంగా భావించి పనిచేసే ముఖ్యమంత్రి దొరకడం ప్రజల అదృష్టమని మాజీ మంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఆదివారం ప్రత్తిపాటి నివాసంలో పలువురు లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ



చేశారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ప్రజల గురించి, అనారోగ్య సమస్యలతో బాధపడేవారు ఎవరూ దిగులు పడాల్సిన పనిలేదని, గత ప్రభుత్వంలో మాదిరిగా ఎవరూ ప్రాణాలు కాపాడుకోవడం కోసం ఆస్తులు అమ్ముకోవడం, అప్పులు చేయడం వంటివి కూటమి ప్రభుత్వంలో ఉండవని ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని అన్నారు. ప్రజల వ్యక్తిగత సమస్యలతో పాటు పాలనాపరమైన సమస్యల పరిష్కారానికి చంద్రబాబు ప్రభుత్వం త్వరలోనే కొత్త పరిష్కారవేదిక ఏర్పాటు చేయనుందని తెలిపారు. అందరి చేతిలో ఉంటే మొబైల్‌లోని వాట్సాఫ్ ఫీచర్ ద్వారానే ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకునేలా వివిధ శాఖలను అనుసంధానిస్తూ, ప్రభుత్వం త్వరలోనే నూతన విధానాన్ని అమల్లోకి తీసుకురానున్నదని తెలిపారు. సాంకేతికను, పాలనాపరమైన అంశాలకు జోడించడం ద్వారా ఇటు ప్రజలకు మేలు జరగటంతోపాటు, అటు రాష్ట్రాభివృద్ధి కూడా పరుగులు పెడుతుందన్నారు. 21 మంది లబ్దిదారులకు రూ 23.25 లక్షల విలువైన చెక్కులను ఈ సందర్భంగా ప్రత్తిపాటి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తోట రాజారమేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, బండారుపల్లి సత్యనారాయణ, జవ్వాజి మదన్‌మోహన్, మద్దుమాల రవి, జాలాది సుబ్బారావు, మురకొండ మల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**అమృతలూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త:** వేమూరు నియోజకవర్గంలోని అమృతలూరు మండలానికి చెందిన ఇద్దరికి, చుండూరు మండలానికి చెందిన ఒకరికి ప్రైవేట్ వైద్యశాలలో వైద్య ఖర్చులకు అయిన మొత్తం రూ.1,66,171ల ముఖ్య మంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను మాజీ మంత్రి, ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు ఆదివారం బాధితులకు అందజేశారు.



అమృతలూరు గ్రామానికి చెందిన ఇంకొల్లు వరలక్ష్మికి రూ.64,634లు, మండలంలోని ప్యాపర్రు గ్రామానికి చెందిన వన్నా భూవతిరావుకు, రూ.86,537లు, చుండూరు మండలం పెనుగుదురుపాడు గ్రామానికి చెందిన మంచాల వెంకటరావుకు రూ.15,000ల చెక్కులను ఎమ్మెల్యే ఆనందబాబు అందజేశారు. అనారోగ్యం సమస్యలతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చికిత్స కోసం అయిన బిల్లులను ఎమ్మెల్యే ఆనందబాబు ద్వారా సిఎం రిలీఫ్ ఫండ్ కార్యాలయానికి పంపించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరై వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే వారికి అందజేశారు.

## ఉపాధ్యాయులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాలు

**వినుకొండ,డిసెంబర్29,ప్రభాతవార్త:** కె.వి.ఆర్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ గుంటూరు, యూటిఎఫ్ వినుకొండ ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రతిభా పురస్కారాలను పట్టణంలోని జాషువా కళాప్రాంగణం నందు ఆదివారం ఘనంగా జరిగింది. యూటిఎఫ్ జిల్లా కోశాధికారి యం. రవిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు పాల్గొని



పురస్కార గ్రహీతలను సత్కరించి అభినందించారు.

**ఈపూరు :** ఈపూరు మోడల్ స్కూల్ సోషల్ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న మోహన్‌బాబును ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా ఘనంగా సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో ఎంఈవోలు, యూటిఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## న్యూటన్స్‌లో సాఫ్ట్‌వేర్ రంగంపై విద్యార్థులకు అవగాహన

మాచర్ల, డిసెంబరు 29 ప్రభాతవార్త: మాచర్ల మండలం కొప్పునూరు సమీపంలోని న్యూటన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ కాలేజ్‌లో పలుకళాశాలల విద్యార్థులకు సాఫ్ట్‌వేర్ రంగంపై



అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హైదరాబాద్ ఇన్ఫినిటీ మెగా టెక్నాలజీస్ సీఈఓలు సుభాన్, రుక్సానాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఈఓలు మాట్లాడుతూ బీటెక్, డిగ్రీ తర్వాత సాఫ్ట్‌వేర్ రంగంలోకి ఏ విధంగా రావాలి, ఏయే కోర్సులు తీసుకుంటే భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు ఉంటాయో వివరించారు. తమ ఇన్‌స్టిట్యూట్ ద్వారా సాఫ్ట్‌వేర్ కోర్సులు నేర్పించడం తోపాటు మూడు నెలలు ఇంటర్న్‌షిప్ చేయించి ప్లేస్‌మెంట్స్ కూడా ఇప్పిస్తున్నామన్నారు. సాఫ్ట్‌వేర్ వైపు ఉన్న ఆసక్తితో చాలామంది మోసపోతున్నారని, ఈ విషయంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సాఫ్ట్‌వేర్ రంగంలో ఉపాధి అవకాశాల కొరకు, సందేహ నివృత్తి కొరకు 7382427742, 8520099255 నంబర్లలో సంప్రదించవచ్చన్నారు. అవగాహనా కార్యక్రమంలో న్యూటన్స్ కళాశాల విద్యార్థులతోపాటు మాచర్ల ఎస్వీఆర్, వికాస్ డిగ్రీ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్ చందు రాథోడ్, హెచ్ఆర్ మేనేజర్లు కీర్తి, ప్రియాంక, శివనాయక్, న్యూటన్స్ కళాశాల ఛైర్మన్ జున్నా శ్రీనివాసరెడ్డి, కళాశాలల ప్రిన్సిపల్స్, ఏఓలు పాల్గొన్నారు.

## భగళాముఖి ఆలయానికి విచ్చేసిన సుప్రీం కోర్టు పూర్వ న్యాయాధిపతి

**పిట్టలవానిపాలెం,డిసెంబర్29(ప్రభాతవార్త:** బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం చందోలు గ్రామంలో గల శ్రీ భగళాముఖి అమ్మవారి ఆలయానికి భారత ప్రభుత్వ సుప్రీం కోర్టు పూర్వ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్



వి రమణ కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.వీరిని బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు.తొలుతగా వారికి ఆలయ సాంప్రదాయం ప్రకారం మంగళ వాయిద్యాలు వేదమంత్రాలుతో వేద పండితులు ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తర్వాత అమ్మవారి హోమ కార్యక్రమాలలో పాల్గొని పూర్ణా హుతి స్వయంగా సమర్పణ చేశారు.వేద పండితుల చేత వేద ఆశీర్వచనం జరిపించి పుష్ప కిరీటంతో సత్కరించి దేవాదాయ శాఖ డిప్యూటీ కమీషనర్ ప్రత్యేక అధికారి కెబి శ్రీనివాస రావు, ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు సంయుక్తంగా అమ్మవారి జ్ఞాపికను దుశ్శాలువాను అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ,పిట్టలవానిపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అఫ్జల్,గ్రామ పార్టీ అధ్యక్షులు రజాక్,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నియాజీ పాల్గొన్నారని ఆలయాధికారి కే నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలియజేశారు.

## డిఎస్పీ ఆధ్వర్యంలో వార్షిక తనిఖీలు

**వినుకొండ,డిసెంబర్29,ప్రభాతవార్త:** వినుకొండ పట్టణ పోలీస్‌స్టేషన్ నందు నర్సరావుపేట డిఎస్పీ నాగేశ్వరరావు వార్షికతనిఖీలు శనివారం నిర్వహించారు. రికార్డులు పరిశీలించి కేసు వివరాలు తెలుసుకున్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మీతో-మేము కార్యక్రమంలో భాగంగా స్టేషన్ ఆవరణ-పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు. సీఐ శోభన్‌బాబు, ఎస్ఐ స్వర్ణలత, సమీర్‌భాష, సత్యానారాయణ సిబ్బంది పాల్గొన్నారు.



## యూటిఎఫ్ ఆధ్వర్యంలో స్వర్ణోత్సవం

**వినుకొండ,డిసెంబర్29,ప్రభాతవార్త:** కాకినాడ నందు జనవరి నెలలో జరగబోతున్న యూటిఎఫ్ స్వర్ణోత్సవ మహాసభల ప్రచార జాత కార్యక్రమం ఆదివారం వినుకొండలో జరిగింది. విఠంరాజుపల్లి వద్ద ఎమ్మెల్సీ లక్ష్మణరావు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రాంతీయ కార్యాలయం నందు విశ్రాంత ఉపాధ్యాయులు అప్పరాజు నాగేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా, ప్రాంతీయ నాయకులు పాల్గొన్నారు.



## త్రిపురాపురం డిసి ఛైర్మన్ గంగినేని రాఘవకు ఘన సన్మానం

**వినుకొండ,డిసెంబర్29,ప్రభాతవార్త:** త్రిపురాపురం డిసి ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన గంగినేని ఫౌండేషన్ ఛైర్మన్ గంగినేని రాఘవను ఎస్టీయూ నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి యు. చంద్రజిత్ యాదవ్, ఏరియా కార్యదర్శి వి. ఆంజనేయులు తదితరులు కలసి పూలమాలలు, శాలువాలతో ఘనంగా



సత్కరించి సన్మానించి అభినందనలు తెలియజేశారు. మరెన్నో ఉన్నత పదవులు రాఘవ అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు రాజారమేష్, కె. శేఖర్, యాసిన్, శ్రీనివాసరావు, బాలకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఎంకె స్టేడియంలో ఉచిత కంటి మెగా వైద్యశిబిరం

మంగళగిరి,డిసెంబర్ 29,ప్రభాతవార్త : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని ఎంఎంకే సే ్టడియంలో మందడం హాసిని మల్టీ స్పెషాలిటీ



కంటి హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య,తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు రావూరి రమేష్ బాబు,మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షులు గాజులు శ్రీనివాసరావు హాజరయ్యారు. వైద్య శిబిరాన్ని మాజీ జెడ్పిటీసీ సభ్యురాలు ఆకుల జయసత్య ప్రారంభించారు.తాడేపల్లి రోటరీ క్లబ్ అధ్యక్షులు రావూరి రమేష్‌బాబు రోగులకు మందులు పంపిణీ చేశారు.శిబిరంలో హాస్పటల్ నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ రహీమ్ భాషా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అనంతరం ముఖ్యఅతిథి జయసత్య మాట్లాడుతూ సర్వేంద్రియానాం నయనం ప్రధానమన్నారని అలాంటి నేత్ర వైద్యాన్ని మందడం హాసిని మల్టి స్పెషాలిటి కంటి హాస్పటల్‌లో పేదలకు ఉచితంగా కంటి పరీక్షలుచేసి మందులు,కళ్ళజోళ్ళు పంపిణీ చేయడంతోపాటు అవసరమైన వారికి కంటి పొరలు,కంటి శుక్లాల ఆపరేషన్ ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా చేయించడం అభినందనీయ మన్నారు. స్టేడియంలో శిబిరం ఏర్పాటుకు స్టే ్టడియం ప్రతినిధులు అవకాశం కల్పించడం హర్షనీయ మన్నారు.కార్యక్రమంలో స్టేడియం ఇన్‌చార్జి కొత్తపల్లి శ్రీనివాసరావు,జనసేన పార్టీ ఎంటిఎంసి కార్యదర్శి తిరుమలశెట్టి మురళీకృష్ణ, స్టేడియం ప్రతినిధులు మాచర్ల శ్రీనివాసరావు, ఉడతా శ్రీనివాసరావు,కొల్లి పూర్ణ,సైదా నాయక్, నాగేశ్వరరావు,బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతమ్మ చిరస్మరణీయురాలు

**బాపట్ల,డిసెంబరు29,ప్రభాతవార్త :** బాపట్ల ప్రాంతంలో స్త్రీవిద్యా వ్యాప్తికి విశేషంగా కృషిచేసిన విదుషీమణి వెలగపూడి సరస్వతమ్మ అని ఫోరంఫర్‌బెటర్‌బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. సరస్వతమ్మ 133వ జయంతి సందర్భంగా ఆదివారం ఫోరంఫర్‌బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఎస్ఎంజి జూనియర్ కళాశాల వద్ద ఉన్న అమె విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతమ్మ అభివృద్ధి చేసిన విద్యాసంస్థ ద్వారా వేలాదిమంది మహిళలు విద్యావంతుల య్యారన్నారు. వందేళ్ళక్రితం వారు ప్రారంభించిన యువతీ విద్యానిలయం నేడు మహిళా డిగ్రీ కళాశాలగా దినదిన ప్రవర్ధమానంగా ఎదిగిందన్నారు. 1945లో బాలికల ఉన్నత పాఠశాలగా, 1972లో జూనియర్ కళాశాలగా, 2014లో మహిళా డిగ్రీ కళాశాలగా అభివృద్ధి చెందిందన్నారు. ఈ విద్యాసంస్థ కోసం వెలగపూడి సరస్వతమ్మ దంపతులు పట్టణం నడిబొడ్డున అర ఎకరం స్థలం, భవనాలను దానం చేశారన్నారు. వారి దాతృత్వం, త్యాగనిరతి నిరూపమానమైన దన్నారు. వారి



రుణం ఈప్రాంత ప్రజలు ఎప్పటికి తీర్చుకోలేరన్నారు. పాశ్చాత్య దేశాల్లో కూడా స్త్రీ విద్య ఇంకా వూపందుకునే రోజుల్లోనే బాపట్లలో ఒక యువతి విద్యా నిలయం నెలకొల్పారన్నారు. ఈ విద్యాసంస్థలో చదువుకొన్న వారందరు ఈమెను ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎమ్‌జి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు కె.శివపార్వతి, జి.గాయిత్రి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు మనోనిబ్బరంగా ఉండాలి

### -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు


**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** దివ్యాంగులు తమ హక్కుల సాధనకు మనోనిబ్బరంగా ముందుకు సాగాలని మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు కోరారు. స్థానిక వివేకా ఫాస్టర్ స్కూల్‌లో బండారుపల్లి శ్రీనివాసరావు తన తల్లి శివకుమారి జ్ఞాపకార్థం 200మంది వికలాంగులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ కమిషనర్ రమేష్‌బాబు మాట్లాడుతూ వికలాంగులకు సేవ చేయాలనే దృక్పథాన్ని ప్రతి ఒక్కరూ అలవరచుకోవాలన్నారు. సేవకు ప్రతిరూపమైన మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు మాజీ ఛైర్మన్ మాదల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ టిడిపి ప్రభుత్వం విలాంగుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు వారి అర్హతను బట్టి రూ.6వేలు, రూ.10వేలు, రూ.15వేలు అందిస్తుందన్నారు. దాత బండారుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ సేవ ద్వారానే మనస్సుకు ప్రశాంతత లభిసు ందన్న ఉద్దేశంతోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రోటరీక్లబ్ అధ్యక్షుడిగా పనిచేసిన తాను అనేక



సేవా కార ్యక్రమాలు నిర్వహించానన్నారు, రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికా బద్దంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఆపదలో ఉన్నవారిని, అవసరార్థులను ఆదుకోవడం మానవ ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు డాక్టర్ జె.రవి రాకేష్ దేవ్, వివేకా ఫాస్టర్ స్కూల్ డైరెక్టర్ ఉప్పల సుకుమార్‌బాబు, కొల్లి మాధవి,బోడపాటి రామారావు, నారాయణం మేఘనాథ్, పాములపాటి రవీంద్రనాథ్, కోగంటి రామకృష్ణ, బాలకృష్ణ మగ్బుల్‌బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న మాజీ సీజేఐ వెంకటరమణ

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి నూతలపాటి వెంకటరమణ దంపతులు ఆదివారం పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వరస్వామి



దేవాలయంలో కొలువైవున్న శ్రీ వీరాంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయం అర్చకస్వాములు వెంకటరమణ దంపతులకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. తొలుత మహద్వారం వద్ద బాపట్ల సీనియర్ సివిల్ జడ్జి గుర్రం వాణి, దేవాలయం కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్, తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, అర్బన్ సిఐ కేశన రవికిరణ్, పలువురు టిడిపి నాయకులు బొకేలతో, పూలమాలలతో, దుశ్శాలువాలతో ఘనంగా స్వాగతం పలికారు. అర్చకస్వాములు నూతలపాటి వెంకటరమణకు పరివట్టం కట్టి దేవాలయంలోకి వేద మంత్రాల నడుమ తోడ్కొని వెళ్ళారు. దేవాలయంలో అర్చకస్వాములు ప్రత్యేకపూజలు నిర్వహించారు. నూతలపాటి వెంకటరమణ రాకతో దేవాలయం ప్రాంగణం అంతా అభిమానులతో నిండిపోయింది. అష్టోత్తరము, సహస్రనామార్చన ఇతర పూజాధి కార్యక్రమాలు నిర్వహించారు. పూజానంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. జస్టిస్ వెంకటరమణ దంపతులకు కార్యనిర్వహణాధికారి గద్దె వెంకట అమర్నాథ్ స్వామివారి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, పఠాన్ అహమ్మద్‌ఖాన్, షేక్ బాజిసాహెబ్, చీమకుర్తి నాగభూషణరావు (అచ్చియ్య), దుర్గయ్య, సాయి, అర్బన్‌సిఐ రవికిరణ్ నేతృత్వంలో ఎస్సైలు వాగల శ్రీహరి, రాజ్‌కుమార్, ఎఎస్సై షేక్ మహబూబ్ సుబాని, సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## గిరిజన మహిళలకు,వృద్ధులకు దుస్తులు పంపిణీ

**కర్లపాలెం, డిసెంబర్29ప్రభాతవార్త:** ఆశించకుండా చేసేదే నిజమైన సేవ అని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇనకొల్లు పోలీసురావు అన్నారు.ఆదివారం కరుణ జీవన్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో నిరుపేద గిరిజనులకు దుస్తులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనపర్తి రాజారావు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు.పిల్లల్ని చక్కగా చదివించాలని



కోరారు.ఈసందర్భంగా 20గిరిజన కుటుంబాలకు చీరలు,దుప్పట్లు పంపిణీ చేశారు.చిన్నారులకు రొట్టెలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కనపర్తి రాజారావు,ఐ జీవన్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ధనుర్మాస పూజలు

**కర్లపాలెం,డిసెంబర్29ప్రభాతవార్త:** కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ జనార్ధన స్వామి దేవాలయంలో ఆదివారం ధనుర్మాస పూజలు ఘనంగా నిర్వహిస్తున్నారు.స్థాపన నిత్యపూజ, ఆండాళ్ తయారీ గోష్టి వారిచే విష్ణు సహస్రనామ,పారాయణం, తిరుప్పావై, హనుమాన్ చాలీసా పారాయణం చేశారు.



భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంను బృందావనం శ్రీనుబాబు పర్యవేక్షించారు.

## ఘనంగా సిపిఐ పార్టీ శతజయంతి దినోత్సవం

**కర్లపాలెం,డిసెంబర్29ప్రభాతవార్త:** సిపిఐ పార్టీ శత జయంతి సందర్భంగా కర్లపాలెం ఐల్యాండ్ సెంటర్‌లో పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కార్యదర్శి తన్నీరు శింగరకొండ జెండాను, ఆవిష్కరణ చేసి నినాదాలు చేశారు. ప్రజల పక్షాన నిత్యం పోరాడుతామని



ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జెల్ది భాగ్యశ్రీధర్,ఏఐటియూసి నాయకులు నన్నమూడి శ్రీనివాసరావు,సిపిఐ పార్టీ మండల కార్యదర్శి షేక్ షబ్బీర్ పాల్గొన్నారు.

## జనవరి 5న చర్చా వేదిక

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** ప్రైవేట్ లెక్చరర్స్, టీచర్స్, కాంట్రాక్టు లెక్చరర్స్, ఔట్సోర్సింగ్ లెక్చరర్స్, గెస్ట్ లెక్చరర్స్, పార్టుటైం లెక్చరర్స్ సమస్యల పరిష్కారాలపై జనవరి ఐదవ తేదీన చర్చా వేదిక నిర్వహిస్తున్నట్లు లగడపాటి వేణుగోపాల్ తెలిపారు. గుంటూరు అరండల్‌పేటలోని విశ్వబ్రాహ్మణ సమాజము కార్యాలయంలో సాయంత్రం 5గంటలకు ఈ చర్చా వేదిక కార్యక్రమం జరుగుతుందన్నారు. తాను కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అన్ని అన్ని నియోజకవర్గాలలో పర్యటించి నిరుద్యోగులు, పట్టభద్రులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకోవడం జరిగిందన్నారు. తాను పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నందున సమస్యల పరిష్కారానికి ఈ చర్చా వేదికను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. తాను ఎమ్మెల్సీగా ఎన్నికైన తర్వాత నిరుద్యోగులు, పట్టభద్రులు, యువత సాధక బాధలపై శాసనమండలిలో తన గళాన్ని వినిపించి న్యాయం చేసేవిధంగా కృషి చేస్తానన్నారు. ఐదవ తేదీన జరిగే చర్చావేదిక ఆత్మీయ సమావేశంలో పట్టభద్రులందరూ తప్పనిసరిగా హాజరుకావాలని సమస్యలపై చర్చించి మెరుగైన సమాజం కోసం పాటుపడదామని లగడపాటి వేణుగోపాల్ కోరారు.

## సెలక్షనా..ఎలక్షనా.!

### -అంజుమన్ కమిటి అధ్యక్ష పదవిపై ఆశావహులు

### -త్వరలో తీరనున్న అంజుమన్ కమిటి పదవీకాలం


**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** ముస్లీంల అభ్యున్నతికి....పేద ముస్లీంల ఆర్థికాభివృద్ధికి పేద ముస్లీంలకు చేయూతనందించేందుకు ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు అంజుమన్ కమిటి ఏర్పాటైంది. కమిటి ఏర్పాటైన నాటి నుంచి సుదీర్ఘకాలం ఏకగ్రీవంగా స్వర్గీయ షేక్ యాసిన్ సేవలు అందించారు. యాసిన్ హయాంలో ముస్లీంలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు తనదైన శైలిలో నిర్వహించారు. యాసిన్ మరణానంతరం అంజుమన్ కమిటీ ఏర్పాటుకు ఎన్నిక అనివార్యమైంది. అంజుమన్ కమిటి అధ్యక్ష, కార్యదర్శి ఇతర పదవులకు పెద్ద ఎత్తున పోటీ ఉండడంతో ఎన్నికలు నిర్వహించాల్సి వచ్చింది. దీంతో ముస్లీంలలో ఉన్న పలువురు విద్యావంతులకు ఎన్నికల నిర్వహణ బాధ్యతను అప్పగించారు. ఎన్నికల కమిటీగా ఏర్పాటైనవారు అంజుమన్ కమిటీలో సభ్యత్వాలను చేర్పించి, ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయడం, ఆ తర్వాత నామినేషన్ల స్వీకరణ తదితర అంశాలన్నీ చకచకా జరిగాయి. అంజుమన్ కమిటి ఎన్నికలు కూడా అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలను తలపించేలా జరిగాయి. అంజుమన్ కమిటి అధ్యక్ష పదవికి పలువురు పోటీ పడ్డారు. ఈ పోటీలో షేక్ మహమ్మద్(మాము) అత్యధిక మెజార్టీతో గెలుపొందారు. ఈయన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ సానుభూతి పరుడుగా ఉన్నారు. ప్రస్తుతం అంజుమన్ కమిటి పదవీకాలం ఫిబ్రవరితో ముగియనుంది. ఇటీవల ముస్లీం పెద్దలు అంజుమన్ కమిటికి సంబంధించి సమావేశం కూడా అయినట్లు తెలుస్తుంది. నూతన కమిటి కోసం అధికారంలో వున్న టిడిపి ఇప్పటి నుండే పావులు కదుపుతోంది. అధ్యక్షపదవి రేసులో ఇప్పటికే పోటీ పడేందుకు ఆశావహులు సిద్ధపడుతున్నారు. టిడిపిలోనే పలువురు పోటీకి సై అంటుండడంతో, ఇటు వైకాపా నుంచి కూడా పలువురు పోటీకి సై అంటున్నట్లు తెలుస్తోంది. టిడిపికి సంబంధించినవారు అంజుమన్ కమిటిని ఏకగ్రీవంగా ఎన్నిక చేసేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికీ అంజుమన్ కమిటీ ఎన్నికలు కూడా ప్రతిష్టాత్మకంగానే జరిగే అవకాశాలున్నాయని పలువురు ముస్లీం సోదరులు చెప్తున్నారు. ఎన్నికలు అనివార్యమైతే మాత్రం గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని పోలీసులు కూడా పటిష్టమైన బందోబస్తు నిర్వహించి, ఎన్నికలు ప్రశాంతంగా ముగించేందుకు సిద్ధంగా ఉండాల్సి ఉంటుందని పలువురు ముస్లీం పెద్దలు చెప్తున్నారు.

## విద్యార్థులకు నైపుణ్య శిక్షణ

**గుంటూరు విద్య,డిసెంబర్ 29,ప్రభాతవార్త :** నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఇంటర్నేషనల్ (ఎన్ఎస్ ్డసీ ఇంటర్నేషనల్),భారతీయ ఎడ్‌టెక్ ఫిజిక్స్ వాలా (పిడబ్ల్యూ) సంయుక్తంగా భారత్ ఇన్నోవేషన్ గ్లోబల్ (బిగ్) సంస్థ ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని సంస్థ ప్రతినిధి తెలిపారు.ఇది భారతదేశాన్ని గ్లోబల్ ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చే దృక్పదాన్ని సాకారం చేసే దిశలో ఒక అడుగును సూచిస్తుందని వెల్లడించారు.శ్రామికశక్తి డిమాండ్‌తో విద్యను అనుసంధానం చేస్తూ విద్యావేత్తలు,ఉపాధికి మధ్య ఉన్న అంతరాన్ని సౌకర్యవంతమైన సాంకేతిక ఆధారిత అభ్యాస మార్గాల ద్వారా తగ్గించడంపై భారత్ ఇన్నోవేషన్ గ్లోబల్ సంస్థ దృష్టి సారిస్తుందని తెలిపారు.ప్రారంభదశలోనే పరిశ్రమకు సంబంధించిన కెరీర్‌లకు విద్యార్థులను సిద్ధం చేయాలనే లక్ష్యంతో,భారత్ ఇన్నోవేషన్ పాఠశాలల్లో 11,12తరగతుల నుంచి నైపుణ్య శిక్షణను లాంఛనప్రాయంగా ప్రారంభించి విభిన్న స్థాయి విద్యార్థులను లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు.

## స్వర్ణపురి కవులకు సన్మానం

**పొన్నూరు, డిసెంబర్ 29,ప్రభాతవార్త:** విజయవాడ కెబీఎన్ కళాశాల ప్రాంగణంలో జరుగుతున్న ఆరవ ప్రపంచ తెలుగు మహాసభలలో పొన్నూరుకు చెందిన ఆర్టీసి కండక్టర్ షేక్ రహీంసాహెబ్, మాజీ ఆర్టీసి కండక్టర్ సొపాటి ప్రభాకర్‌లకు సత్కారం నిర్వహించారు.రహీంసాహెబ్ తెలుగుని బతికించు అనే కవితాగానం చేయడం ద్వారా, సొపాటి ప్రభాకర్ తెలుగు భాష రక్షించండి అనే కవితా పఠనంతో వీరు ఇరవురికి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు జి.పూర్ణచంద్, డాక్టర్ మండలి బుద్ధప్రసాద్, యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, గుత్తికొండ సుబ్బారావు తదితరులున్నారు. సన్మానం పొందిన ఇరువురిని పొన్నూరు



పుర ప్రముఖులు, బంధువులు, ఆప్తులు ఘనంగా అభినందించారు.

## జాతీయ పికిల్‌బాల్ పోటీలకు గుంటూరు క్రీడాకారులు

గుంటూరు స్పోర్ట్స్,డిసెంబర్ 29,ప్రభాతవార్త : ఒరిస్సా రాష్ట్రంలోని భువనేశ్వర్‌లో జనవరి 3నుంచి 5వరకు జాతీయ పికిల్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీల్లో గుంటూరులోని వివివి హెల్త్ హబ్ నుంచి 7గురు క్రీడాకారులు పి.ఆనంద్‌కుమార్, కె.అరుణ్‌కుమార్,ఎం.భారత్ కుమార్,పి.సూర్యఆకాష్,చరణ్,కే.చరణ్ పాల్గొంటున్నట్లు వివివి హెల్త్‌హబ్ డైరెక్టర్ టి.అరుణ్‌కుమార్ తెలిపారు.జాతీయ పికిల్‌బాల్ పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులను ఏపి పికిల్‌బాల్ సంఘం కార్యదర్శి ఎన్.శ్రీధర్,టెన్నిస్ కోచ్ జివిఎస్ ప్రసాద్,న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబులు అభినందించారు.



# ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటికి వినతి

**చిలకలూరిపేట, డిసెంబర్29,ప్రభాతవార్త:** అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వీలైనంత త్వరగా నూతన పిఆర్సి కమిటిని వేసి మధ్యంతర భృతిని ప్రకటించేవిధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ నాయకులు ఆదివారం మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటిని కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వివి నాగేశ్వరరావు, పల్నాడు జిల్లా గౌరవ అధ్యక్షులు కొమ్మనబోయిన సుధాకర్, జిల్లా అధ్యక్షుడు గోసూరి సాంబశివరావు, కూరపాటి రాజు, షేక్ హనీఫ్‌వెలి, షేక్ రబ్బాని, షేక్ అబ్దుల్ ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన సంవత్సర వేడుకలు బహిరంగంగా నిర్వహించవద్దు : పల్నాడు ఎస్పీ

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :** నూతన సంవత్సర వేడుకలను బహిరంగ ప్రదేశాలలో నిర్వహించవద్దని, వేడుకలలో అశ్లీల నృత్యాలు సహించబోమని జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేలుడు పదార్థాలను వినియోగించవద్దన్నారు. లిక్కర్ సేవించడం, పేకాట ఆడటం నిషేధం అన్నారు. రాత్రి 10 గంటల తర్వాత మ్యూజిక్ సిస్టం ఆఫ్ చేయాలన్నారు. వాహనాలను వేగంగా నడపడం, సైలెన్సర్లను తీసివేయడం, హారన్లను మోగించడం, రాంగ్ రూట్‌లో డ్రైవ్ చేయడం, స్నేక్ డ్రైవింగ్ పూర్తిగా నిషేధం అన్నారు. అన్ని ప్రాంతాలలో పోలీస్ చెకపోస్ట్‌లు, చెకింగ్‌లు నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటు చేశామని ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు.



# ప్రజల చెంతకే ప్రభుత్వ పాలనను కూటమి ప్రభుత్వం అందిస్తుంది : ఎమ్మెల్యే డాక్టర్ అరవిందబాబు

**నరసరావుపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :** ప్రజల చెంతకే ప్రభుత్వ పాలనను తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు



అన్నారు. ఆదివారం మండలంలోని యల్లమంద గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షించి విలేకర్లతో పార్టీ నాయకులు కడియాల రమేష్‌తో కలిసి ఎమ్మెల్యే అరవింద్‌బాబు మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేస్తూ ప్రభుత్వంపై ప్రతి ఒక్కరికీ నమ్మకాన్ని, భరోసాను ఆరు నెలల పాలనలో అందించామన్నారు. పెంచిన పింఛన్లను ప్రతి నెల 1వతేదిన అందజేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా ప్రజల చెంతకు వెళ్లి ప్రభుత్వ అధికారుల సేవలను వారి ఇంటికి తీసుకెళ్తున్నారని తెలిపారు. పల్నాడు జిల్లాకు ముఖ్యమంత్రి రావడం ప్రజల అదృష్టమన్నారు. పెన్షన్ పంపిణీతో పాటు ప్రముఖ క్షేత్రమైన కోటప్పకొండలో సీఎం పర్యటిస్తారని తెలిపారు. త్రికోటేశ్వరస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర మాజీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కోటప్పకొండను చేసిన అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. కోటప్పకొండ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కొండపైకి రోప్ వే ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ముఖ్యమంత్రితో పాటు దేవాదాయధర్మాదాయశాఖ అధికారులు, పర్యాటకశాఖామంత్రి కార్యక్రమంలో పాల్గొంటారని తెలియజేశారు. పబ్లిక్, ప్రైవేట్ వ్యవస్థలు సంయుక్తంగా అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పల్నాడు జిల్లా ప్రజలకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు విజ్ఞప్తి చేశారు.

# డాక్టర్ కృష్ణకాంత్,డాక్టర్ జ్ఞానేశ్వరిలకు అరుదైన పురస్కారాలు

**నరసరావుపేట, డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :** పట్టణంలోని శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఛైర్మన్ డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్, డైరెక్టర్ డాక్టర్



గార్లపాటి జ్ఞానేశ్వరికి అరుదైన పురస్కారాలు లభించాయి. ఐకాన్స్ఆఫ్ హెల్త్‌కేర్ పురస్కారాలను ఆదివారం వారు అందుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వైద్యరంగంలో విశిష్ట సేవలు అందించినందుకుగాను ఈ పురస్కారాలకు ఎంపిక చేశారు. టైమ్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సుప్రీం కోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి ఎన్.వి.రమణ అవార్డులను డాక్టర్ కృష్ణకాంత్ – డాక్టర్ జ్ఞానేశ్వరిలకు అందజేశారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు, రాష్ట్ర బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు కపలవాయి విజయకుమారులు వైద్యులను అభినందించారు. పురస్కార గ్రహీతలు డాక్టర్ గార్లపాటి కృష్ణకాంత్ మాట్లాడుతూ దశాబ్దాలుగా తాము అందిస్తున్న వైద్యసేవలకు టైమ్స్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు ప్రతిష్ఠాత్మకమైన పురస్కారాలను అందించడం సంతోషంగా ఉందని తెలిపారు. తమకు సహకారం అందిస్తున్న పల్నాడు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# శ్యామలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, డిసెంబర్29,ప్రభాతవార్త:** 20 సూత్రాల అమలు కమిటి మాజీ ఛైర్మన్ సాయిబాబు మాతృమూర్తి శ్యామలమ్మ ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ఆదివారం నరసరావుపేట పట్టణంలోని వారి నివాసానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు.



# ప్రారంభమైన జాతీయస్థాయి ఫ్లోర్‌బాల్ పోటీలు

**రొంపిచర్ల, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** కెరిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఆదివారం 18వ నేషనల్ ఫ్లోర్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలు



ప్రారంభమయ్యాయి. పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు పోటీలను ప్రారంభించారు. టోర్నమెంట్‌కు 14 రాష్ట్రాల నుండి 300 మంది క్రీడాకారులు హాజరయ్యారని తెలిపారు. పోటీలలో క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడాస్ఫూర్తి నిజమైన విజయం అన్నారు. అంతర్జాతీయ స్థాయిలోనూ మంచి విజయాలను సాధించి భారతదేశం పేరును నిలబెట్టాలన్నారు. ప్రారంభ మ్యాచ్‌లో ఛత్తీస్‌ఘడ్, ఢిల్లీ టీముల మధ్య పోటీ జరుగగా ఛత్తీస్‌ఘడ్ టీమ్ ఐదు పాయింట్లతో గెలుపొందిందన్నారు. రెండవ మ్యాచ్‌లో బీహార్ జట్టు ఆంధ్రప్రదేశ్ జట్టుపై విజయం సాధించిందన్నారు. మూడవ మ్యాచ్‌లో తమిళనాడు జట్టు కర్ణాటక జట్టుపై విజయం సాధించిందన్నారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కె.నాసరయ్య, ఫ్లోర్‌బాల్ ఇండియా పరిశీలకులు పంకజ్, ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ దీపేంద్ర ఆర్య, ఫెడరేషన్ జాయింట్ సెక్రటరీ త్రిజోజాన్ పాల్గొన్నారు.

# ఇరిగేషన్ కాలువల వద్ద రక్షణ గోడలను ఏర్పాటు చేయాలి

## - సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక

**నకరికల్లు, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** ఇరిగేషన్ కాలువల వద్ద రక్షణ గోడలను ఏర్పాటు చేయాలని సమాచారహక్కు ప్రచార ఐక్యవేదిక నాయకులు కోరారు. ఆదివారం నాయకులు షేక్.ముజావర్, జాన్ అహ్మద్‌లు మాట్లాడుతూ గుండ్లపల్లి గ్రామం వద్ద మాచర్లకు వెళ్ళే మార్గంలో ఉన్న నెమలిపురి మేజర్ కాలువకు రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.



ఇరిగేషన్‌శాఖ అధికారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని వినతిపత్రాలు అందించామన్నారు. అయితే నాలుగు ప్లాస్టిక్ సంచులలో మట్టి నింపి అక్కడ పెట్టారన్నారు. కర్రపుల్లలు అడ్డుగా పెట్టి చేతులు దులుపుకున్నారని వారు తెలిపారు. అక్కడ ప్రమాదాలు జరిగితే అందుకు ఇరిగేషన్‌శాఖ అధికారులే బాధ్యత వహించాలని ఐక్యవేదిక నాయకులు ముజావర్, అహ్మద్‌లు తెలిపారు.

# 10,11 వార్డులలో తెదేపా సభ్యత్వ నమోదు

**చిలకలూరిపేట, డిసెంబర్29, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బాగంగా ఆదివారం 10,11 వార్డులలోని 163వ పోలింగ్ స్టేషన్ పరిధిలో సభ్యత్వ నమోదును విస్తృతంగానిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకుడు మజీద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ



అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆదేశాల మేరకు మాజీమంత్రి, నియోజకవర్గ శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి మంచి స్పందన లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ జాన్‌పీరా, బాజీ, సయ్యద్ మొహిద్దిన్, బాజీ, షేక్ సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 5న విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## -విశ్వహిందూ పరిషత్ నాయకులు

**చిలకలూరిపేట, డిసెంబర్29,ప్రభాతవార్త:** జనవరి 5వ తేదిన విజయవాడలో జరగనున్న హైందవ శంఖారావం కార్యక్రమంలో హిందువులందరూ పాల్గొని విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. ఆదివారం పట్టణంలోని చౌత్రా సెంటర్‌లో గల ఆంజనేయ స్వామి దేవస్థానం వద్దనుండి ప్రారంభమైన ఈ ర్యాలీలో



నాయకులు గుడిపల్లి నాగభూషణం శంఖం పూరించి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హైందవ ధర్మాన్ని, హిందూ దేవాలయాలను పరిరక్షించుకోవాల్సిన భాధ్యత హిందువులపై ఉందని అన్నారు. ముఖ్యంగా దేవాదాయ శాఖ అధినంలో ఉన్నటువంటి దేవాలయాలలో హిందువులు మాత్రమే ఉద్యోగులుగా ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జనవరి 5న విజయవాడలో జరిగే హైందవ శంఖారావం కార్యక్రమంలో పలువురు విశ్వహిందు పరిషత్ నాయకులు, పీఠాధిపతులు పాల్గొంటారని హిందువులందరూ శంఖారావ కార్యక్రమంలో పాల్గొని తమ ఐక్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ ర్యాలిలో పాల్గొన్న హిందువులు జైశ్రీరాం అంటూ పురవీధులలో నినాదాలు చేసుకుంటూ ర్యాలిలో పాల్గొన్నారు. ఈ ర్యాలి పలు ప్రధాన వీధుల మీదుగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో నాయకులు వెల్లంపల్లి శ్రీరాములు,తోట బ్రహ్మాస్వాములు,తాటిపర్తి జయరామిరెడ్డి,కస్తూరి వెంకటేశ్వర్లు,ఉప్పాల భాస్కరరావు,గోగినేని నాగేశ్వరరావు,కొత్త కోటేశ్వరరావు,రాచుమల్లు సూర్యారావు, తవ్వా నాగమల్లేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# టోల్గేట్ ఫీజుల పెంపు ...ప్రజలపై భారం

## -పెంచిన ఫీజులు తగ్గించాలని డిమాండ్

**తాడేపల్లి, డిసెంబర్ 29,ప్రభాతవార్త :** టోల్గేట్ ఫీజులను దశలవారీగా పెంచుతూ వాహనదారులపై భారాన్ని మోపుతున్న ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ ఆలిండియా రోడ్‌ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్),సిఐటియు ఆధ్వర్యంలో కాజా టోల్‌ప్లాజా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు.ఆటో యజమానులు,ఓలా,ఊబర్,రాపిడో వాహనదారులు కాజా టోల్‌ప్లాజా వద్దకు ర్యాలీగా చేరుకొని నిరసన తెలిపారు.పెంచిన ఫీజులను రద్దుచేయాలని,నెలవారి పాసులను గత పద్ధతిలోనే జారీ చేయాలని,ఎన్నిసార్లు తిరిగితే అని సార్లు నగదు చెల్లించాలనే కొత్త నిబంధనను ఎత్తివేయాలని,స్థానికులకు పాసులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ ఆలిండియా ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య మాట్లాడారు.టోల్గేట్ ఫీజులతో పెంపుకేవలం వాహన యజమానులు పైనే కాదని ప్రజలందరిపై భారమేనని చెప్పారు.ఎప్పటికప్పుడు ప్రజలకు టోల్గేట్ భారాలను పెంచేస్తూ అధికంగా ఫీజులు వసూలు చేస్తున్నారని చెప్పారు.టోల్గేట్ ఫీజులు వసూలు భారతదేశంలోనే అతిపెద్ద కుంభకోణంగా భావించవచ్చని పేర్కొన్నారు.ప్రతి లీటర్ పెట్రోల్ మరియు డీజిల్ పై 8శాతం 'సెస్'ను కేంద్రం రోడ్డుట్యాక్స్ పేరుతో వసూలు చేస్తుందని మరల ఈ టోల్‌గేట్ల పేరుతో వసూలు చేయడం ఏంటని ప్రశ్నించారు.గతంలో ఈ సెస్ రూ.3లు ఉంటే బిజెపి అధికారంలోకి వచ్చాక రూ.8లకు పెంచి భారాన్ని మోపారని చెప్పారు.తాజాగా మరల ప్రజలపై భారాన్ని మోపే విధంగా అక్టోబర్ నెల నుండి ఫీజులను పెంచడాన్ని ఆయన తప్పుపట్టారు.స్థానికులకు ఫీజుల నుంచి మినహాయింపు ఇవ్వాల్సి ఉన్నప్పటికీ ఆ విధంగా జరగడం లేదన్నారు.నెలవారీ పాసులను విపరీతంగా పెంచేశారని ఇది పేద మధ్యతరగతి వారికి గొడ్డలిపెట్టు అన్నారు.రోడ్డు వేసిన క్రమంలో స్థానికులు భూమిని కోల్పోతున్నారని స్థానికులకు ఫీజు మినహాయింపు ఇవ్వాలని ఉండే విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు.కార్మికులంతా ఐక్యంగా కదిలి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఏఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాలు లేక ఆటోలు నడుపుకుంటూ స్వయం ఉపాధి పొందుతున్న కార్మికులపై టోల్ ఫీజులు బాదుడును ఆయన తప్పుపట్టారు.ఏ మాత్రం అవగాహన కల్పించకుండా ముందస్తు సమాచారం లేకుండా,ఫీజులు పెంపును బహిర్గతం చేయకుండా,రహస్యంగా ఫీజులు పెంచడం ఏంటని ప్రశ్నించారు.గతంలో టాటా ఏస్ ఆటోలకు ఒకసారి కడితే ఆ రోజంటా తిరిగి అవకాశం ఉండేదని,ప్రస్తుతం దాన్ని రద్దుచేసి ఎన్నిసార్లు తిరిగితే అన్నిసార్లు ఫీజులు వసూలు చేస్తున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని ఖండించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.ముత్యాలరావు మాట్లాడుతూ ఉద్యోగాలు లేక స్వయం ఉపాధిపొందుతున్న కార్మికులపై ఇలాంటి భారాలు తగదన్నారు.భారత న్యాయ సంహిత 106 (1) అండ్ (2)లను,.జివో నెంబర్ 21ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.కార్మికులంతా ఐక్యమై ఒకతాటిపై నిలవాలని కోరారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు,గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు షేక్ మస్తాన్ వలి,తన్నీరు శ్రీరాములు,సిఐటియు తాడికొండ మండల ప్రధాన కార్యదర్శి గాంధీ రామ్మోహనరావు,టాటా మ్యాజిక్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు

**సత్తెనపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో వేంచేసియున్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూరిగాయి. ధనుర్మాస పూజలలో భాగంగా శ్రీవారిని 14వ రోజు "విష్ణుమూర్తి" అలంకరణ చేశారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామివారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# బియ్యం, నిత్యావసర సరుకులు పంపిణీ

**సత్తెనపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పట్టణంలోని నాగార్జునగర్‌లో నందిగాం డొంక రోడ్డులో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న ఉయ్యూరు వెంకట రామిరెడ్డి - అనురాధ దంపతులకు ప్రజా చైతన్య భారతి సేవా సంస్థ ఆదివారం బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఆ దంపతుల్లో అనురాధ కు బ్రెయిన్



ఆపరేషన్‌కు చాలా డబ్బులు ఖర్చు అయిన కారణంగా వారి వారి అవసరాలకు ఇబ్బంది లేకుండా సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు డి.జానకిరామయ్య, మద్దిరాల గంగాధర్, డైరెక్టర్ స్టేట్ నాయి బ్రాహ్మణ కార్పోరేషన్ టిడిపి నాయకులు, న్యాయవాదులు సీతారామయ్య, పోసిపోగు యిర్మీయా, పి.ఆంజనేయులు, మల్లేశ్వరరావు, కె.ప్రేమ్‌కుమార్, నాసరయ్య, హోటల్ ప్రసాద్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# సంఘీయుల బలం ద్వారానే సమున్నత స్థానం

## -టిటిడి బోర్డు మెంబర్ జంగాకృష్ణమూర్తి

**తెనాలి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త) :** సంఘ బలాన్ని పెంచుకోవడం ద్వారా సమాజంలో సమున్నత స్థానం లభిస్తుందని ఇందుకు విద్య కూడా కూడా ఎంతైనా అవసరమని తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జంగా కృష్ణమూర్తి పేర్కొన్నారు. స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని కేజీకే కళ్యాణ మండపంలో ఆదివారం చంద్రవంశ క్షత్రియ యాదవ రాజుల సమావేశంలో



నూతన సంవత్సర క్యాలెండర్‌ను జంగా కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొని సంగీత నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు, ప్రముఖ సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్ ఆత్మీయ అతిథిగా పాల్గొన్నారు. సభను ఉద్దేశించి టిటిడి బోర్డు మెంబర్‌గా జంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో కులం, మతం, ప్రాతిపదికనే రాజకీయాలు ఉన్నాయని, సంఘీలు సంఘటితంగా ఉంటూ, మెరుగైన లక్ష్యాల సాధనకు విద్యలో ఉన్నతంగా రాణించాలన్నారు. విద్యలో ఉన్నతి ద్వారానే సంఘంలో సమున్నత స్థానం లభిస్తుందన్నారు. ఛైర్‌పర్సన్ టి.రాధిక మాట్లాడుతూ తనకు ఛైర్‌పర్సన్‌గా అవకాశం లభించడం వెనుక సంఘాల సహకారం ఎంతో ఉందని, సంఘాల విధినాలకు కట్టుబడి ఉంటానని అన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ తాడిబోయిన బ్రహ్మేశ్వరరావు, టి.అశోక్ యాదవ్, కుర్ర లక్ష్మీనారాయణ, దర్శి శివ శంకర్, కరేటి పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అయ్యప్ప పడిపూజ

**కొల్లిపర,డిసెంబరు 29 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీగంగా పార్వతీ సమేత శ్రీముక్తేశ్వరస్వామి ఆలయం ఆవరణలో శనివారం రాత్రి అయ్యప్పస్వామి పంచ మండపాల పూజ ఘనంగా నిర్వహించారు. శ్రీమణికంఠ సేవా సమితి ఆధ్వర్యంలో గురుస్వామి కొల్లి అంజిరెడ్డి ఆధ్వర్యంలో పడిపూజా కార్యక్రమాన్ని అర్థరాత్రి వరకు నిర్వహించారు.పడిపూజను పురస్కరించు కుని అయ్యప్పస్వాములు అయ్యప్పస్వామికి వివిధ



అభిషేకాలు నిర్వహించటంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.ప్రత్యేక భజనలు,కేరళ సన్నిదానంలో జరిగే దివ్యపడిపూజ,పూలంగి సేవ ,పుష్పాభిషేకం నిర్వహించారు. హారతి,పడిపాట,పవళింపు సేవా కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు మండపాన్ని విద్యుత్ ధీపాలతో అలంకరించారు.

# బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆందోళన

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** బిసి సంక్షేమ సంఘం నాయకులు స్థానిక జ్యోతిరావుపూలే విగ్రహం వద్ద ఆదివారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్దార్ గౌతులచ్చన్న



చిత్రపటానికి వారు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు బాదుగున్నల శ్రీనివాసరావు, మురళిలు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతులచ్చన్న విగ్రహావిష్కరణను వివాదాస్పదం చేయడం తగదన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని అన్నివర్గాల ప్రజల కోసం తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల పట్ల రాజకీయ పార్టీలు వ్యవహరించిన శైలి సరికాదన్నారు. కులాధిపత్యాన్ని సహించబోమన్నారు. బిసిలను అవమానపరిస్తే ఏ రాజకీయ పార్టీకి భవిష్యత్తు ఉండదన్నారు. గౌతులచ్చన్న వంటి మార్గదర్శికి ప్రతి నియోజకవర్గంలో విగ్రహాలు ఏర్పాటు చేయాలని, వారి స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించాలని నాయకులు బాదుగున్నల శ్రీను, మురళితో పాటు బాలాజీ, విశ్వేశ్వరరావు, నరసింహారావు, సుబ్బయ్య, కోటేశ్వరరావు తదితరులు అన్నారు.

# శ్రీలక్ష్మి నృశింహస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 29 ప్రభాతవార్త :** పట్టణంలోని పులుపులవారివీధిలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మి నృశింహస్వామి దేవస్థానంలో ఆదివారం స్వామివారికి ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు వనమా సాంబశివరావు, దేవస్థాన నిర్మాణ కమిటీ గౌరవాధ్యక్షులు పులుపుల రాముఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 2025 దేవస్థాన నూతన



సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించామని తెలిపారు. దేవస్థాన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరుగుతున్నట్లు తెలియజేశారు. దేవస్థానం నిర్మాణానికి భక్తులు సహకరించాలని అధ్యక్షులు వనమా సాంబశివరావు, పులుపుల రాములు విజ్ఞప్తి చేశారు.

# కన్నుల పండువగా చిన్నారుల కోలాట బృంద నృత్యాలు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 29,ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వం



స్వామి దేవాలయం ఆలయ ప్రాంగణంలోని శ్రీపద్మావతి కళావేదికగా నవంబర్17నుంచి ప్రతి ఆదివారం సంస్కార భారతి అధ్యక్షుడు ఇండ్లశ్రీధర్‌బాబు,వారి బృందం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భరతమాత పూజా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు జూనియర్స్‌సీనియర్స్ విభాగాల్లో కోలాట బృంద నృత్య పోటీలు,చిత్రలేఖనం పోటీలు జరిగాయి.ఆలయ ప్రాంగణం చిన్నారులతో కళకళలాడింది.తొలుత ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షుడు లంక



విజయబాబు సంస్థ నిర్వాహకులు ఇండ్ల శ్రీధర్‌బాబు మరియు ఉపాధ్యక్షులు జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాలను ప్రారంభించారు. చిన్నారులకు పార్టిసిపేషన్ సర్టిఫికేట్,బిస్కెట్లు అందించారు.

# ఆవోపా ఆధ్వర్యంలో గోసేవ ముందస్తు సంక్రాంతి సంబరాలు

**గుంటూరు విద్య,డిసెంబర్ 29,ప్రభాతవార్త :** స్థానిక గుంటూరువారితోట లోని రాధాకృష్ణ గోశాల్లో 100వ వారం గోపూజ ముందస్తు సంక్రాంతి సంబరాలు ఆవోపా అధ్యక్షులు కె.వి.బ్రహ్మం అధ్యక్షత వహించగా,ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త కె.వి.కోటేశ్వరరావు ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ సకల దేవతా స్వరూపమైన గోమాతను పూజించడం వలన అష్టఐశ్వర్యాలు సిద్దిస్తాయని గ్రహదోషాలు నివారించబడతాయని గోఉత్పత్తులు ఉపయోగించడం వలన ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఆవోపా రాష్ట్ర అధ్యక్షులు తట్టవర్తి



రాంబాబు మాట్లాడుతూ ఆవోపా ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా గోసేవలు నిర్వహించడం అభినందనీయమన్నారు.మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.మహిళలు వివిధ భక్తిగీతాలకు కోలాటం వేశారు.పాల పొంగళ్ళు చేశారు.సభ్యులు గాలిపటాలు ఎగురవేసి భోగిమంటలు వేశారు.హరిదాసులు కీర్తనలను గానం చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాచపూడి సుబ్బారావు,నగర కార్యదర్శి రాధాకృష్ణయ్య,ట్రెజరర్ మహంకాళీ శ్రీనివాసరావు,గోపాల్‌రావు,చామర్తి రమేష్,కుర్నాల హరి వెంకట సతీస్,మద్దిసాయి రమేష్,300మంది సభ్యులు పాల్గొన్నారు.

# సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలకు పాలాభిషేకం

**గుంటూరు విద్య,డిసెంబర్ 29,ప్రభాతవార్త :** ఈనెల 15న నూజివీడులో మహానీయుడు సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమం తర్వాత ఆ మహాత్మ్ కార్యాన్ని అవమానపరిచే విధంగా జరిగిన దుశ్చర్యకు ప్రక్షాళనగా, ఈరోజు 29వ తేదిన రాష్ట్రవ్యాప్తంగా సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాలకు పాలాభిషేకం చేయాలన్నబిసి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేశన శంకరరావు పిలుపుమేరకు లచ్చన్న విగ్రహాలకు పలుచోట్ల పాలాభిషేకం చేశారు.స్థానిక బస్టాండ్ వద్ద గల గౌతు లచ్చన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కేశన శంకరరావు మాట్లాడుతూ నూజివీడులో విగ్రహా కార్యక్రమం దిగ్విజయంగా జరిగిన,బిసీల ఐక్యతను చూసి ఓర్వలేని కులాధిపత్య శక్తులు ఆ కార్యక్రమాన్ని అలాగే,మహానీయుడు గౌతు లచ్చన్న ని అవమానపరిచే విధంగా వ్యవహరించారు.కార్యక్రమంలో పాల్గొనడమే తప్పు అనేవిధంగా ప్రచారం నిర్వహించారు.బిసి సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి,రాష్ట్రయువజన అధ్యక్షులు కుమ్మర క్రాంతికుమార్ మాట్లాడుతూఐ బిసీలు అందరూ ఐక్యంగా రాజకీయ పార్టీలకు అతీతంగా లచ్చన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడాన్ని చూసి సహించలేని ఆధిపత్య కుల శక్తులు మొత్తం కార్యక్రమాన్ని బిసిల ఐక్యతను కించపరిచే విధంగా వ్యవహరించారు.మహానీయుడు లచ్చన్న స్ఫూర్తిని దెబ్బ తీసేవిధంగా వ్యవహరించినందుకు నిరసనగా బీసీలందరం ఐక్యమవుతావని,వక్తలు శపధం చేశారు.అలాగే బీసీల కులాల జన గణన,చట్టసభలో బీసీలకు రిజర్వేషన్లు,బిసి కులాల రక్షణ చట్టం,సామాజిక న్యాయం,అంతిమంగా రాజ్యాధికారం సాధించుకుంటామని సర్దార్ లచ్చన్న విగ్రహం వద్ద ప్రతిమ పునారు.కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది వైకే,ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు,వివిధ సంఘాల ప్రతినిధులు అనుమోలు ఏడుకొండలు,జూపూడి శ్రీనివాసరావు,చినతనగండ్ల వాసు,ముప్పన వెంకటేశ్వర్లు,కొల్లూరి హనుమంతరావు,పాటిబండ్ల కోటేశ్వరరావు,లాయర్ మొర్ల కృష్ణ,శివ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# మెగా వారసుడి చిత్రానికి ముహూర్తం ఫిక్స్!

**మెగా వారసుడు** వరుణ్ తేజ్ కొత్త చిత్రానికి ముహూర్తం ఫిక్సైందా అంటే అవుననే తెలుస్తోంది. వరుణ్ తేజ్ మేర్లపాక గాంధీ దర్శకత్వంలో ఓ సినిమా లాక్ చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ సినిమా ఎప్పుడు ప్రారంభమవుతుంది అన్న దానిపై ఇంతవరకూ సరైన క్లారిటీ లేదు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో సినిమా ప్రారంభానికి ముహూర్తం పెట్టినట్లు సమాచారం. అనంతరం మార్చిలో రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతున్నాయి.



రాయలసీమ నేపథ్యంలో సాగే హారర్ కామెడీ థ్రిల్లర్ చిత్రమిది. దీనిలో భాగంగా వరుణ్ తేజ్ రాయలసీమ మాండలికం నేర్చుకుం టున్నాడట. అలాగే సినిమాలో న్యూలుక్‌లోనూ కనిపించబోతున్నాడుట. లుక్ మార్చుకునే పనిలో ఉన్నట్లు సమాచారం. మొత్తంగా వరుణ్ తేజ్ సీమ బిడ్డ అవతారంలోకి మారుతున్నాడని తెలుస్తోంది. రాయలసీమ మనుషులు, మనసుల్లో కలిసిపోయే పనిలో బిజీగా ఉన్నాడు.

ఓవర్సీస్‌లో బాద్ షా ఎవరంటే? ఈ సినిమా సక్సెస్ కూడా వరుణ్ తేజ్‌కి అంతే కీలకం. ఈ మధ్య కాలంలో వరుణ తేజ్ కి వరుసగా హ్యాట్రిక్ ఫ్లాప్‌లు పడ్డాయి. ఆయన హీరోగా నటించిన గాండీవదారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా చిత్రాలు భారీ అంచనాల మధ్య రిలీజ్ అయిన సినిమాలు వాటిని అందుకోవడంలో విఫలమైన సంగతి తెలిసిందే. వరుస పరాభవాలతో వరుణ్ మార్కెట్ పై ప్రభావం చూపుతుందనే విమర్శలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో తదుపరి సినిమాతో సక్సెస్ కొట్టాల్సి న అవసరం ఏర్పడింది. మేర్లపాక గాంధీకి కూడా సరైన సక్సెస్ లేదు. ఎక్స్ ప్రెస్ రాజా తర్వాత చేసిన మూడు సిని మాలు ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో రెండేళ్లగా ఖాళీగానే ఉంటు న్నాడు. లైక్ షేర్ సబ్ స్క్రైబ్ తర్వాత గాంధీ సినిమాలు చేయలేదు. వరుణ్ స్టోరీ పైనే కూర్చున్నాడు. కానీ వరుణ్ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉండటం వల్ల సాధ్యపడలేదు. ఎట్టకే లకు 2025 ఆరంభంలో మొదలవు తున్నారు.

# 'మ్యాడ్ స్క్వేర్' నుండి రెండవ గీతం విడుదల

**'మ్యాడ్ స్క్వేర్'** చిత్రం కోసం తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. 2023 లో విడుదలైన మ్యాడ్ మొదటి భాగం సంచలన విజయం సాధించడంతో, కేవలం ప్రకటనతోనే రెండవ భాగంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా 'మ్యాడ్ స్క్వేర్' ప్రచార చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. ముఖ్యంగా 'మ్యాడ్' విజయంలో సంగీతం కీలక పాత్ర పోషించింది. దీంతో 'మ్యాడ్ స్క్వేర్' పాటలపై ప్రేక్షకుల్లో ఎంతో ఆసక్తి ఉంది. 'లడ్డు గాని పెళ్లి' అంటూ ఈ చిత్రం నుంచి విడుదలైన మొదటి గీతంకి విశేష స్పందన లభించింది. ఇప్పుడు రెండవ గీతంంగ 'మ్యాడ్ స్క్వేర్' అంటూ సాగే పాటను విడుదల చేసింది చిత్ర బృందం. 'లద్దు గాని పెళ్లి' తరహాలోనే విన్న వెంటనే కట్టిపడేసేలా ఎంతో ఉత్సహంగా ఈ గీతం సాగింది. మొదటి భాగంలో 'కళ్ళజోడు', 'కాలేజ్ పాప' వంటి బ్లాక్ బస్టర్ పాటతో ఒక ఊపు ఊపిన భీమ్స్ సిసిరోలియో, 'స్వాతి రెడ్డి'తో మరోసారి తన సత్తా చాటారు. రాబోయే రోజుల్లో ఈ పాట తెలుగునాట ఒక ఊపు ఊపడం ఖాయంగా చెప్పవచ్చు. ఉత్సాహభరితమైన సంగీతం అందించడమే కాకుండా, అంతే ఉత్సాహంగా స్వాతి రెడ్డితో కలిసి ఈ పాటను ఆలపించారు భీమ్స్. ఇక సురేష్ గంగుల సాహిత్యం ప్రేక్షకుల నాడిని పట్టుకున్నట్టుగా ఉంది. అందరూ పాడుకునేలా తేలికైన పదాలతో అద్భుతమైన సాహిత్యం అందించారు. సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్‌ల త్రయం మరోసారి నవ్వించడానికి వస్తున్నారు. మొదటి భాగానికి మించిన వినోదాన్ని పంచడానికి ఈ ముగ్గురు సిద్ధమవుతున్నారు. అదే ఉత్సాహం తాజాగా విడుదలైన రెండవ గీతంలోనూ కనిపించింది. ఇక ఈ పాటలో రెబా మోనికా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పాట ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించడం ఖాయంగా కనిపిస్తోంది.



మ్యాడ్ సినిమాలో తనదైన ప్రత్యేక శైలి హాస్య సన్నివేశాలు, ఆకర్షణీయమైన కథనంతో ఎంతో పేరు తెచ్చుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఈ సీక్వెల్ తో మరోసారి నవ్వుల విందుని అందించబోతున్నారు. ఈ 'మ్యాడ్ స్క్వేర్' చిత్రానికి ప్రముఖ ఛాయగ్రాహకుడు శామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగ వంశీ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై శ్రీకర స్టూడియోస్ తో కలిసి హారిక సూర్యదేవర, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సీక్వెల్ ఫిబ్రవరి 26, 2025న థియేటర్లలో అడుగు పెట్టనుంది. మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతాయి.

# జనవరి 3న వస్తున్న 'పా..పా'



**తమిళ బ్లాక్ బస్టర్** మూవీ మూవీ తెలుగులో 'పా..పా' టైటిల్‌తో జెకె ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై, నిర్మాత నీరజ కోట విడుదల చేయబోతున్నారు. జనవరి 3న ఈ మూవీ ఆంధ్ర,తెలంగాణతో పాటు అమెరికా, ఆస్ట్రేలియా థియేటర్‌లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇటీవల డైరెక్టర్ మారుతి విడుదల చేసిన 'పా.. పా'.. మూవీ ట్రైలర్‌కు భారీ రెస్పాన్స్ రావడంతో సినిమాపై అంచనాలు భారీగా పెరిగాయి. గత ఏడాది తమిళంలో విడుదలైన 'డా..డా'మూవీ సెన్సేషనల్ హిట్ సాధించింది. కవిన్, అపర్ణ దాస్ ప్రధాన పాత్రదారులుగా, డైరెక్టర్ గణేష్ కె బాబు తెరకెక్కించిన 'డా..డా 'చిత్రం తమిళ ఆడియన్స్‌ని విపరీతంగా ఆకట్టుకుంది. కోలీవుడ్ ఇండస్ట్రీలో డిస్ట్రిబ్యూటర్‌లకు కాసుల వర్షం కురిపించింది. అతి తక్కువ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా సుమారు 30 కోట్లు వసూళ్లు సాధించి బ్లాక్ బస్టర్ విజయాన్ని నమోదు చేసుకుంది. హార్ట్ టచ్ అయ్యే పాటలు ఈ సినిమాకు మరో హైలైట్ అని చెప్పుకోవచ్చు. ఒకప్పటి పాపులర్ సాంగ్స్ మాదిరిగానే ఈ సినిమా పాటలు స్థిరస్థాయిగా నిలిచిపోవడం ఖాయమని చిత్ర యూనిట్ చెబుతోంది.తండ్రి కొడుకుల సెంటిమెంట్‌తో తెరకెక్కిన తమిళంలో బ్లాక్ బస్టర్‌గా నిలిచిన డా..డా చిత్ర 'పా.. పా' పేరుతో తెలుగు ప్రేక్షకులను కూడా బాగా ఆకట్టుకుంటుం దని నిర్మాత నీరజ కోట తెలిపారు. భావోద్వేగం, ప్రేమ, కామెడీ.. ఇవన్నీ సరైన స్థాయిలో మిక్స్ చేసిన ఈ ఫీల్ గుడ్ ఎమోషనల్ డ్రామా.. తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా కనెక్ట్ అవుతుందని, బ్లాక్ బస్టర్ అవ్వడం ఖాయమన్నారు. జనవరి 3న విడుదలయ్యే ఈ మూవీని తెలుగు రాష్ట్రాల్లో ఎంజీఎం సంస్థ నుంచి అచ్చిబాబు విడుదల చేయబోతున్నారని చెప్పారు.

# జ్ఞానేశ్వరి హై వోల్టేజ్ గ్లామర్..



**టాలీవుడ్ క్యూట్ బ్యూటీ,**

వైజాగ్ అమ్మాయి జ్ఞానేశ్వరి కంద్రేగుల గురించి అందరికీ తెలిసిందే. పెళ్లి చూపులు షోతో మంచి పాపులారిటీ సొంతం చేసుకున్న ఆమె.. ఫుల్ ఫేమస్ అయ్యారు. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంటూ అటు సినిమాల్లో.. ఇటు వెబ్ సిరీసులతో బిజీగా ఉన్న జ్ఞానేశ్వరి.. సోషల్ మీడియాలో చేసే సందడి మాములుగా ఉండదు.నెట్టింట ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే జ్ఞానేశ్వరి.. తన పర్సనల్ విషయాలతో పాటు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలు అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. తరచూ తన గ్లామర్ పిక్స్ పోస్ట్ చేస్తూ కుర్రకారును హీటెక్కిస్తుంటారనే చెప్పాలి. తన వయ్యారంతో మైమరిపించే అమ్మడు.. సెగలు రేపుతుంటారు. తాజాగా ముద్దుగుమ్మ ఇన్ స్టాగ్రామ్‌లో అదిరిపోయే పిక్స్ షేర్ చేయగా.. ఒక్కోటి ఒక్కో జెమ్. అందాల ఆరబోత అంటే అదే అన్నట్లు పోజులిచ్చారు జ్ఞానేశ్వరి. స్కిన్ టైట్ ఫిట్ డ్రెస్సుల్లో సందడి చేసిన జ్ఞానేశ్వరి ఇచ్చిన ఎక్స్‌ప్రెషన్స్ మాములుగా లేవు. ఎవరైనా కచ్చితంగా ఫిదా అవ్వాల్సిందే. ప్రస్తుతం ఆమె పిక్స్ వైరల్ గా మారాయి. మోడ్రన్ డ్రెస్‌లో అమ్మడు తన థైస్ షోతో సింపుల్‌గా అగ్గిరాజేశారు. మిర్రర్ ముందు కొంటెగా చూస్తూ పోజులిచ్చిన ఆమె.. తన గ్లామరస్ స్కిన్ తో ఫిదా చేసేశారు. కొత్త కొత్త స్టిల్స్ తో అదరగొట్టిన బ్యూటీ.. తన నవ్వుతో మైండ్ బ్లాక్ చేయడం పక్కా. దీంతో నెటిజన్లు ఓ రేంజ్‌లో సందడి చేస్తున్నారు. ఫొటోస్ సూపర్ అని చెబుతున్నారు. చూస్తూ ఉండిపోవాలనిపిస్తుందని అంటున్నారు. లైకులు కొడుతూ.. కామెంట్స్ పెడుతూ.. షేర్ చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్నారు. అయితే మోడల్‌గా కెరీర్ స్టార్ట్ చేసిన జ్ఞానేశ్వరి.. షార్ట్ ఫిల్మ్స్‌తో మంచి ఫేమ్ సంపాదించుకున్నారు. ఆ తర్వాత పెళ్లి చూపులు షోలో విజేతగా నిలిచి మరింత దగ్గరయ్యారు. వరుసగా సినిమా అవకాశాలు అందుకున్న ఆమె.. పలు చిత్రాలతో మెప్పించారు. మిస్టర్ అండ్ మిస్‌లో లిప్ లాక్స్ తో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారారు. ఇప్పుడు మరిన్ని ప్రాజెక్టుల్లో భాగమయ్యారు.



రాశీ ఖన్నా

# జనవరి 1న 'హిట్లర్' గ్రాండ్ రీ రిలీజ్

**హిట్లర్** చిత్రానికి మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో ప్రత్యేక స్థానం ఉంటుంది. ముత్యాల సుబ్బయ్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. ఈ చిత్రంలోని చెల్లెళ్ళ సెంటిమెంట్‌కి కంటతడి పెట్టని ప్రేక్షకులు ఉండరు. అలాంటి చిత్రం నూతన సంవత్సరం కానుకగా జనవరి 1న రీ రిలీజ్ అవుతోంది. దీనితో చిత్ర యూనిట్ రీరిలీజ్ కి ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.

ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి దర్శకుడు ముత్యాల సుబ్బయ్య, సంగీత దర్శకుడు కోటి, కమెడియన్ బాబు మోహన్ హాజరయ్యారు. అదే విధంగా డైరెక్టర్ మోహన్ రాజా, యువ హీరో సత్యదేవ్ అతిథులుగా హాజరయ్యారు. ఎడిటర్ మోహన్ కూడా హిట్లర్ రీ రిలీజ్ ప్రీ రిలీజ్ ఈవెంట్ లో పాల్గొన్నారు.

ఎడిటర్ మోహన్ మాట్లాడుతూ, హిట్లర్ తో పాటు మరో రెండు చిత్రాలని కూడా తాను రీ రిలీజ్ చేస్తానని మోహన్ తెలిపారు. క్షేమంగా వెళ్లి లాభంగా రండి, హనుమాన్ జంక్షన్ చిత్రాలనికూడా రీరిలీజ్ చేయబోతున్నట్లు తెలిపారు. హిట్లర్ చిత్రాన్ని తెలుగులో తెరకెక్కించాలి అనుకున్నప్పుడు నేను డిసైడ్ అయింది చిరంజీవితోనే చేయాలి అని. చిరంజీవి తప్ప ఇంకెవరూ ఈ పాత్రకి న్యాయం చేయలేరు అని భావించినట్లు మోహన్ తెలిపారు. దర్శకుడు ముత్యాల సుబ్బయ్య మాట్లాడుతూ,ఇండస్ట్రీకి వచ్చిన



తక్కువ సమయంలోనే చిరంజీవి గారితో సినిమా చేసే అవకాశం రావడం తన అదృష్టం అని తెలిపారు. హిట్లర్ సినిమా ప్రారంభానికి ముందే కొందరు ఫ్యాన్స్ నాకు లెటర్స్ రాశారు. సినిమా బాగా రావాలి. ఏమైనా తేడా వస్తే ఊరుకోము అంటూ లెటర్స్ పంపారు. దేవుడా ఇదెక్కడి గొడవ అని అనుకున్నట్లు సుబ్బయ్య సరదాగా తెలిపారు. ఈ చిత్రంలో సెంటిమెంట్ సీన్లు, హాబీబి సాంగ్ అన్నీ విపరీతంగా నచ్చాయి. చివరికి సెంటిమెంట్ సాంగ్స్ కూడా సూపర్ హిట్ అని సుబ్బయ్య గుర్తు చేసుకున్నారు.

బాబు మోహన్ మాట్లాడుతూ, ఎడిటర్ మోహన్ అంటే నాకు చాలా ఇష్టం. ఆయన ఒక కథ ఎంచుకున్నారు అంటే అది తప్పకుండా హిట్ అవుతుంది. హిట్లర్ రీ రిలీజ్ అవుతున్నట్లు లేదు.. ఇప్పుడే ఫస్ట్ రిలీజ్ అవుతున్నట్లు హంగామా ఉంది. డ్యాన్స్‌లో చిరు అన్నని మించిన వాళ్ళు లేరు. చిరంజీవి ఈ చిత్రంలో చాలా సింపుల్ కాస్ట్యూమ్స్‌తో కనిపించారు. రాముడు మంచి బాలుడు అన్నట్లుగా ఉంటారు. మరోసారి హిట్లర్ చిత్రం మీ అందరిని అలరిస్తుంది అని బాబు మోహన్ అన్నారు.

హీరో సత్యదేవ్ మాట్లాడుతూ, మోహన్ రాజా సార్ నన్ను ఈ ఈవెంట్‌కి ఇన్వైట్ చేశారు. నేను గెస్టుగా రాలేదు. ఫ్యాన్ బాయ్‌గా వచ్చాను అని తెలిపారు. నా చిన్నతనంలో హిట్లర్ చిత్రానికి మా అమ్మానాన్న నన్ను తీసుకెళ్లారు. ఇప్పుడు రీ రిలీజ్‌అవుతుంది కాబట్టి వాళ్ళిద్దరిని నేను సినిమాకి తీసుకెళతా అని సత్యదేవ్ తెలిపారు.

# 'లైలా' ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల

**మాస్ కా దాస్** విశ్వక్సేన్ అప్ కమింగ్ యూనిక్ రొమాంటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'లైలా' వాలంటైన్ డే కానుకగా ఫిబ్రవరి 14 విడుదల కానుంది. ఈ చిత్రంలో విశ్వక్సేన్ అబ్బాయిగా, అమ్మాయిగా రెండు క్యారెక్టర్స్ పోషించి తన వెర్సటాలిటీ చూపించబోతున్నారు. రామ్ నారాయణ్ దర్శకత్వంలో, షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి నిర్మించిన ఈ చిత్రం ఇప్పటికే స్టయికింగ్ ఫస్ట్ లుక్ టైటిల్ పోస్టర్‌తో దృష్టిని ఆకర్షించింది.

మ్యూజిక్ ప్రమోషన్స్‌ని కిక్‌స్టార్ట్ చేస్తూ, మేకర్స్ ఫస్ట్ సింగిల్ సోను మోడల్ వీడియో సాంగ్ విడుదల చేశారు. ఈ పాట విశ్వక్సేన్ పాత్ర, సోను మోడల్‌ను పరిచయం చేస్తుంది. అతని పర్సోనాపై ఒక గ్లింప్స్ అందిస్తుంది. ఇది సోను చార్మ్, తన ప్రత్యేక స్కిల్స్‌తో అమ్మాయిల మనసులని ఎలా గెలుచుకుంటాడో హైలైట్ చేస్తుంది. లియోన్ జేమ్స్ కంపోజ్ చేసిన ట్యూన్ ఆకట్టుకునే బీట్‌లతో మెస్మరైజ్ చేస్తుంది.

ఈ వైబ్ ఏంథమ్‌కి విశ్వక్సేన్ స్వయంగా లిరిక్స్ రాస్తూ ఫన్ నంబర్‌కు పర్శనల్ టచ్ జోడించారు. ఈ పాటను సింగర్స్ నారాయణ్ రవిశంకర్, రేష్మా శ్యామ్ ఎనర్జిటిక్‌గా పాడారు. విశ్వక్సేన్, ఎనర్జీతో నిండి, తన డైనమిక్ డ్యాన్స్ మూమెంట్స్ ని ప్రజెంట్ చేశారు. లావిష్ గా చిత్రీకరిం చిన ఈ పాట విజువల్ ఫీస్ట్‌ను అందిస్తుంది.

ఈ సాంగ్ చార్ట్‌బస్టర్ బిగినింగ్‌తో మూవీ మ్యూజికల్ ప్రమోషన్స్‌కి స్టేజ్ ని సెట్ చేసింది.

ఈ మూవీతో ఆకాంక్ష శర్మ కథానాయికగా అరంగేట్రం చేస్తోంది. ఈ చిత్రానికి ట్యాలెంటెడ్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. వాసుదేవ మూర్తి స్క్రీన్ ప్లే అందించగా, రిచర్డ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. లియోన్ జేమ్స్ సంగీతం సమకూర్చగా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్.

**నటీనటులు:** విశ్వక్సేన్, ఆకాంక్ష శర్మ,



# జనవరి 3న 'దిల్ రూబా' టీజర్

**యంగ్ టాలెంటెడ్ హీరో** కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా "దిల్ రూబా". ఈ సినిమాలో రుక్సర్ థిల్లాన్ హీరోయిన్‌గా నటిస్తోంది. 'దిల్ రూబా' చిత్రాన్ని శివమ్ సెల్యులాయిడ్స్ మరియు ప్రముఖ మ్యూజిక్ లేబుల్ సారెగమ తమ నిర్మాణ సంస్థ అయినటువంటి ఏ యూడ్లీ ఫిలిం సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. రవి, జోజో జోస్, రాకేష్ రెడ్డి, సారెగమ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. విశ్వ కరుణ్ దర్శకత్వం వహిస్తున్నారు. 'దిల్ రూబా' సినిమా ఫిబ్రవరిలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా మేకర్స్ 'దిల్ రూబా' సినిమా టీజర్ రిలీజ్ డేట్ అనౌన్స్ చేశారు. జనవరి 3న ఈ సినిమా టీజర్ రిలీజ్ చేయబోతున్నట్లు ప్రకటించారు. ఇటీవలే 'దిల్ రూబా' సినిమా షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. లవ్, రొమాంటిక్ యాక్షన్ ఎంటర్ టైనర్‌గా 'దిల్ రూబా' సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకోనుంది. 'క' సూపర్ హిట్ తర్వాత కిరణ్ అబ్బవరం చేస్తున్న చిత్రంగా 'దిల్ రూబా'పై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి.



30-12Pg5.qxd:30-12Pg5.qxd 01/01/01 7:25 AM Page 1



# 'మహా కుంభ్' ఒక ఐక్యతా మేళా

## భారతీయ సినిమాను ఉన్నతశ్రేణిలో నిలిపిన రాజ్‌కపూర్, అక్కినేని, తపన్ సిన్హా

## మన్‌కీ బాత్‌లో ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** ప్రతి నెల చివరి ఆదివారం నిర్వహించే 'మనకీ బాత్' కార్యక్రమంలో 117వ ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పలు విషయాలను పంచుకున్నారు. అక్కినేని నాగేశ్వరరావు తెలుగు సినిమాకు చేసిన అవిరళ కృషిని కొనియాడారు. తెలుగు సినిమాను ఆయన మరో స్థాయికి తీసుకువెళ్లారని ప్రశంసించారు. నాగేశ్వరరావు సినిమాల్లో భారతీయ సంప్రదాయాలు, విలువలను చాలా చక్కగా చూపించేవారని గుర్తు చేసుకున్నారు. బాలీవుడ్ దర్శకుడు తపన్‌సిన్హా సినిమాలు సమాజానికి కొత్త బాటలు వేశాయని పేర్కొన్నారు. రాజ్‌కపూర్ తన సినిమాల ద్వారా భారతదేశంలోని సున్నితమైన అంశాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. భారతీయ చలనచిత్ర రంగంవైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని ప్రధాని అన్నారు. తొలిసారిగా వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్‌ను వచ్చే యేడాది మన దేశంలో నిర్వహించబోతున్నామని ప్రధాని చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీడియా, వినోద పరిశ్రమకు చెందిన ప్రపంచ దేశాల దిగ్గజాలు పాల్గొంటారని తెలిపారు. రాజ్యాంగ విలువల గురించి మాట్లాడుతూ రాజ్యాంగం భారతీయులందరికీ ఓ మార్గ నిర్దేశం అని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. రాజ్యాంగం ఆమోదం పొంది 75 యేళ్ల పూర్తయిన సందర్భంగా ఓ ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు పేర్కొన్నారు. ఈ పవిత్ర గ్రంథంపై ప్రజలు తమ అభిప్రాయాలను విడియోలుగా రూపొందించి ఈ వెబ్‌సైట్‌లో పంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ 75 యేళ్ల సంబరాల్లో ప్రజలను భాగం చేయాలనే ఉద్దేశంతో దీనిని రూపొందించామన్నారు. అంతే కాకుండా ఈ వెబ్‌సైట్ లో అనేక భారతీయ భాషల్లో రాజ్యాంగాన్ని అందుబాటులోకి తీసుకువచ్చామని అన్ని భాషల వారు రాజ్యాంగ పీఠికను అనేక విషయాలను చదివి అర్థంకాని వాటిపై ప్రశ్నలు సైతం అడగవచ్చని ప్రధాని తెలిపారు. జనవరి 13 నుంచి ప్రయాగ్‌రాజ్‌లో జరగనున్న మహాకుంభ్ మేళాను ఐక్యతా మేళాగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన టూర్ ప్యాకేజీలు, వసతి వంటి సమాచారం తెలుసుకోవడానికి భక్తులకు ఎఐ చాట్‌బాట్ (ఎఐ) 11 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంటుందన్నారు. అందులోని డిజిటల్ నావిగేషన్ సహాయంతో భక్తులు కుంభమేళాలోని వివిధ ఘాట్‌లు, దేవాలయాలు, సాధువుల శిబిరాలను చేరు కోగలుగుతారని పేర్కొన్నారు. కుంభ మేళాలో తప్పిపోయిన వారిని కనుగొనడానికి ఎఐ ఆధారిత కెమెరాలను, డిజిటల్ లాస్ట్ ఫౌండ్ సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. కార్యక్రమంలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా రోబోటిక్ ఫైర్ టెండర్లు సైతం వినియోగిస్తున్నట్లు తెలిపారు.




## యమునలో మన్మోహన్ అస్థికలు నిమజ్జనం

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** మాజీప్రధాని మన్మోహన్‌సింగ్ అస్థికలను యమునా నదిలో నిమజ్జనం చేశారు. శనివారం ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు జరిగిన అనంతరం ఉదయం అక్కడి నుంచి ఆయన కుటుంబసభ్యులు అస్థికలను సేకరించారు. అనంతరం యమునా నది సమీపంలోని 'మజ్నూ కాటిలా' గురుద్వారా సమీపంలో కుటుంబసభ్యులు సిక్కు సంప్రదాయం ప్రకారం ఆయన అస్థికలను నిమజ్జనంచేశారు. ఈ కార్యక్రమంలో మన్మోహన్‌సింగ్ సతీమణి గురుశరణ్‌కౌర్, కుమార్తెలు ఉపిందర్‌సింగ్, దమన్ సింగ్, అమృత్‌సింగ్‌తోపాటు బంధువులు పాల్గొన్నారు. ఆచారాల్లో భాగంగా జనవరి 1న ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూమార్గ్‌లోని మన్మోహన్ సింగ్ అధికారికనివాసంలో అఖండ్ పఠ్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. 3వ తేదీన పార్లమెంట్ కాంప్లెక్స్ సమీపంలోని రకాబ్‌గంజ్ గురుద్వారావద్ద భోగ్ వేడుక, అంతిమ్ అర్దాస్, కీర్తన్ జరగనున్నాయి. వయోసంబంధిత సమస్యలతో మన్మోహన్‌సింగ్ ఈనెల 26నరాత్రి ఢిల్లీ ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన విషయం విదితమే.

## చైనాలో 200 ప్రత్యేక జైళ్ల నిర్మాణం

### సిఎన్ఎన్ కథనంలో వెల్లడి




**బీజింగ్, డిసెంబరు 29:** చైనాలో ప్రభుత్వం సరికొత్తగా 200 ప్రత్యేకమైన జైళ్లను నిర్మిస్తోంది. అధ్యక్షుడు జిన్‌పింగ్ చేపట్టిన అవినీతి వ్యతిరేక కార్యక్రమంలో వినియోగించేందుకు వీలుగా వీటిని నిర్మిస్తోంది. ఈ విషయాన్ని ఆంగ్ల మీడియా సిఎన్ఎన్ కథనంలో పేర్కొంది. వీటిని లియుజు కేంద్రాలుగా వ్యవహరిస్తున్నారు. వీటిల్లో అనుమానితులను కుటుంబంతో కలవకుండా న్యాయసాయం అందించకుండా దాదాపు 6 నెలల వరకు బంధించి ఉంచేలా ఏర్పాట్లు చేస్తున్నారు. 2012లో జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పార్టీపై పట్టు బిగిస్తున్నారు. వరుసగా అధికారం చేపట్టడం ఇది మూడోసారి. ఆయన మొదటి నుంచి అవినీతిపై పోరాటం పేరిట తన అసమ్మతి వర్గాన్ని జైలులో వేస్తారన్న విమర్శలను ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే గతంలో ఉన్న మయంగ్ వ్యవస్థపై విమర్శలు రావడంతో తాజాగా లియుజు కేంద్రాలతో భర్తీ చేయనున్నారు. 24 గంటలూ గస్తీ, నిఘా కెమెరాలు వంటి ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిల్లో కేవలం కమ్యూనిస్టు పార్టీ అధికారులేకాదు, అధికారులు, సివిల్ సర్వెంట్లు, హైప్రొఫైల్ వ్యక్తులు, వ్యాపారవేత్తలు వంటి వారిని లక్ష్యంగా చేసుకున్నట్లు తెలుస్తోంది. 2017–2024 మధ్యలో 210 లియుజు సెంటర్లను నిర్మించడమో, విస్తరించడమో చేశారు. ఇక్కడ బంధించిన వారిని కనీసం సరిగ్గా నిద్ర కూడా పోనివ్వరు. వారి దాదాపు 18 గంటల సేపు కుర్చీలోనే ఉండాలని ఈ కేంద్రాల్లో పనిచేసిన మాజీ అధికారి ఒకరు తెలిపారు. ఈ కేంద్రాలను నిర్మించడానికి ప్రత్యేకమైన నిబంధనలున్నాయి. 2023 నుంచి 2027 వరకు నిర్మాణం చేపట్టే వాటిల్లో ఖైదీలు తమకు తాము ఎటువంటి హానీ చేసుకోవడానికి వీల్లేకుండా చూడనున్నారు. ఇందుకోసం ప్యాడెడ్ వాల్, యాంటీ స్లీప్ సర్ఫేస్ వంటివి నిర్మించనున్నారు.

## గంటకు 450 కి.మీ వేగంతో ప్రయాణించే బుల్లెట్ ట్రైన్‌ను ఆవిష్కరించిన చైనా



**బీజింగ్, డిసెంబరు 29:** చైనా వరుసగా ఆవిష్కరణలను ప్రపంచానికి చూపిస్తోంది. తాజాగా గంటలకు అత్యధికంగా 450 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగల బుల్లెట్ రైలును ప్రపంచానికి పరిచయం చేసింది. దీనిని సిఆర్450గా వ్యవహరిస్తోంది. గంటలకు 400 కిలోమీటర్ల వేగాన్ని అందుకొంది. ఈ రైల్ డిజైన్ చాలా నాజుగ్గా, బుల్లెట్ షేప్ ముక్కుతో ఉంటుందని చైనా రైల్వే వెల్లడించింది. ఇది అత్యధికంగా గంటకు 450 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలదని తెలిపింది. ఇది వినియోగంలోకి వచ్చే నాటికి ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన వాణిజ్య రైలుగా నిలుస్తుందని చెప్పింది. ఈ ట్రైన్ బీజింగ్ నుంచి షాంఘైకి కేవలం 2.5 గంటల్లోనే ప్రయాణించగలదు. గతంలో ఈ ప్రయాణానికి నాలుగు గంటల సమయం పట్టేది. ప్రస్తుతం చైనాలోని హైస్పీడ్ రైలు వ్యవస్థ అతిపెద్దది. మొత్తం 45,000 కిలోమీటర్ల మేరకు విస్తరించింది. ఈ యేడాది సెప్టెంబర్‌లోనే చైనా ప్రభు త్వరంగ రైల్వే సంస్థ సిఆర్450 ప్రొటోటైప్‌ను డిసెంబర్‌లో పరీక్షిస్తామని పేర్కొంది. చైనా 14వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. దీని కింద హైస్పీడ్ రైళ్లు, వంతెనలు, ట్రాక్‌లు, సొరంగాలు నిర్మించనున్నారు. ఈ రైలు బాడీ బరువు కేవలం 10 టన్నులు మాత్రమే. ప్రస్తుతం సిఆర్ 400 మోడల్ కంటే ఇది 12 శాతం తక్కువ. విద్యుత్తును కూడా 20 శాతం తక్కువగానే వినియోగించుకుంటుందని అధికారులు చెబుతున్నారు. ఇక గత మోడల్ కంటే అదనంగా 50 కిలోమీటర్ల అధిక వేగంతో ప్రయాణించగలదు. ఇంజిన్ పరీక్షల్లో ఇది అత్యధికంగా గంటలకు 453 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంది. చైనా రెండ్రోజుల క్రితమే ఆరో తరానికి చెందినదిగా చెబుతున్న జె 36 యుద్ధ విమానాన్ని ఆవిష్కరించింది. సిచువాన్ ప్రావిన్స్‌లోని చెంగ్డూలో దీనిని అభివృద్ధి చేసినట్లు భావిస్తున్నారు. దీనికి మూడు ఇంజిన్లు అమర్చినట్లు భావిస్తున్నారు. ఇది అమెరికాకు చెందిన ఎఫ్ 35, ఎఫ్ 22 రాప్టర్లను సవాలు చేయగలదని చెబుతున్నారు.



## రష్యాలోని కర్స్క్‌లో ఊచకోతకు గురవుతున్న ఉక్రెయిన్ సైనికులు

**కీవ్, డిసెంబరు 29:** రష్యాలోని కర్స్క్ ప్రాంతాన్ని అనూహ్య రీతిలో స్వాధీనం చేసుకున్న ఉక్రెయిన్ సైనికులు ఇప్పుడు అక్కడ ఊచకోతకు గురవుతున్నారు. రెండో ప్రపంచ యుద్ధం తరువాత రష్యాలో కొంత భూభాగాన్ని ఆక్రమించిన మొట్టమొదటి దేశం తమదేనన్న ఉక్రెయిన్ల మురిపెం ఆవిరైపోయింది. రష్యన్ల భీకర దాడి ఉక్రెయిన్‌ను గుక్కతిప్పుకోనివ్వడం లేదు. ఉక్రెయిన్ సైనికులు రష్యన్లను ఎదుర్కొనలేక పోతున్నారు. అలాగని వెనుదిరగలేక పోతున్నారు. మొత్తం 50,000 మంది రష్యన్, ఉత్తరకొరియా సైనికులు ఉక్రెయిన్ దళాలపై విరుచుకుపడుతున్నారు. వేల సంఖ్యలో ఉక్రెయిన్ సైనికులు చనిపోతున్నారు. మరెందరో గాయపడ్డారు. ఆగస్టులో కర్స్క్‌లో తాను ఆక్రమించిన 984 చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఇప్పుడు 40 శాతాన్ని ఉక్రెయిన్ కోల్పోయింది. తమ సైనికులు పోరాడటానికి నిరాకరిస్తున్నారని, ఉన్నతాధికారుల ఆజ్ఞలను సవాలు చేస్తున్నారని ఉక్రెయిన్ దళాల అధికారులు చెబుతున్నారు. మేము ఎక్కడున్నామో, రష్యన్లు ఎక్కడి నుంచి వచ్చిపడతారో కూడా అర్థం కావడం లేదు. మా అధీనంలో ఎంత భూమి ఉందో, రష్యన్ల చేతికి ఎంత భూభాగం వెళ్లిందో కూడా తెలియడంలేదని ఒక కమాండర్ వాపోయారు.

### మహాకుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు

## 11 భారతీయ భాషల్లో ఎఐ చాట్‌బాట్!



**లక్నో, డిసెంబరు 29:** మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ సైతం తన మన్‌కీ బాత్‌లో మహా కుంభమేళాను ప్రస్తావించారు. దీన్ని ఐక్యతా మేళాగా పేర్కొన్నారు. ఆధ్యాత్మికత, సంస్కృతి, భద్రత, ఆధునికతల మేళవింపుగా ఈ వేడుకను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు సాంస్కృతిక శాఖ తెలిపింది. భద్రత కోసం పారామిలిటరీ బలగాలు సహా 50 వేల మంది సిబ్బంది మోహరింపు. కృత్రిమ మేధ సాంకేతికతతో కూడిన 2700 కెమెరాల ఏర్పాటు. తొలిసారి అండర్‌వాటర్ డ్రోన్ల వినియోగం. పోలీస్‌స్టేషన్‌లలో సైబర్ హెల్ప్ డెస్క్‌లు, 56 మంది సైబర్ వారియర్ల బృందం అందుబాటులో. కుంభమేళా సమాచారం తెలుసుకునేందుకు 11 భారతీయ భాషల్లో ఎఐ చాట్‌బాట్ శస్త్రచికిత్స, రోగనిర్ధారణ సౌకర్యాలతో కూడిన తాత్కాలిక ఆసుపత్రులు.. ఏకకాలంలో 200 మందికి చికిత్స అందించగల భీష్మ క్యూబ్ ఏర్పాటు. నేత్ర కుంభ్ శిబిరం ద్వారా అయిదు లక్షల మంది యాత్రికులకు కంటి పరీక్షలు, మూడు లక్షలకు పైగా కళ్లద్దాల పంపిణీకి చర్యలు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు వేలాది టెంట్లు, షెల్టర్లతో మహా కుంభ్‌నగర్ ఏర్పాటు. గూగుల్ మ్యాప్స్‌తో అనుసంధానం. మార్గనిర్దేశం చేసేందుకు హిందీ, ఇంగ్లీష్, ప్రాంతీయ భాషలతో కూడిన 800 బోర్డుల ఏర్పాటు. 92 రోడ్ల పునర్నిర్మాణం, 17 ప్రధాన రహదారుల సుందరీకరణ పనులు. అదేవిధంగా 30 తేలియాడే వంతెనల నిర్మాణం. అవాంఛనీయ ఘటనలు జరిగితే సకాలంలో స్పందించేలా పకడ్బందీ ఏర్పాట్లు. అత్యాధునిక బహుళవిపత్తు ప్రతిస్పందన వాహనాల మోహరింపు. అగ్నిప్రమాదాలను కట్టడి చేసేందుకు నాలుగు ఆర్టిక్యులేటింగ్ వాటర్ టవర్స్ వాహనాలు అందుబాటులోకి. లైటింగ్ కోసం సౌరశక్తి, పునర్వినియోగ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, ఒకేసారి ఉపయోగించే ప్లాస్టిక్‌పై నిషేధం. దేశ సాంస్కృతిక వారసత్వం, వైవిధ్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయాగ్‌రాజ్‌లో కళాగ్రామ్ ఏర్పాటు.

## జమ్మూ కాశ్మీర్‌లో పైచేయి సాధిస్తున్న భద్రతా బలగాలు

### 2024లో 75 మంది ఉగ్రవాదుల హతం, పాక్ ముష్కరులే అధికం



**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** నిత్యం ఉగ్రపోరుతో సతమతమవుతున్న జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భద్రతా బలగాలు మరోసారి పైచేయి సాధించాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు పోలీసుల కాల్పుల్లో 75 మంది ఉగ్రవాదులు హతమవగా ఇందులో అత్యధికం పాకిస్తాన్ ప్రేరేపిత ముష్కరులేనని పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. అంతర్జాతీయ సరిహద్దు నియంత్రణ రేఖ వద్ద 17 మంది ఉగ్రవాదులు పోలీసు, మిలటరీ కాల్పుల్లో హతమయ్యారు. ఇదే సమయంలో కాశ్మీర్ లోయలో భద్రతా బలగాల ఎదురు కాల్పుల్లో 26 మంది హతమయ్యారు. ఇక కాశ్మీర్‌లో ఈ ఏడాది భద్రతా బలగాల కాల్పుల్లో ఎక్కువగా జమ్ము, ఉధంపూర్, కథువా, దోడా, రాజౌరిలలోనే ఉగ్రవాదులు మరణించారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ నుంచి కాశ్మీర్ లోయలో అక్రమంగా ఇక్కడ ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు అనేక మంది ఎన్‌కౌంటర్‌లో చనిపోయారు. ఇదే సమయంలోని బారాముల్లా, బందిపోరా, కుప్వారా, కుల్గాం జిల్లాలలో విదేశీ ఉగ్రవాదులు పలువురు పోలీసు, మిలటరీ కాల్పుల్లో హతమయ్యారు. ఈ తొమ్మిది జిల్లాలలో అత్యధికంగా బారాముల్లా జిల్లాలో అత్యధికంగా తొమ్మిది ఎన్‌కౌంటర్లు జరగగా 14 మంది విదేశీ ఉగ్రవాదులు హతమయ్యారు. బారాముల్లాలో ని ఊరీ సెక్టార్‌లో గల సబురా నాలా ప్రాంతం, మెయిన్ ఊరీ సెక్టార్, కమల్‌కోట్‌చ ఊరీ అంతర్జాతీయ నియంత్రణ రేఖ వెంబడి, చక్ తప్పర్ క్రిరి, నౌపోరా, హడిపోరా, సాగిపోరా, నాటర్ గామ్, రాజ్‌పూర్‌లోని లోయ ప్రాంతాలలో పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు పలుమార్లు మాటు వేసి మిలటరీ జవాన్లు, పారా మిలటరీ జవాన్లను దాడిచేసి హత్య చేశారు. దీనికి ప్రతీగా భద్రత బలగాలు, మిలటరీ బలగాలు సంయుక్తంగా ఈ ప్రాంతంలో కొంతకాలంగా గస్తీ నిర్వహిస్తూ ముష్కరులపై పైచేయి సాధించసాగాయి. ఇక ఈ ఏడాది జమ్మూ కాశ్మీర్‌లో 60 ఉగ్రదాడులు జరగగా 32 మంది పౌరులు, 26 మంది భద్రతా బలగాలతో పాటు మొత్తం 122 మంది మరణించారని జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగం వెల్లడించింది.

# నేటి రాత్రి బహుళ ప్రయోజనాల రాకెట్ ప్రయోగం

### రెండు ఉపగ్రహాలు, 24 పేలోడ్లతో నింగికి ఎగరనున్న పిఎస్ఎల్వి-సి60

### షార్‌లో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ పర్యటన

### రాకెట్ ప్రయోగ సన్నాహాలతో పాటు కీలక అంశాలపై చర్చ

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 29 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం బహుళ ప్రయోజనకారి అయిన పిఎస్ఎల్వి-సి60 రాకెట్ ప్రయోగానికి సిద్ధమయింది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ సిరీస్‌లో ఇది 62వ రాకెట్. ఈ సిరీస్‌లో ఇప్పటికి ఇన్ని ప్రయోగాలు జరిగినప్పటికీ ఏదో ఒక కొత్తదనాన్ని శాస్త్రవేత్తలు ఆవిష్కరిస్తూనే ఉన్నారు. ఈ సారి కూడా స్పెడెక్స్ ఉపగ్రహాలతో అంతరిక్షంలో సరికొత్త విన్యాసాలకు శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. రెండు ఆర్బిట్లలో ప్రవేశించే ఉపగ్రహాలు క్రమేణా దగ్గరై ఒకచోట అనుసంధానం చేయబడే ప్రక్రియ ఇస్రోకు కొత్తదే. ఈ విధంగా అంతరిక్షంలోకి చేరిన ఉపగ్రహాలు ఒక్కచోట చేరితే భవిష్యత్‌లో స్పేస్ స్టేషన్ నిర్మాణానికి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు ఆశిస్తున్నారు. అంతరిక్షంలో ఇస్రో స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్న తర్వాత మన ప్రయోజనాల కోసం ప్రయోగించే ఉపగ్రహాలన్నీ ఒక సమూహంగా చేరి విలువైన సమాచారం సేకరించి భూమికి అందిస్తాయని శాస్త్రవేత్తల ధీమా. ఈ స్పెడెక్స్ ఉపగ్రహాల తయారీలో కూడా ఇస్రో శాస్త్రవేత్తలు అత్యంత శక్తివంతమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అమర్చి ఉన్నారు. బెంగళూరు యుఆర్‌రావు శాటిలైట్ సెంటర్లో ఈ రెండు ఉపగ్రహాలను రూపొందించారు. ఒక్కొక్కటి 220 కిలోల బరువు ఉన్న స్పెడెక్స్ ఉపగ్రహాలు భూమికి 476 కిలోమీటర్ల అంతరిక్ష కక్ష్యలోకి ప్రవేశపెట్టేలా శాస్త్రవేత్తలు కృషి చేస్తున్నారు. మొదట స్పెడెక్స్-బి ఉపగ్రహం 909 సెకన్లకు రాకెట్ నుంచి విడిపోతుంది. అనంతరం మరో మూడు సెకన్ల వ్యవధిలోనే స్పెడెక్స్-ఎ విడిపోతుంది. ఈ రెండు ఉపగ్రహాలు విడిపోయిన తర్వాత కక్ష్యను మార్చుకుంటూ ఉపగ్రహాలు కిందికి దిగే ప్రక్రియ మొదలవుతుంది.



హీట్ షీల్డ్‌లో అమర్చిన రెండు స్పెడెక్స్ ఉపగ్రహాలు, రాకెట్ నాలుగవ దశ చుట్టూ ఏర్పాటు చేసిన 24 పేలోడ్లు

**అంతా పూర్తవడానికి 95 నిమిషాలు:** కీలక ఉపగ్రహాలు కక్ష్యలోకి చేరిన తర్వాత కక్ష్యను మార్చుకునే కార్యక్రమం ఈ సారి ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉంది. 15 నిమిషాలకు రెండు స్పెడెక్స్ ఉపగ్రహాలు విడిపోయిన తర్వాత ఈ కక్ష్య మార్పు ఉంటుంది. సుదీర్ఘ సమయం అనంతరం రెండుసార్లు ఆర్బిట్ మార్పులో నాలుగవ దశ అంటుకోవడం, మళ్లీ కటాఫ్, మళ్లీ స్టార్ట్, మళ్లీ కటాఫ్‌లతో నాలుగవ దశ భూమికి దగ్గరగా ప్రవేశిస్తుంది. ఈ తరుణంలో రాకెట్ శీర్షభాగంలో అమర్చిన 24 పేలోడ్లు అక్కడక్కడా విసిరి వేయబడతాయి. ఈ 24 పేలోడ్లు భూమికి దగ్గర కక్ష్యలోకి చేరి రాకెట్ ప్రయోగం పూర్తి కావడానికి 95 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. అయితే మనకు అత్యంత ముఖ్యమైన స్పెడెక్స్ ఉపగ్రహాలు కక్ష్యలో చేరిన వెంటనే ఈ ప్రయోగం దాదాపుగా విజయవంతమైనట్లే అని శాస్త్రవేత్తలు అంటున్నారు.

**స్ట్రాపాన్ బూస్టర్లు లేని ప్రయోగం:** ఉపగ్రహాల బరువు తక్కువగా ఉన్న కారణంగా పిఎస్ఎల్వి-సి60 స్ట్రాపాన్ బూస్టర్లు లేకుండా రూపొందించారు. ప్రయోగ సమయంలో 44.5 మీటర్ల ఎత్తు, 229 టన్నుల బరువు కలిగిన నాలుగు దశల పిఎస్ఎల్వి రాకెట్లో రెండు, నాలుగవ దశలు ద్రవ ఇంధనం కలిగి ఉంటాయి. ఒకటి, మూడవ దశలు ఇప్పటికే ఘన ఇంధనంతో నింపి ఉన్నారు. ఆదివారం రాత్రి 8.58 గంటలకు కౌంట్‌డౌన్ ప్రారంభించిన శాస్త్రవేత్తలు రెండు, నాలుగవ దశలలో ద్రవ ఇంధనం నింపే పనిలో నిమగ్నమయ్యారు. 25 గంటల కౌంట్‌డౌన్ అనంతరం సోమవారం రాత్రి 9.58 గంటలకు శ్రీహరికోటలోని మొదటి ప్రయోగ వేదిక నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లనుంది. ముందురోజే షార్‌ను చేరుకున్న ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కౌంట్‌డౌన్ సమయంలో ఇక్కడే ఉంటున్నారు. ఈ మధ్యలో ఆయన ప్రతిష్టాత్మకమైన గగన్‌యాన్ ప్రాజెక్టు గురించి సీనియర్ శాస్త్రవేత్తలతో సమావేశం కానున్నట్లు తెలిసింది. షార్‌లో త్వరితగతిన నిర్మాణం జరుగుతున్న గగన్‌యాన్ ప్రాజెక్టు కోసం తయారవుతున్న రాకెట్ హెచ్ఎల్వీఎం3-జి1ను సందర్శిస్తారు. మరో భారీ రాకెట్ ఎల్వీఎం3-ఎం5ను కూడా ఆయన సందర్శించే అవకాశం ఉంది. భవిష్యత్‌లో షార్‌కు వస్తున్న వివిధ ప్రాజెక్టుల గురించి షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్‌తో కూడా ఇస్రో ఛైర్మన్ సమావేశం కానున్నారు. 31వ తేదీ ఉదయం వరకు ఇస్రో ఛైర్మన్ షార్‌లోనే ఉండి అనంతరం తిరుగు ప్రయాణమవుతారని తెలిసింది. జనవరిలో జరిగే 100వ రాకెట్ ప్రయోగం జిఎస్ఎల్వి- ఎఫ్15కు దేశంలోని ప్రముఖులు విచ్చేసే అవకాశం ఉన్న కారణంగా ఈ సారి ఛైర్మన్ మూడురోజుల పాటు షార్‌లో ఉండి కొన్ని ఏర్పాట్లలో పాలుపంచుకుంటున్నట్లు స్పష్టమవుతోంది.

### భారత రాజ్యాంగంపై వినూత్న ప్రచారం చేపట్టిన కేంద్రం

## రాజ్యాంగం పీఠిక చదివి సర్టిఫికెట్ పొందే అవకాశం

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** భారత రాజ్యాంగం ఆమోదం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఓ వినూత్న ప్రచార కార్యక్రమం చేపట్టింది. ఈ చారిత్రక మైలురాయిని పురస్కరించుకుని, రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టిని, ఈ పవిత్ర గ్రంథం రూపకల్పనలో వారు చేసిన విశేష కృషిని ప్రజలకు ముఖ్యంగా యువతకు తెలియజేసేందుకు ప్రత్యేక వెబ్‌సైట్‌ను రూపొందించింది. ఈ విషయాన్ని ప్రధాని నరేంద్రమోడీ మన్‌కీబాత్‌లో ప్రస్తావించారు. రాజ్యాంగం పీఠికను చదివి ఆ వీడియోను రికార్డు చేసి వెబ్‌సైట్‌లో షేర్ చేయడం ద్వారా ఓ సర్టిఫికెట్‌ను పొందవచ్చు. ఈ క్యాంపెయిన్‌లో భాగస్వాములయ్యేందుకు వెబ్‌సైట్‌ను సందర్శించాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లో హోమ్ పేజీ కి వెళ్లగానే హమారా సంవిధాన్ హమారా స్వాభిమాన్ పేరుతో రాజ్యాంగ పీఠికను ఉంచారు. అక్కడ పార్టిసిపేట్ అనే బటన్‌పై క్లిక్ చేయడం ద్వారా ఎంచుకున్న భాషలో రాజ్యాంగ పీఠికను చదవవచ్చు. సర్టిఫికెట్ పొందాలంటే తొలుత వ్యక్తిగత వివరాలు ఎంటర్ చేయాలి. రాజ్యాంగ పీఠికను చదువుతున్న వీడియోను అక్కడే కెమెరా ఆన్ చేసి రికార్డు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత వీడియోను అప్‌లోడ్ చేసి సర్టిఫికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. హోమ్ పేజీలో నోయువర్ కాన్‌స్టిట్యూషన్ అనే ట్యాబ్‌నిక్లిక్ చేస్తే భారత రాజ్యాంగంలోని విభిన్నమైన అంశాలపై ప్రశ్నలుఅడిగి సమాధానాలు తెలుసుకోవచ్చు. కాన్‌స్టిట్యూషన్ అనే బటన్‌పై క్లిక్ చేస్తే రాజ్యాంగ ప్రతిని పొందవచ్చు. నచ్చిన భాషను ఎంచుకుని రాజ్యాంగాన్ని చదవవచ్చు. తెలుగులో 423పేజీలతో కూడిన రాజ్యాంగం పుస్తకాన్ని పొందవచ్చు. మేకింగ్ ఆఫ్ కాన్‌స్టి ట్యూషన్ అనే ట్యాబ్‌పై క్లిక్‌చేస్తే భారత రాజ్యాంగ రూపకల్పన కోసం రాజ్యాంగ సభలో జరిగిన చర్చలు, అనేక అరుదైన నివేదికలను చూడవచ్చు.

## ఒడిశా నుంచి బస్సులో గంజాయి చాక్లెట్ల తరలింపు: యువకుడి అరెస్టు

### సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో గోవా మద్యం పట్టివేత

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఒడిషా నుంచి ట్రావెల్స్ బస్సులో గంజాయి చాక్లెట్లు తరలిస్తున్న ఓ యువకుడిని కోదాడ వద్ద అబ్కారీ పోలీసులు అరెస్టు చేశారు, పట్టుబడ్డ యువకుడిని ఒడిషాకు చెందిన అనిల్ కుమార్‌గా గుర్తించారు. ఇతని వద్ద వెయ్యి గంజాయి చాక్లెట్లు స్వాధీనం చేసుకున్నారు. చూసేందుకు మామూలు చాక్లెట్లుగా వున్న గంజాయి చాకెట్లలో లోపలి భాగంలో చిన్న మోతాదులో గంజాయిని వుంచుతారు. కాగా ఈ చాక్లెట్లను అనిల్ కుమార్ తనకు బాగా నమ్మకం వున్న వ్యక్తులకు 30 రూపాయలకు ఒక చాక్లెట్ అమ్ముతున్నాడని తేలింది. నిందితుడిని రిమాండుకు తరలించారు. కాగా మరో ఘటనలో గోవా నుంచి హైదరాబాద్‌కు అక్రమ మద్యం తరలిస్తుండగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అబ్కారీ పోలీసులు పట్టుకున్నారు. గోవా నుంచి సికింద్రాబాద్ వస్తున్న వాస్కోడిగామ ఎక్స్‌ప్రెస్ రైలులో ఈ తనిఖీలు జరిగాయి. ఈ సందర్భంగా 43 మద్యం బాటిళ్లను పలువురు ప్రయాణీకుల వద్ద గుర్తించి వాటిని జప్తు చేశారు. మద్యం బాటిళ్లను అక్రమంగా తరలిస్తున్న వారిని అబ్కారీ సిబ్బంది అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

30-12Pg6exHMNWJQE.qxd:30-12Pg6exHMNWJQE.qxd 01/01/01 8:55 AM Page 1



# కాకినాడ తీరంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ల మృతి

## దుర్గంధంపై విచారణకు ఆదేశించిన డి.సిఎం పవన్



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్త ప్రతినిధి:** కాకినాడ తీరంలో ఇటీవల కాలంలో ఆలివ్ రిడ్లే తాబేళ్ళు మరణిస్తుండటంపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విచారణకు ఆదేశించారు. దీనిపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు సూచించారు. తాబేళ్ళు మృతి చెందడానికి గల కారణాలను తెలుసుకొని, కారకులపై చర్యలు తీసుకోవాలన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ చర్యలపై సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు.కాకినాడ వాకలపూడి ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న యూనివర్సల్ బయోఫ్యూయల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ నుంచి కాలుష్యకారక దుర్గంధం వెలువడడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత కొన్ని రోజులుగా సంస్థ నుంచి ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు విడుదల విషయంపై ఉప ముఖ్యమంత్రి పర్యావరణ, అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (పీసీబీ) ఛైర్మన్ కృష్ణయ్య, పీసీబీ కాకినాడ రీజనల్ ఆఫీసర్ శంకరరావుతో ఫోన్లో మాట్లాడారు. యూనివర్సల్ బయోఫ్యూయల్స్ సంస్థ కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటిస్తుందో? లేదో? పరిశీలించి తక్షణమే నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలకు వాయు కాలుష్య సమస్యలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాల మేరకు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు పరిశీలన చేపట్టారు నిబంధనలకు విరుద్ధంగా ముడి పదార్థాలు వాడుతున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఫలితంగా ఘాటైన, దుర్గంధపూరిత వాయువులు వెలువడుతున్నాయని తేలింది. దీనిపై మరింత లోతుగా తనిఖీలు చేస్తున్నట్లు అధికారులు తెలియచేశారు.

# కూచిపూడి నాట్యానికి ప్రభుత్వం చేయూత

## మంత్రి దుర్గేష్ హామీ

**విజయవాడ, డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** కూచిపూడి నృత్యం అజరామరంగా విరాజిల్లే విధంగా చేసే బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందని పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. . కృష్ణా జిల్లా మొవ్వ మండలం కూచిపూడి గ్రామంలో ఆదివారం శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో చిత్రపటాలను సందర్శించి, నూతన స్థూపాన్ని ఆవిష్కరించారు.అనంతరం నృత్య ప్రదర్శనలు వీక్షించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, మైన్స్ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామ కృష్ణం రాజు, స్థానిక ఎమ్మెల్యే వర్లకుమార్ రాజు కల్చరల్ కమిషన్ చైర్ పర్సన్ తేజస్వి పొడపాటి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచంలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు చేసిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాటాడారు. 50 అడుగుల ఏకశిలపై కూచిపూడి నృత్య భంగిమలతో పతాకాన్ని ప్రపంచానికి సమర్పించడం అద్భుతమని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కూచిపూడి నృత్యం ఆవిర్భవించిన ఏపీలో ఆదరణ లేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. మనది అని చెప్పుకొని సాంస్కృతిక, సాంప్రదాయ కళలు అంతరించిపోకుండా చూసుకునే బాధ్యత అందరిపై ఉందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. కూచిపూడి నృత్యాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే బాధ్యత జిల్లా వాసిగా తాను తీసుకుంటానని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు కళల గురించి ఎప్పుడు మాట్లాడిన నోటి వెంట ముందుగా వచ్చేది కూచిపూడి గురించే అని గుర్తుచేశారు. కూచిపూడి నృత్య కళాకారులను ప్రోత్సహించేలా... ప్రభుత్వ ఉద్యోగాల్లో వారికి అవకాశం కల్పించేలా కార్యాచరణ రూపొందిస్తామని అన్నారు.



సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠంలో చిత్రపటాల ప్రదర్శన ప్రారంభిస్తున్న మంత్రి దుర్గేష్, ఉప సభాపతి రఘురామకృష్ణ రాజు

రాష్ట్రంలోని అన్ని శాఖల సమన్వయంతో, స్థలాలు కేటాయించి కూచిపూడి క్షేత్రాల ఏర్పాటుతో భావితరాలకు కూచిపూడి నృత్యాన్ని చేరువ చేసేందుకు కృషి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

ఆంధ్ర సాంప్రదాయ నృత్య కళ కూచిపూడిని అత్యున్నత స్థాయికు తీసుకెళ్లడంలో ఎందరో మహానుభావులు తమ జీవితాలను అంకితం చేశారని ఏపీ డిప్యూటీ స్పీకర్, ఉండి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కనుమూరు రఘురామకృష్ణంరాజు వ్యాఖ్యానించారు. మూడు దశాబ్దాల క్రితం సిద్ధేంద్ర యోగి క్షేత్రం మీదుగా ఆవిర్భవించిన కూచిపూడి నృత్యం నేడు ప్రపంచవ్యాప్తంగా దశదిశలా విరాజిల్లుతుందని తెలిపారు. భాషకు, సంస్కృతికి ప్రాధాన్యత ఇచ్చే ప్రజలు ప్రపంచవ్యాప్తంగా ఉన్నారని చెప్పారు. దురదృష్టవశాత్తు మన భాషను, సంస్కృతిని, సాంప్రదాయాన్ని అంతం చేసే ప్రభుత్వమే ఐదేళ్లుగా ఉందని నాలాంటి వాళ్లు ఎంతో బాధపడే వాళ్లమని.. కానీ నేడు వాటిని కాపాడే ప్రభుత్వం రావడం ఎంతో సంతోషకరంగా ఉందని రఘురామకృష్ణం రాజు పేర్కొన్నారు.

# నేడు కొత్త డిఆర్ఎం బాధ్యతలు స్వీకరణ

## బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ పాసింజర్ రైలును తక్షణమే పునరుద్ధరించాలి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 29,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్గా నియమితులైన చంద్రశేఖర్ గుప్తా నేడు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా ఆయన రాకకై డివిజన్ పరిధిలోని కీలకమైన పలు సమస్యలు పరిష్కారం కోసం ఎదురు చూస్తున్నాయి. ముఖ్యంగా రాష్ట్ర పునఃర్వ్యవస్థీకరణ అనంతరం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రాకపోకలు సాగించే ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. కానీ డిమాండ్ సరిపడా రైళ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోవిడ్-19 మహమ్మారిలో రద్దు చేసిన బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య నడిపిన పాసింజర్ 57333/34పాసింజర్ రైలు సర్వీసులను తక్షణమే పునరుద్దరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. అలాగే విజయవాడ-హుబ్లీ-విజయవాడ మధ్య తిరిగే 17225/26 అమరావతి ఎక్స్ప్రెస్కు ఈ ఏడాది జనవరి 12నుంచి నర్సాపురం వరకు పొడిగించారు. కానీ స్లీపర్,జనరల్ క్లాస్ బోగీలను మాత్రం పెంచుకోవడంతో డిమాండ్ తగినన్ని బోగీలు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంతకల్లు మీదుగా తిరిగే రైలు సర్వీసులను గుత్తి మీదుగా మళ్లించడంతో గుంతకల్లుకు వచ్చే రైళ్ల సంఖ్య తగ్గడంతో రైల్వే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కోట్ల రూపాయల



బడ్జెట్ గల స్థానిక డివిజనల్ రైల్వే ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంక్,గుండెజబ్బుల నిర్ధారణకు సంబంధించిన 2డి ఇకో,సిటి,ఎంఆర్ఐ స్కానింగ్లాంటి పరికరాలు/సదుపాయాలు లేకపోవడంతో వీటికై కర్నూలు, అనంతపురం,హైదరాబాద్లకు వెళ్లాల్సిన పరిస్థితి. గుంతకల్లు రైల్వే స్టేషన్లో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం రాకపోకలు సాగించే ప్రయాణికులు ముఖ్యంగా వృద్దులు,హృద్రోగ పేషెంట్లు,గర్భిణిస్త్రీలు రిటైరింగ్ రూములకు వెళ్లేందుకు లిఫ్ట్ సౌకర్యం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం ఒకటవ నెంబర్ ప్లాట్ఫాంలో లిఫ్ట్ సదుపాయం ఎలాగో ఉంది. ఈ లిఫ్ట్ నుంచి రిటైరింగ్ రూములకు వెళ్లేందుకు కనెక్టివిటీ లేదు. 25మీటర్ల పాత్ వే ఏర్పాటు చేస్తే సమస్య పరిష్కారం అవుతుంది. ప్రతి ఏటా కొత్త రైలు సర్వీసులు వస్తున్న అందుకనుగుణంగా సిబ్బంది సంఖ్య లేదు. ఖాళీల సమస్య సరే సరి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కరించవలసిన బాధ్యత నేడు డిఆర్ఎంగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న చంద్రశేఖర్గుప్తాపై ఎంతైనా ఉంది.


# డ్రోన్ల ద్వారా సూక్ష్మ పోషకాల పిచికారీ



**విజయవాడ,డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతిని హరిత రాజధానిగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కార్యచరణను చేపట్టింది. ప్రభుత్వం ఆధునిక పద్ధతులను అవలంబిస్తోంది. సీడ్ యాక్సెస్ రహదారి వెంట ఉన్న బఫర్ జోన్ లో పది కిలోమీటర్ల పచ్చదనాన్ని సీఆర్ డీఏ అధికారులు గతంలో అభివృద్ధి చేశారు. డ్రోన్ల ద్వారా పచ్చదనం పరిరక్షణ ప్రయోగం ఫలితాన్ని ఇచ్చింది. సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న చెట్లపై సూక్ష్మ పోషకాలను పిచికారి చేశారు. దీంతో ఇకపై ఇదే విధంగా డ్రోన్ల సాయంతో సమర్థంగా పర్యవేక్షించాలని ఏడీసీ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నిర్ణయించింది. అందుకు అనుగుణంగా ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీటి పర్యవేక్షణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తోంది.రాజధానిలో డ్రోన్లతో పచ్చదనం, పరిరక్షణ పెంచే ప్రక్రియను సీఆర్ డీఏ అధికారులు ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. అమరావతి లోని సీడ్ యాక్సెస్ రహదారి పక్కనే ఉన్న చెట్లకు డ్రోన్ల ద్వారా సూక్ష్మ పోషకాలు అందించేందుకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ అధికారులు నిర్ణయించారు. రాజధానిలో సీడ్ యాక్సెస్ రోడ్డు వెంట ఉన్న బఫర్ జోన్లో గతంలో టీడీపీ ప్రభుత్వం 10 కి.మీ మేర పచ్చదనాన్ని అభివృద్ధి చేసింది. ఆ తర్వాత వచ్చిన వైఎస్సార్సీపీ సర్కారు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో చెట్లు ఎండిపోయాయి. అమరావతి పునర్నిర్మాణ పనులను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఇందులో భాగంగా పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు ప్రారంభించింది. డ్రోన్లను విస్తృతంగా ఉపయోగించుకోవాలన్న సీఎం చంద్రబాబు ఆలోచనల మేరకు ఏడీసీ సీఎండీ లక్ష్మీపార్థసారథి రాజధానిలో పచ్చదనం పరిరక్షణకు ఉపయోగించాలని నిర్ణయించారు. ప్రయోగాత్మకంగా దాదాపు కిలోమీటరు మేర చెట్లపై డ్రోన్ సాయంతో పోషకాలను పిచికారీ చేయించారు. దీని వల్ల చాలా సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఒక్కో డ్రోన్ సుమారు 25 నిమిషాలు నిర్విరామంగా గాలిలో ఎగురుతూ పోషకాలు పిచికారీ చేస్తోంది. గంటకు దాదాపు 36 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. త్వరలో అమరావతిలో నిర్మించనున్న ప్రధాన రహదారులపై అభివృద్ధి చేయనున్న పచ్చదనం సంరక్షణకూ డ్రోన్లను వినియోగించనున్నారు.

# ఆ కేసులు తప్పని నిరూపించుకుని గడ్డం తీసుకుంటా

## తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే జెసి ప్రభాకర్‌రెడ్డి



**అనంతపురం, డిసెంబరు 29 ప్రభాతవార్త బ్యూరో** వైసీపీ హయాంలో ఎన్నో తప్పుడు కేసులు పెట్టి నన్ను ఇబ్బందులకు గురి చేశారని అందుకే నేను గడ్డం పెంచుతున్నాను ఊరికే కాదు, నా తప్పులు లేవని నిరూపించుకున్న రోజు నేను గడ్డం తీసేస్తానని తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, ప్రస్తుత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్‌రెడ్డి వెల్లడించారు. మాజీ మంత్రి పేర్ని నాని, వైసీపీ హయాంలో మా మీద ఎన్నో తప్పుడు కేసులు పెట్టించారని ఇప్పుడు దొంగ ఏడుపులు ఏడుస్తున్నాడని పేర్ని నానిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. ఆదివారం అనంతపురంలోని లక్ష్మినగర్‌లోగల తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో జెసి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఆడవాళ్ల గురించి నువ్వా మాట్లాడేది.. మర్చిపోయావా పేర్ని నాని అంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై జెసి ప్రభాకర్‌రెడ్డి విరుచుకు పడ్డారు. వైసీపీ హయాంలో ట్రాన్స్‌పోర్ట్ వాహనాలకు సంబంధించి తనపై నమోదైన కేసులను చూపుతూ జెసి ప్రభాకర్‌రెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ హయాంలో మామీద కేసులు పెట్టినప్పుడు మాకు ఆడవాళ్లు, కుటుంబం లేదనుకున్నావా అంటూ ఆయన పేర్ని నానిని ప్రశ్నించారు. నేను కూడా మీ ఆడవాళ్ల గురించి మాట్లాడగలను, అయినా సభ్యతతో మాట్లాడటం లేదు. విక్టోరియా ఎవరు బందరు, మచిలీపట్నంలో అడిగితే చెబుతారని ఆయన ఆరోపించారు. వైసీపీ హయాంలో నామీద, నా భార్య, కొడుకు, కోడలుపై మీరు కేసులు పెట్టడం కనపడలేదా అని ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. మా తల్లి భువనేశ్వరి ఎక్కడా బయట కనపడలేదు, మీరు బయటకు వచ్చేలా చేశారని ఆయన చెప్పారు. తమ నేత చంద్రబాబు వయస్సును కూడా చూడకుండా టైం కూడా ఇవ్వకుండా అర్ధరాత్రి అరెస్టు చేశారు కదా అంటూ జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడు అని ఎన్నో సార్లు నీవు అనలేదా అంటూ ఆయన మాజీ మంత్రి పేర్ని నానిని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ లీగల్‌గా పెళ్లి చేసుకున్నారు. నీ గురించి చెబితే చాలా ఉంది. నీ బ్యాటరీ సరిగా లేదు, మీ ఆడాళ్ల గురించి నేను మాట్లాడనని ఆయన వెల్లడించారు.

# కల్తీ లేని, రుచికరమైన ఆహారాన్ని అందించండి

## చిరు వ్యాపారులు, వీధి విక్రయదారులకు కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్ పిలుపు

**తిరుపతి కలెక్టరేట్, డిసెంబరు 29 ప్రభాతవార్త :** కల్తీ లేని రుచికరమైన ఆహార పదార్థాలను ఆహార ప్రియులకు అందించాల్సిన బాధ్యత తినుబండారాల విక్రయదారులు, వీధి విక్రయ,చిరు వ్యాపారులపై ఉందని కేంద్ర ఆయుష్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సహాయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ తెలియజేశారు. స్థానిక తిరుపతి కలెక్టరేట్‌లో ఆదివారం ఉదయం ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఏఐ) భారత ప్రభుత్వ ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వశాఖ, ఏపీ ఆహార భద్రత ప్రమాణాల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఆహార భద్రత, ప్రమాణాలపై తినుబండారాల చిరువ్యాపారులు, వీధి వ్యాపారులకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడుతూ ప్రసిద్ధ తిరుమల శ్రీవారు కొలువైన తిరుపతి పుణ్యక్షేత్రం నందు వీధి వ్యాపారుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దేశంలో అమృత్ కాల్ సమయం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కొనసాగుతోందన్నారు. ప్రాజెక్టు క్లీన్ స్ట్రీట్ ఫుడ్ ఇనిషియేటివ్‌లో భాగంగా ప్రజలకు శుచికరమైన, నాణ్యమైన ఆహారం అందించడమే లక్ష్యంగా వీధి, చిరు వ్యాపారస్తులకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలు చేపట్టి వారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా 100 స్ట్రీట్స్ ఫుడ్ హబ్స్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, అందులో కడప, తిరుపతి, విజయవాడ, విశాఖ పట్నం జిల్లాల్లో ఏపి రాష్ట్రానికి కేటాయించడం జరిగిందని తెలిపారు.

ఇందులో భాగంగా వీధి, చిరు వ్యాపారులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేసుకుని లైసెన్సులు పొందవచ్చునని సూచించారు. అనంతరం వీధి, చిరు వ్యాపారులతో ఆయన ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారితో గ్రూపు ఫోటో తీసుకున్నారు.



వీధి, చిరు వ్యాపారులతో కేంద్ర సహాయ మంత్రి ప్రతాప్‌రావ్ జయదేవ్

ఈ కార్యక్రమంలో సౌత్ రీజనల్ డైరెక్టర్ పంచమ్ జాయింట్ ఫుడ్ కంట్రోలర్ ఐపీఎం ఏపీ ఎన్. పూర్ణ చంద్రరావు, తెలంగాణ డెప్యూటీ డైరెక్టర్ బాలు నాయక్, తిరుపతి జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వెంకటేశ్వరరావు, ట్రైనర్ డాక్టర్ ఆంజనేయులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు మద్దిలేటి, జగదీష్, నర్మద, తదితరులు పాల్గొన్నారు.

# రికార్డు స్థాయిలో రాహుకేతు దోష నివారణ పూజలు



**శ్రీకాళహస్తి,డిసెంబరు 29 ప్రభాతవార్త:** 'బాబోయ్ ఇదేక్కడి జనం. వరుస సెలవులతో శ్రీకాళహస్తీశ్వరాయం కిట కిట.' ముఖ్యంగా సన్నిధివీధిలోని నాల్గవ గేటు వద్ద పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.ఆదివారం 5వేల పూజలు జరగటం గమనించదగ్గ విషయం. సాధారణంగానే శ్రీకాళహస్తీశ్వరాలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో హాజరౌతారు. అయితే వరుస సెలవులతో రెండు రోజులుగా ఆలయం భక్తులతో కిట కిట లాడుతుంది. అధికారిక సమాచారం మేరకు ఆదివారం సుమారు 30వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు రికార్డు.శివరాత్రిని మరపించాయి.ఏ గేటు నుంచి చూసినా చీమల దండులా భక్తులు స్వామి అమ్మవార్ల దర్శనాలకు పూజలకు బారులు తీరారు.

**రికార్డు స్థాయిలో పూజలు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న రాహుకేతుదోష నివారణ పూజలకు విశేష స్పందన వస్తుంది.ఈనేపథ్యంలో శనివారం ఆలయంలో రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారిసంఖ్య 2831 ఉంది, కాగా రూ.750ల టిక్కెట్లుకొనుగోలు చేసి పూజలు చేసుకున్న వారి సంఖ్య 1041 రూ.1500 టిక్కెట్లు కొనుగోలు చేసిన వారి సంఖ్య 296, రూ.2500 టిక్కెట్లతోపూజలు చేసుకున్నవార 282, రూ.5000ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారు 102 మంది పూజలు చేయించుకున్నారు. కాగా అభిషేకాలు కూడా గణనీయంగా జరిగినట్లు అధికారులుప్రకటించారు. అభిషేకాలు 100 జరుగగా సాయంత్రం నిర్వహించే మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 37 ఇక శనీశ్వరాభిషేకాలు 232 జరిగాయి. ప్రత్యేక దర్శన టిక్కెట్లు 6422 ప్రసాదాలు సుమారు 30 వేలు అమ్మకాలు జరిగాయి.

**సన్నిధివీధిలో గందరగోళం:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల పరిస్థితి సన్నిధివీధిలో గందరగోళంగా మారుతుంది. వాస్తు రీత్యా ఈ ఆలయం అప్రదిక్షణ క్షేత్రం. కాబట్టి శాస్త్ర ప్రకారం బిక్షాల గాలిగోపురం నుంచి భక్తులు ప్రవేశించాలి. అయితే కొందరు అధికారుల తీరుతో దర్శనాలను నాల్గవగేటు నుంచి వస్తున్నారు. విఐపిలుకూడా ఇదే దారిలో వస్తున్నారు. దాంతో నాల్గవ గేటు వద్ద పరిస్తితి ఆగమ్యగోచరంగా మారుతుంది. ఇక్కడ ఓ వైపు బస్సులు, మరో వైపు విఐపిల వాహనాలతో కిట కిట లాడుతున్నాయి. ఇక ఆటోలు వ్యాపారాల కోసం ఇక్కడ తిష్టవేయటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. మాస్టర్ ప్లాన్ అమలులో ఆలయానికి దక్షిణం వైపు ఉన్న స్థలాలనుసేకరిస్తామని అధికారులు చెబుతున్నారు.ఇది జరిగితే తప్ప ఇక్కడ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం ఉండదు.

# దుర్గమ్మకు 3కిలోల వెండి కానుక

**ఇంద్రకీలాద్రి, డిసెంబరు 29, ప్రభాతవార్త :** దుర్గమ్మవారికి ఆదివారం వినుకొండకు చెందిన ఎంవి ఫణీంద్ర, కుటుంబసభ్యులతో కలిసి 3కిలోల బరువైన 5 వెండి బార్లను కానుకగా అందించారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేష వస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**భక్తుల రద్దీ:** ఇంద్రకీలాద్రి ప్రాంగణంలో ఆదివారం సందర్భంగా పెద్ద ఎత్తున భక్తుల రద్దీ నెలకొంది. శ్రీ అమ్మవారి నిత్యార్జిత సేవలైన శాంతికళ్యాణం, లక్ష కుంకుమార్చన, ఖడ్గమాలార్చన, చండీహోమం, తదితర సేవల్లో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ ఇఓ కెఎస్ రామారావు ఆలయ ప్రాంగణమంతా పర్యటిస్తూ ఎప్పటికప్పుడు భక్తుల రద్దీకి తగ్గట్లుగా నిర్ణయం తీసుకుని త్వరితంగా దర్శనమయ్యేలా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఓ రత్నరాజు ఎం రత్నరాజు కూడా పాల్గొని భక్తుల రద్దీని పరిశీలించి సౌకర్యాలను పరిశీలించారు.

**వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో ఆదివారం వేదోక్తంగా సూర్యఉపాసన సేవను నిర్వహించారు.

**నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మవారి ఆలయంలో జరిగే శాశ్వత నిత్యాన్నదాన పథకానికి రు1లక్షను, 1009 గ్రాముల వెండి బార్లను విరాళంగా ఇఓ కెఎస్ రామారావుకు ఆదివారం మదనపల్లికి చెందిన వి మురళీధర్ అందించారు. దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సేవలో విఐపిలు:** రాష్ట్ర హైకోర్టు



న్యాయమూర్తి జస్టిస్ బి ఎస్ భానుమతి ఆదివారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అలాగే దుర్గమ్మవారిని ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**దుర్గమ్మ సన్నిధిలో నృత్యనీరాజనం:** దుర్గమ్మవారి ఆలయంలో ఆదివారం జరిగిన నృత్యనీరాజనం భక్తులను అలరించింది. హైదరబాద్‌కు చెందిన అపర్ణ ధూళిపాళ నేతృత్వంలో 10 మంది శిష్యబృందం ప్రదర్శించిన జయము, జయము, జయజయదుర్గే తరంగం, నాట్యహేల, కందళాయతాక్షి, థిల్లానలు అద్భుత ప్రశంసలందుకుంది.

# పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ హరినాథ్ బాబు ప్యానల్ ఏకగ్రీవం

**విజయవాడ.డిసెంబరు 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ పే అండ్ అకౌంట్స్ (వర్క్స్ ఎకౌంట్స్) ఎంప్లాయిస్ అసోసియేషన్, అమరావతి రాష్ట్ర సంఘం ఎన్నికలలో ఆర్ఎస్ హరినాథ్ బాబు మరియు రమణారెడ్డి ప్యానల్ కూడిన 15 మంది రాష్ట్ర కార్యవర్గ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘ అధ్యక్షుడు ఎన్నికల అధికారి ఏ విద్యాసాగర్ ప్రకటించారు. స్థానిక గాంధీనగర్ ఎన్జీవో హోమ్ లో జరిగిన ఎన్నికల కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన ఏ విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పే అకౌంట్స్ ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారని, మొత్తం 15 పోస్టులకు ఎన్నిక జరిగిందని 15 పోస్టులకు గాని ఆర్ఎస్ హరినాథ్ పానాలకు చెందిన 15 మంది సభ్యులు మాత్రమే నామినేషన్ వేసినందున ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు ప్రకటిస్తున్నామని తెలిపారు. ఎన్నికల ప్రకటనకు ముందు రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ఉద్యోగులతో రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా శాసన మండలి సభ్యులు మాజీ ఎన్జీవో సంఘ రాష్ట్ర అధ్యక్షుడు పి అశోక్ బాబు వ్యవహరించారు.



పే అండ్ అకౌంట్స్ ఆఫీస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గంతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఎన్జీవోస్ నాయకుడు విద్యాసాగర్

ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలపై దృష్టి సారిస్తామని వాటి అన్నిటిని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్తామని అధ్యక్షుడు ఆర్ఎస్ హరినాథ్ ఆధ్వర్యంలో అసోసియేషన్ యొక్క సమస్యలన్నీ ఈ మూడు సంవత్సరాల్లో పరిష్కారం అవుతాయి అన్న ఆశ భావన వ్యక్తం చేశారు. ఎన్నికల కార్యక్రమం తర్వాత ఎన్నికకాబడిన సభ్యులందరితో ఎన్నికల అధికారి, సహాయ ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్య క్రమానికి సహాయ ఎన్నికల అధికారిగా ఎన్టీఆర్ జిల్లా ఎన్జిజీవో సంఘ కార్యదర్శి డి సత్యనా రాయణ రెడ్డి ఎన్నికల పరిశీలకుడిగా టి గోపాల కృష్ణ వ్యవహరించారు.

# విఆర్ఓల సమస్యలను పరిష్కరించాలి: భూపతి రాజు

**విజయవాడ, డిసెంబరు 28, ప్రభాతవార్త:** ఇతర శాఖాధికారుల పెత్తనంపై తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఏపి గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు లు తెలిపారు. పెరిగిన పనివత్తిడి వల్ల పలువురు విఆర్ఓలు మరణిస్తున్నారని, విఆర్వోలపై పని వత్తిడి తగ్గించాలన్నారు. విజయవాడలో మీడియాతో ఆయన ఆదివారం మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ డైరెక్టర్ బయోమెట్రిక్ ద్వారా జీతాల చెల్లింపుపై ఇచ్చిన మెమోను నిలిపేయాలన్నారు. గ్రేడ్1, 2 విఆర్వోలకు ఛీఫ్‌సెక్రటరీ ఇచ్చిన ఏపి ఎఫ్ఆర్ఎస్‌లో గ్రామ రెవెన్యూ అధికారుల బయోమెట్రిక్ వేసుకునే లా ఆదేశాలివ్వాలన్నారు. ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టుల్లో అర్హులైన విఆర్వోలను నియమించాలని, ఖాళీగా వున్న 1200 గ్రేడ్1 విఆర్వో పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చేశారు. గ్రామ వార్డు సచివాలయ వ్యవస్థ నుండి విఆర్వోలను వేరుచేసి, ప్రతి గ్రామ చావిడిల్లో వున్న విఆర్ఓ కార్యాలయాలను పునరుద్దరించి అక్కడ విధులు నిర్వహించే సదుపాయాలు కల్పించాలని, రెవెన్యూ లైన్ డిపార్ట్‌మెంట్‌కు విఆర్ఓలను బదిలీ



మీడియాతో మాట్లాడుతున్న భూపతిరాజు రవీంద్రరాజు

చేయడం గురించి నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. గ్రేడ్1, 2 విఆర్వోలకు డిడిఓ గా తహసీల్దార్ వుండేలా నిర్ణయం తీసుకోవాలని, విఆర్వోలు ఖర్చుచేస్తున్న బిల్లులకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికలహామీ మేరకు ఉపముఖ్యమంత్రి సిపిఎస్ పై శాశ్వత పరిష్కారం చేయాలని, తదితర తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యాక్షులు మిరియాల లక్ష్మినారాయణ, బి మురళీకృష్ణ, రాష్ట్ర ఇసి మెంబర్ ఎం అప్పలనాయుడు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎల్ రాధాకృష్ణ, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ జెఎస్‌వి చైతన్య, కృష్ణాజిల్లా ప్రెసిడెంట్ అర్జునరావు, అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



ఆదివారం స్వామి వారి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

## కన్నులపండువగా కొమురవెల్లి మల్లన్న కళ్యాణోత్సవం

**స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించిన ఆలయ అర్చకులు**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి/ కొమురవెల్లి, డిసెంబరు 29, ప్రభాతవార్త:** భక్తుల కొంగు బంగారం కొమురవెల్లి మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి క్షేత్రంలో ఆదివారం ఉదయం 10.45 నిమిషాలకు కనుల పండువగా జరిగింది. స్వామివారి కళ్యాణానికి ప్రభుత్వ తరపున ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు ఆలయ అర్చకులు సమర్పించారు. దేవాలయ ప్రాం గణంలోని తోటబావి వద్ద ఏర్పాటు చేసిన కల్యాణ వేదిక వద్ద వైదికుల మంత్రోచ్ఛారణలు, భాజాభజంత్రీలతో స్వామివారి కల్యాణాన్ని వెండి సింహా సనంపై కన్నుల పండువగా నిర్వహించారు. స్వామివారి కల్యాణాన్ని తిలకిం చడానికి రాష్ట్ర నలుమూల నుంచి కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి భక్తజనం వేలాదిగా మల్లన్న దేవాలయానికి తరలివచ్చారు. ఆలయ పరిసర ప్రాంతాలు మల్లన్న శరణుశరణు అంటూ జయజయధ్వానాలు, స్వామి నామస్మరణతో మార్మోగాయి. స్వామివారి కల్యాణోత్సవాన్ని వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. గర్భాలయంలో స్వామి కళ్యాణం నిర్వహిం చగా స్వామి తరపున పడిగన్నగారి వంశస్థులు మల్లేశం బాలమణి, అమ్మ వార్ల తరపున మహాదేవుని వంశస్థులు మహాదేవుని రవిసింధుజ కన్యాదానం స్వీకరించారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను అర్చ కులు ఆలయ నుంచి పోలీసు బొమ్మ, రాతిగీరలు, ఆలయ పరిసరాలలో ఊరేగించారు. మేళ తాళాలు, కోలాటాలు, డెక్క భజనలు, వేద పాఠశాల విద్యార్థుల శివ కీర్తనలు, ఆలయ అర్చకుల మంత్రోచ్చారణలతో కళ్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. అమ్మవారి తరపున మహాదేవుని భాస్కర్ శ్రీలత, స్వామి వారి తరపున పడిగన్న అంజనేయులు అర్చన కన్యాదానం స్వీకరించారు. వీరశైవ ఆగమ పండితులు, పురోహితులు, నందుల మఠం శ్రీశైలం సిద్దాంతి స్వామిలతోపాటు ఆగమ పాఠశాల వేదపండితులు, విద్యార్థులు స్వామివారి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపి కిరణ్ కుమార్‌రెడ్డి, జనగామ ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డి, వైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ కాల్వ సుజాత, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా మంత్రులు, జిల్లా కలెక్టర్ ఎవరూ కళ్యాణానికి హాజరుకాకపోవడంతో ఆలయ అర్చకులే స్వామి వారికి ప్రభుత్వపక్షాన పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.



## రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక ఎన్నికలు నిర్వహిస్తే యుద్ధమే

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య డిమాండ్**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలలో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక చట్టం తీసుకురావాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. రిజర్వేషన్లు పెంచకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై యుద్ధమే చేస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం కాచిగూడలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కోఆర్డినేటర్ గ్యాగ అరుణ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన బీసీ సంఘాల రాష్ట్ర స్థాయి సమావేశానికి ఆర్.కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న విధంగా స్థానిక సంస్థ లలో బీసీ రిజర్వేషన్లను 20 నుంచి 42 శాతానికి పెంచాలన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లుకై రాష్ట్ర ప్రభుత్వం అఖిలపక్ష బృందాన్ని ఢిల్లీకి పంపి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. పూర్తిస్థాయిలో జనాభా లెక్కలు సేకరించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

## సందేహం లేదు... రాబోయేది గులాబీ జెండా శకమే

**నిజామాబాద్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో రాబోయేది గులాబీ జెండా శకమేనని, అందులో ఎలాంటి సందేహం లేదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చాల రోజుల తర్వాత ఆమె నిజామాబాద్ పర్యటన చేశారు. ఆదివారం అక్కడ జరిగిన బహిరంగసభలో మాట్లాడిన ఆమె.. రాబోయే స్థానిక ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానేనని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసాపై ప్రభుత్వం మాట్లాడటం లేదని, గురుకులాలను నడపడానికి కూడా ప్రభుత్వానికి చేతకావడం లేదని మండిపడ్డారు. గురుకులాలను సక్రమంగా నిర్వహించలేక ఇప్పటికే 57 మంది పిల్లలను పొట్టనపెట్టుకున్నారని కవిత విమర్శించారు. ఇంకా ఎంత మందిని పొట్టనపెట్టుకుంటారని ప్రశ్నించారు. ఉద్యోగాల పేరిట సీఎం రేవంత్ రెడ్డి యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. ఇప్పటివరకు కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్లకే పరీక్షలు నిర్వహిస్తోందని ఎద్దేవా చేశారు. ఆటో కార్మికులకు ఇబ్బందులు తలెత్తేలా ఉచిత బస్సు సౌకర్యం కల్పించి, ఉచిత సదుపాయం కల్పించిన ఆర్టీసీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను తగ్గించారని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి... ఏపీ సీఎం చంద్రబాబు శిష్యుడని అన్నారు. రేవంత్ సర్కార్ తెలంగాణ తల్లి స్థానంలో కాంగ్రెస్ మాతను ఏర్పాటు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మని పాట్యమీద కొట్టడమే కాదని, మన సంస్కృతిపై కూడా దాడి చేస్తున్నదని విమర్శించారు.

ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని నిర్బంధాలకు పాల్పడినా భయపడే ప్రసక్తే లేదని, మళ్లోకసారి నిజామాబాద్ దమ్ము చిమ్మితో సీఎం రేవంత్ రెడ్డికి రుచి చూపిద్దామని కవిత పిలుపునిచ్చారు. అనేక ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా పిడికిలి ఎత్తి, అన్నీ ఎదిరించి వచ్చానని, తాను నిప్పులాంటి నిజామాబాద్ బిడ్డనని, దేనికీ భయపడనని అన్నారు. తాను ఏ తప్పు చేయలేదని, కాబట్టి భయపడే ప్రసక్తే లేదని కవిత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా బీఆర్ఎస్ కార్యకర్తలు నిప్పు కణికల్లా బయటికి వస్తారని చెప్పారు. కేంద్రాన్ని ఎదిరించి ప్రశ్నిస్తే బీజేపీ కేసులు పెడుతోందని విమర్శించారు.

ఇక రాష్ట్రంలో ఆక్రమ కేసులపై గురించి అయితే చెప్పనవసరం లేదని, సీఎం పేరు మర్చిపోయినా.. రైతులు భూములు ఇవ్వకపోయినా కేసులు పెడుతున్నారని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ఎందుకింత భయమని ప్రశ్నించారు. బయట ఎత్తుకున్నట్టే ఓపికతో ఉండాలని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర ఆ ఓపిక లేదని కవిత విమర్శించారు. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికి అధికారం ఇచ్చారన్న విషయాన్ని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు మరిచిపోయాయని ఎద్దేవా చేశారు.

# ఆర్థిక ఇబ్బందులు ప్రతిభాపాటవాలకు ప్రతిబంధకం కావొద్దు

**నిరుపేద ఆర్కిటెక్ట్ విద్యార్థిని ప్రణవి ఇటలీ విద్యకు ఆర్థిక సహాయం: మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** ఆర్థిక ఇబ్బందులు పేదల ప్రతిభాపాటవాలకు ప్రతిబంధకం కావొద్దని మానవవనరులను సమర్థంగా ఉపయోగించుకొని సామాజిక అభివృద్ధిలో వారిని భాగస్వాములు చేస్తే మరింత గొప్ప ఆవిష్కరణలు వస్తాయని ఆర్‌అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఆదివారం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ప్రణవి అనే విద్యార్థికి ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థికి ఇటలీలో ఆర్కిటెక్ట్ విద్యకు అవకాశం రావడం గొప్ప అని అన్నారు. ఆ విద్యార్థిని నన్ను కలిసి నాకు ఇటలీలోని ప్రఖ్యాత విద్యా సంస్థ పాలిటెక్నికో డిటోరినో (పొలిటోలో ఆర్కిటెక్చర్ కన్‌స్ట్రక్షన్‌లో మాస్టర్స్‌లో సీటు వచ్చిందని తెలిపారని మంత్రి వివరించారు. కానీ, ఆర్థికంగా మా కుటుంబం అంత భరించేస్థితిలో లేదు అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డికి ప్రణవి బొద్దెటి అనే విద్యార్థిని విన్నవించుకోవడంతో, ఉదయం ఇంటికి పిలిపించుకొని లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అందించడమే కాదు, నీ చదువుకు అండగా ఉంటా అంటూ భరోసా ఇచ్చారు. ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే వారి జీవితం ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదని తెలిపిన ఆయన ఆకాంక్షించారు. జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనని ఆయన అన్నారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి సహాయంపై ప్రణవి ఆనందం వ్యక్తం చేశారు. మంత్రి నా పరిస్థితి ఇలా ఉందని తెలియగానే స్పందించి నువ్వేం భయపడకు ప్రణవి, నేనున్నా అని భరోసా ఇచ్చారని ఆమె అన్నారు. ఈ రోజు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారని తెలిపారు. మంత్రి అందించిన తోడ్పాటుతో ఉన్నత చదువులు పూర్తి చేసి జీవితంలో స్థిరపడి నాలాంటి వాళ్లకు తోడుగా ఉంటానని ఈ సంద ర్భంగా తెలిపారు. కోమటిరెడ్డి సర్ ఇప్పటికే ప్రతిభ కలిగి, ఆర్థిక ఇబ్బం దుల్లో ఉన్న ఎందరో విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నారని వారి మంచి మనసుకు ధన్యవాదాలు తెలు పుతున్నట్లు ప్రణవి తెలిపారు.



ఆదివారం ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా విద్యార్థిని ప్రణవి ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## ప్రత్యేక అసెంబ్లీతో గొప్పమేధావికి ఘననివాళి

**మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్‌ను గుర్తుచేసుకోవడం తెలంగాణీయుల బాధ్యత**

**నాగర్‌కర్నూల్ ఎంపి మల్లు రవి**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** మాజీ ప్రధానమంత్రి తెలంగాణ రాష్ట్ర సృష్టికర్త మన్మోహన్ సింగ్ మృతిచెందడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలో సంతాప దినాలు ప్రకటించడమే కాకుండా ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి గొప్ప మేధావికి తెలంగాణ రాష్ట్రం చేస్తున్న ఘన నివాళి ఇవ్వడానికి వేదిక ఏర్పాటు చేశారని నాగర్‌కర్నూల్ ఎంపి మల్లురవి అన్నారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్‌ను గుర్తు చేస్కోవడం మన బాధ్యత అని ఆయన అన్నారు. ప్రత్యేక అసెంబ్లీ ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. సోమవారం మన్మోహన్‌సింగ్‌కు సంతాపాన్ని తెలియజేసేందుకు ప్రత్యేక అసెంబ్లీ సమావేశం ఏర్పాటుచేయడం చాలా ముఖ్యమైన అంశంగా వివరించారు. మన్మోహన్ సరళీకృత ఆర్థిక విధానాలకు ఆయన కారణంగానే దేశంలో ఆర్థిక సంస్కరణలు మొదలైనాయి, గ్లోబలైజేషన్‌లో ఆయన పాత్రను భవిష్యత్ తరాలకు తెలిసేలా అధికారికంగా అసెంబ్లీలో తీర్మానం చేయడం స్వాగతించాల్సిన అంశం అని మల్లురవి అన్నారు. ఆర్థిక మార్గదర్శిగా, భవిష్యత్ భారత్ కోసం తన మేధ సంపత్తిని ఉపయోగించి పటిష్టమైన ఆర్థిక పునాదులు వేసిన మన్మోహన్ సింగ్‌ను భారతదేశం ఎప్పటికి మరిచిపోదని ఆయన పేర్కొన్నారు. ఆహార భద్రత చట్టం, పని హక్కు, విద్య హక్కు చట్టం, సమాచార హక్కు లాంటి అనేక విప్లవాత్మక చట్టాలు తెచ్చిన మన్మోహన్ సింగ్ నేటి తరానికి ఆదర్శనీయులు అంటు మల్లు రవి కీర్తించారు.

## నేరాల రేటు పెరగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం

**మాజీ మంత్రి హరీశ్‌రావు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో మహిళలు, మైనర్ బాలికలపై అఘాయిత్యాలు పెరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. ప్రభుత్వ వైఫల్యానికి ఇదే నిదర్శనమని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే తెలంగాణలో నేరాల రేటు 22.5 పెరిగిందని, అత్యాచార కేసులు 28.94 పెరిగాయని పేర్కొన్నారు. ఏడాదిలో మొత్తం 2,945 కేసులు నమోదయ్యాయని, సగటున రోజుకు 8 కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. ఇందులో 82 మైనర్ బాలికల అపహరణలు, కిడ్నాప్ కేసులు నమోదవడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. అంబర్‌పేటలో రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గంగారెడ్డి, ఆయన భార్య హత్య (నాలుగు నెలల క్రితం) కేసు ఇంకా పరిష్కారం కాలేదు. అలాగే, ఆరు నెలల క్రితం హత్యకు గురైన బీఆర్ఎస్ నాయకుడు శ్రీధర్ రెడ్డి కేసులో కూడా నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. తెలంగాణలో 1638 పైగా ప్రధాన కేసులు ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. రూ.10 కోట్ల విలువైన ఆర్థిక మోసాలకు సంబంధించి రికవరీ జరగలేదని, రాష్ట్రంలో నేరాల గుర్తింపు రేటు 31 గా ఉందన్నారు. ఇది బీహార్‌లో లాంటి రాష్ట్రాలతో పోటీపడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఘటన జరిగిన మొదటి వారం గోల్డెన్ పీరియడ్‌గా భావించబడుతుందని, ఆ సమయాన్ని వృథా చేయడం వల్ల బాధితులు న్యాయం జరగడం లేదన్నారు. నిందితులు స్వేచ్ఛగా తిరుగుతున్న పరిస్థితి మరింత ఆందోళన కలిగిస్తోందన్నారు.

## ముగిసిన హైదరాబాద్ బుక్‌ఫెయిర్

**హైదరాబాద్ (ముషీరాబాద్), డిసెంబరు 29, ప్రభాతవార్త:** గత పదిరోజులుగా ఎన్టీఆర్ స్టేడియంలో అంగరంగ వైభవంగా కొనసాగిన 37వ హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ముగిసింది. ఈనెల 19వ తేదీ ప్రారంభమయిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదగా ప్రారంభమయిన బుక్‌ఫెయిర్ పది రోజుల పాటు లక్షలాది మంది పుస్తక ప్రియులను విశేషంగా ఆకర్షించిన బుక్‌ఫెయిర్ ఆదివారంతో ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు గౌరవ అతిథిగా జస్టిస్ రాధారాణి, ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కోదండరాం, రామచంద్రమూర్తి హాజరయ్యారు. ఈ సందర్భంగా బుక్‌ఫెయిర్‌ను



ఆదివారం బుక్‌ఫెయిర్ ముగింపు వేడుకల్లో నిర్వాహకులకు సన్మానం చేసిన దృశ్యం

సందర్శించి, తమకు అండగా నిలిచిన ప్రభుత్వానికి, సందర్శకులకు బుక్‌ఫెయిర్ అధ్యక్ష కార్యదర్శులు కవి యాకుబ్, ఆర్.వాసు, ఉపాధ్యక్షులు బాల్‌రెడ్డిలు ధన్యవాదములు తెలియచేశారు.

**పుస్తకావిష్కరణలు..**

బుక్‌ఫెయిర్‌లోని సాదిక్ వేదికపై మూడు పుస్తకాలు ఆవిష్కరించారు. మంగారి రాజేందర్ జింబో కొత్త తీర్పుల్లో సాహిత్య మెరుపులు, ఈమని శివనాగిరెడ్డి స్థపతి తెలంగాణ శిల్పులు, వృద్ధాభరిత కథనాలు, శ్రీరామోజు హరగోపాల్ తెలంగాణ చరిత్ర తొవ్వలో2 పుస్తకాలను బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, ప్రముఖ సంపాదకులు కే.రామచంద్రమూర్తి, మాజీ న్యాయమూర్తి, ప్రముఖ రచయిత డాక్టర్ మంగారి రాజేందర్‌లు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్.రఘు అధ్యక్షత వహించగా చరిత్ర పరిశోధకులు బి.వి.భద్రగిరీశ్, డాక్టర్ డి.ఆర్.శ్యామసుందర్‌రావు, దక్కన్ హెరిటేజ్ అకాడమీ ఛైర్మన్ వేదకుమార్‌లు హాజరయ్యారు.

## జిఓ 317 బాధితులకు న్యాయం చేయాలి

**డిస్‌లొకేటెడ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జెఎసి నేతల డిమాండ్**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబరు 29, ప్రభాతవార్త:** జిఓ 317 బాధిత లకు ఎన్నికలకు ముందు రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలుచేసి, న్యాయం చేయాలని జీవో 317 డిస్‌లొకేటెడ్ ఎంప్లాయిస్ అండ్ టీచర్స్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పడకంటి అజయ్‌కుమార్, ఎలగొండ రత్నమాలలు డిమాండ్ చేశారు. ఆదివారం ఇందిరాపార్కు ధర్నాచౌక్‌లో 317తో స్థానచలనం చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం, తెలంగాణ ఆధ్వర్యంలో తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి వారు మా ట్లాడుతూ గత 2022 జనవరి 6వ తేదీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన జీవో 317తో 14వేల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతు న్నారని, 52మంది ఉపాధ్యాయులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి అధికారంలోకి వస్తే 317 బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా మాకు ఇచ్చిన హామీని అమలు చేయలేదని, ఉపా ధ్యాయుల ఆత్మ హత్య లకు కూడా ప్రభుత్వం స్పందించకపోవటం విచా రకరమని అన్నారు. జీవో 317కు సంబంధం లేని స్పౌజ్, మెడికల్, మ్యూచువల్ వారికి న్యాయం చేస్తామని ప్రకటించి ప్రస్తుతం వారిని పంపుతున్న నేపధ్యంలో 317 డిస్‌లొకేటెడ్ బాధితులైన మమ్మల్ని కూడా సొంత జిల్లాలకు పంపించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో నేతలు రాథోడ్ ప్రకాష్, జి.రాము, రాపోలు శేఖర్, డి.భగత్‌సింగ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



ధర్నానుద్దేశించి ప్రసంగిస్తున్న జి.ఒ. 317తో స్థానచలనం చెందిన ఉద్యోగ ఉపాధ్యాయుల సంఘం నాయకులు

## పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదా?: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 29:** రాష్ట్రంలో వరుసగా పోలీసు కానిస్టేబుళ్ల ఆత్మహత్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు స్పందించారు. ములుగు జిల్లాలో ఎస్ఐ, సిద్దిపేటలో కానిస్టేబుల్ కుటుంబం, కామారెడ్డిలో ఎస్ఐ, కానిస్టేబుల్.. ఆదివారం కానిస్టేబుల్ కుటుంబం, మెదక్ కుల్చారంలో హెడ్ కానిస్టేబుల్ స్వల్ప కాల వ్యవధిలోనే ఆత్మహత్యకు పాల్పడ్డారని తెలిపారు. ప్రజల ప్రాణాలు కాపాడాల్సిన పోలీసులే వరుసగా ప్రాణాలు కోల్పోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తుందని పేర్కొన్నారు. వరుసగా పోలీసులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదా అని ప్రశ్నించారు. శాంతి భద్రతలు పరిరక్షించాల్సిన రక్షకుల జీవితాలకే రక్షణ కరవైందని హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. పని ఒత్తిడి, పెండింగ్ హామీలను తీర్చడంలో ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి పోలీసులపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నదని తెలిపారు. ఈ ఆత్మహత్యలపై నిజానిజాలు వెలుగులోకి రావడానికి శాఖాపరమైన దర్యాప్తు చేయాలని తెలంగాణ రాష్ట్ర డీజీపీని విజ్ఞప్తి చేశారు.

పోలీసుల్లో ఆత్మహత్య ఆలోచనలు రాకుండా సైకాలజిస్టులతో కౌన్సెలింగ్ నిర్వహించాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పోలీసు మిత్రులారా.. సమస్యలు ఏవైనప్పటికీ ఆత్మహత్యలు పరిష్కారం కాదని హరీశ్‌రావు సూచించారు. ఎంతో కష్టపడి పోలీసు ఉద్యోగాలు సాధించారని.. మీ కుటుంబసభ్యులు, తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకండి అని హితవు పలికారు. విలువైన జీవితాలను కోల్పోవద్దని సలహానిచ్చారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పోలీసులు ఆత్మస్థైర్యంతో విధులు నిర్వహిస్తేనే సమాజానికి భద్రత ఉంటుందన్నారు.

# తలసరి ఖర్చులో తెలంగాణ టాప్

**పట్టణ, గ్రామీణం మధ్య వ్యయాల్లో వ్యత్యాసం**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** పట్టణ ప్రాంతాల్లో తలసరి ఖర్చులో తెలంగాణ రాష్ట్రం టాప్‌లో నిలిచింది. గ్రామీణ ప్రాంతానికి వస్తే 4వ స్థానంలో ఉంది. గణాంక మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సర్వే నివేదికలో ఈ విషయం వెల్లడైంది. పట్టణ ప్రాంతాల్లో పర్ క్యాపిటా జాతీయ సగటు ఖర్చు రూ.6,996 ఉండగా, తెలంగాణ వ్యయం ఏకంగా రూ.8,978గా ఉన్నది. అంటే దాదాపు రూ.2 వేలు ఎక్కువ. అదే గ్రామీణ ప్రాంతాల్లో పర్ క్యాపిటా జాతీయ సగటు వ్యయం రూ.4,122 ఉండగా, తెలంగాణ రూ.5,435గా ఉన్నది. పట్టణ ఖర్చులో తెలంగాణ టాప్ గా నిలవగా, గ్రామీణ ప్రాంతాల్లో కేరళ మొదటి స్థానంలో ఉంది.

ఇక దేశ వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పర్ క్యాపిటా వ్యయం ఏడాదికేడాది పెరుగుతూ వస్తున్నది. నెలవారీ తలసరి వినియోగ వ్యయం 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,122, పట్టణ ప్రాంతాల్లో సగటున రూ.6,996 లు వెచ్చిస్తు న్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను పరిగణలోకి తీసుకుంటే ఈ మొత్తం గ్రామీణ ప్రాంతాల్లో రూ.4,247, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.7,078 ఉన్నట్లుగా తేలింది. ప్రజలు పెడుతున్న సగటు ఖర్చు 2022-23తో పోలిస్తే గ్రామీణ ప్రాంతాల్లో 9 శాతం పెరగ్గా, పట్టణ ప్రాంతాల్లో 8 శాతం పెరిగినట్లుగా నివేదికలో స్పష్టమైంది.

అలాగే పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో పెడుతున్న ఖర్చు వ్యత్యాసం 2011-12లో 84 శాతం ఉండగా, 2022-23 వచ్చే సరికి 71 శాతానికి తగ్గింది. 2023-24లో అది 70 శాతానికి తగ్గింది. 2023-24లో ఆహారేతర ఖర్చులు పట్టణ ప్రాంతాల్లో 60 శాతం, గ్రామీణ ప్రాంతాల్లో 53 శాతం ఉన్నట్లుగా తేలింది.

# మాఫీ రైతులకు త్వరగా రుణాలివ్వండి

**అపెక్స్ బ్యాంక్ అధికారులతో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**



ఆదివారం అపెక్స్ బ్యాంక్ నూతన సంవత్సర కాలెండర్లు, డైరీలను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త :** తెలంగాణలో రుణ మాఫీ కింద లబ్ధి పొందిన రైతులకు త్వరితగతిన తిరిగి కొత్తగా పంట రుణాలు ఇవ్వా లని వ్యవ సాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. హైదరా బాద్ లోని రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టీఎస్ సీఏబీ)ను ఆది వారం ఆయన సందర్శించారు. అనంతరం అపెక్స్ బ్యాంక్ ఛైర్మన్ వ ...ంగ ... రవీందర్‌రావుతో కలిసి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన రైతు పంటల రుణాలు మాఫీ జరిగిన తీరుతో పాటు, బ్యాంక్ పనితీరు, ఇతర ఆర్థిక అంశాలను సమీక్షించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ గతంలో వివిధ జిల్లా కేంద్ర సహకార బ్యాంకుల్లో కొంతమంది అధికారులు, మరియు పాలక వర్గాల నిర్లక్ష్యంతో పలు తప్పులు జరిగాయని వివరించారు. ఇప్పుడు మళ్లీ అటువంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని సూచించారు. 2025 సంవత్సరం సహకార సంఘాలకు ప్రత్యేకమైనదిగా అభివర్ణించారు. దాన్ని దృష్టిలో ఉంచుకుని అందుకు తగ్గట్లుగా అద్భుత పనితీరు చూపి రైతుల పురోగతి లో భాగస్వామ్యం కావాలి అని ఆకాంక్షించారు. అనంతరం, మంత్రి అపెక్స్ బ్యాంక్‌కు చెందిన నూతన సంవత్సర కాలెండర్, డైరీలను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో టీఎస్ ఎపెక్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ డా బి. గోపి, సహకార రిజిస్ట్రార్ పి. ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల్లో కూటమి సర్కార్ దూసుకెళ్తోంది

**హామీలు అమలు చేయకుండా కాలయాపన**

**ఎపి మాజీ ఆర్థికమంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి**

**హైదరాబాద్, డిసెంబరు 29, ప్రభాతవార్త:** అప్పులు చేయడంలో కూటమి సర్కార్ దూసుకెళ్తుందని ఏపీమాజీ ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్ర నాథ్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు మొత్తం లక్షా 12వేల 750కోట్లు అప్పులు చేశారని ఇప్పుడు రాష్ట్రం ఏమవుతుందో చెప్పాలని ఈ అప్పులు ఎవరు కడతారని ప్రశ్నించారు. ఇదే సమయంలో మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూటమి నేతలు అమలు చేయడం లేదని తెలిపారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బుగ్గన మాట్లాడుతూ చంద్రబాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ అని ప్రచారం చేశారని ఇంటింటికీ వెళ్లి నీకు 15వేలు, నీకు 18వేలు అంటూ లెక్కలేసి హామీలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు అయినా మేనిఫెస్టో ఏమైందని ప్రశ్నించారు.



హైదరాబాద్ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి

**అప్పుల్లో బాబుదే రికార్డు..**

2014-19 మధ్యలో కాపులకు ఏడాదికి 5 వేల కోట్లు ఇస్తామని ఇవ్వలేదు. చేనేత రుణాలకు మాఫీ అన్నారు. ఏమీ చేయలేదు. పుట్టిన ప్రతీ బిడ్డకు మహాలక్ష్మి ... పథకం కింద డబ్బులు ఇస్తామన్నారు.. ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ఇప్పుడు విజన్ డాక్యుమెంట్ రిలీజ్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జూన్లో రూ.6వేల కోట్ల అప్పు. జూలైలో రూ.10వేల కోట్లు, ఆగస్టులో రూ.3వేల కోట్లు, సెప్టెంబర్, అక్టోబర్‌లలో రూ.6 వేల కోట్లు, నవంబర్లో రూ.4వేల కోట్లు, డిసెంబర్లో రూ.9వేల కోట్లు అప్పులు చేశారన్నారు.

30-12pg10exA.qxd:30-12pg10exA.qxd 01/01/01 7:35 AM Page 1



# వరల్డ్ ఛాంపియన్‌గా హంపి



## తెలుగు గ్రాండ్ మాస్టర్ అరుదైన ఘనత

## వెనుకబడిన హారిక, అర్జున్




**ఢిల్లీ:** తెలుగు గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి అద్భుతమైన ఘనత సాధించింది. ప్రపంచ ర్యాపిడ్, బ్లిట్జ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో భాగంగా ర్యాపిడ్ ఛాంపియన్‌గా కోనేరు హంపి నిలిచింది. టోర్నీలో 8.5 పాయింట్లతో అగ్రస్థానంలోకి దూసుకెళ్లి విజయం సాధించింది. 2019లోనూ హంపి ఛాంపియన్ అయింది. చైనా గ్రాండ్‌మాస్టర్ జు వెంజున్ తర్వాత ఒకటి కంటే ఎక్కువసార్లు విజేతగా నిలిచిన ప్లేయర్‌గా హంపి ఘనత సాధించింది. మరో తెలుగు గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక ఐదో స్థానంలో నిలిచింది. పురుషుల విభాగంలో తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి అగ్రస్థానంలో ఉన్న భారత గ్రాండ్‌మాస్టర్ అర్జున్ ఇరిగేశి చివర్లలో వెనుకబడిపోయాడు. పురుషుల ర్యాపిడ్ ఈవెంట్‌లో 18 ఏళ్ల వోలాదర్ ముర్జిన్ విజేతగా నిలిచాడు. రష్యాకు చెందిన ఈ యువ గ్రాండ్ మాస్టర్ 10 పాయింట్లు సాధించి ఛాంపియన్‌గా అవతరించాడు. అర్జున్ (9 పాయింట్లు) ఐదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. అంతకు ముందు తొమ్మిది రౌండ్లు ముగిసేసరికి రష్యా గ్రాండ్ మాస్టర్లు వొలొడర్ ముర్జిన్, అలెగ్జాండర్ గ్రిస్చుక్, జాన్ క్రిజ్‌స్టోఫ్ (పోలండ్)లతో కలిసి భారత ఆటగాడు ఏడు పాయింట్లతో ఉమ్మడిగా ఆధిక్యంలో వచ్చాడు. ఇక 13 రౌండ్ల ఈ ర్యాపిడ్ ఈవెంట్లో ఇంకా నాలుగు గేములు మిగిలున్నాయి. డ్రెస్ కోడ్ ఉల్లంఘనతో కార్ల్‌సన్‌పై చర్య దరిమిలా అతను టోర్నీ నుంచి తప్పుకోవడంతో అర్జున్ ఒక్కడే ఆధిక్యంలో నిలిచే అవకాశాలు కాస్త మెరుగయ్యాయి. న్యూయార్క్‌లో జరిగిన నాలుగు రౌండ్లలో (6, 7, 8, 9) రెండు విజయాలు, రెండు డ్రాలతో అర్జున్ సత్తా చాటుకున్నాడు. ఆరో రౌండ్‌లో అమెరికా ఆటగాడు రాబ్సన్ రేను కంగుతినిపించిన అర్జున్ మరుసటి గేమ్‌లో శాంట్ సర్గియాన్ (ఆర్మేనియా) పైగెలిచాడు. తర్వాత 8, 9వ రౌండ్లలో వరుసగా ముర్జిన్ (రష్యా), క్రిజ్‌స్టోఫ్ (పోలండ్)లతో గేమ్‌ను డ్రా చేసుకున్నాడు. ఇక మహిళల విభాగంలో భారత గ్రాండ్ మాస్టర్ ద్రోణవల్లి హారికలు కూడా సంయుక్త ఆధిక్యంలోకి దూసుకొచ్చారు. హంపిఒక గేమ్‌లో ఓడి తర్వాత వరుసగా నాలుగు గేమ్‌ల్లో గెలిచింది. తద్వారా 9 రౌండ్లు ముగిసేసరికి సహచర క్రీడాకారిణి హారిక వెన్‌జున్ జు (చైనా)లతో కలిసి 6.5 పాయింట్లతో ఉమ్మడిగా ఆధిక్యంలో కొనసాగుతున్నారు. అయితే నేటి మ్యాచ్‌లో హంపి ఛాంపియన్‌గా నిలవగా, మిగలిన భారత్ మాస్టర్లు అర్జున్, హారిక వెనుకబడి 5వ స్థానికే పరిమితమయ్యారు.



# రసవత్తరంగా బాక్సింగ్ డే టెస్టు

## 333 రన్స్ లీడ్‌లో ఆస్ట్రేలియా

## ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 369 పరుగులతో భారత్

**ఢిల్లీ:** భారత్, ఆస్ట్రేలియా మధ్య మెల్‌బోర్న్ జరుగుతున్న బాక్సిం డే టెస్టు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆదివారం ఆట ముగిసేసరికి ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్లు నష్టానికి 228 పరుగుల స్కోర్‌తో ఉంది. క్రీజులో నాథన్ లియాన్ (41 పరుగులు), స్కాట్ బొలాండ్ (10 పరుగులు) తొలి ఇన్నింగ్స్ 105 పరుగుల ఆధిక్యం కలుపుకొని, ఆసీస్ ప్రస్తుతం 333 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్‌లో మార్నస్ లబుషేన్ (70 పరుగులు) హాఫ్ సెంచరీతో రాణించగా, ప్యాట్ కమిన్స్ (41 పరుగులు) ఆకట్టుకున్నాడు. టీమ్ ఇండియా బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 4 వికెట్లు, మహ్మద్ సిరాజ్ 3 వికెట్లు, రవీంద్ర జడేజా 1 వికెట్ దక్కించుకున్నారు. రెండో ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే బుమ్రా రఫ్ఫాడించాడు. యంగ్ కుర్రాడు సామ్ కొన్‌స్టాస్ (8 పరుగులు)ను బుల్లెట్ లాంటి బంతితో క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్ టచ్‌లోకి వచ్చాడు. మరో ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా (21 పరుగులు)ను ఎల్‌బీడబ్ల్యూగా, స్టీవ్ స్మిత్ (13 పరుగులు)ను పెవిలియన్ చేర్చాడు. ఇక ఇన్నింగ్స్ సాఫీగా సాగుతున్న సమయంలో బుమ్రా మరోసారి భారత్‌కు బ్రేక్ ఇచ్చాడు. ఒకే ఓవర్‌లో స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్ (1 పరుగు), మిచెల్ మార్ష్ (0)ను నాలుగు బంతుల వ్యవధిలో ఔట్ చేసి ఆసీస్‌ను దెబ్బ కొట్టాడు. దీంతో 91 పరుగులకే ఆసీస్ కీలక 6 వికెట్లు కోల్పోయింది. అయితే లబుషేన్-కమిన్స్ పోరాటంతో ఆసీస్ స్కోర్ బోర్డు ముందుగు కదిలింది. లబుషేన్‌ను సిరాజ్ ఔట్ చేసి 57 పరుగుల భాగస్వామ్యాని విడగొట్టాడు. ఆ తర్వాత మిచెస్ స్టార్క్ (5 పరుగులు) రనౌట్ అవ్వగా, కమిన్స్‌ను (41 పరుగులు) జడేజా వెనక్కి పంపాడు. చివర్లో టెయిలెండర్లు నాథన్ లియాన్ (41), స్కాట్ బొలాండ్ (10) భారత్‌కు అనూహ్య షాకిచ్చారు. భారత బౌలర్లను ఎదురొడ్డి అద్భుతంగా పోరాడుతున్నారు. వీరిద్దరూ 110 బంతులు ఎదుర్కొని 55 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి ఆసీస్‌కు కీలకమైన లీడ్ ఇస్తున్నారు. అంతకుముందు భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 369 పరుగులకు ఆలౌటైంది.





# చేజేతులా శ్రీలంక ఓటమి

## తొలి టి20లో న్యూజిలాండ్ ఉత్కంఠ విజయం



**ఢిల్లీ:** తొలి టీ20లో గెలావాల్సిన మ్యాచ్‌లో శ్రీలంక జట్టు చేజేతులా ఓటమి పాలయ్యారు. మౌంట్ మొంగనుయ్‌లో శ్రీలంకతో ఉత్కంఠ భరింతంగా జరిగిన ఈ తొలి టీ20లో 9 పరుగుల ఆధిక్యంతో న్యూజిలాండ్ గెలుపొందింది. 173 పరుగుల ఛేదనలో భాగంగా ఒక దశలో 13 ఓవర్లకు ఒక్క వికెట్ కూడా నష్టపోకుండా 120 పరుగుల స్కోరుతో ఉన్న శ్రీలంక, ఆ తర్వాత వచ్చిన బ్యాటర్లు పేలవ ప్రదర్శన చేశారు. శ్రీలంక బ్యాటర్లు ఒక్కక్కరూ అలా వచ్చి ఇలా వెళ్లడంతో 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 164 పరుగుల తేడాతో ఘోర పరాజయం చెందింది. ఫలితంగా పథుమ్ నిస్సంక 60 బంతుల్లో 90 పరుగులు, 7 ఫోర్లు, 3 సిక్సర్లు, కుశాల్ మెండీస్ 36 బంతుల్లో 46 పరుగులు, 6 ఫోర్లు, 1 సిక్స్‌తో చేసిన పోరాటం వృధా అయింది. న్యూజిలాండ్ పేసర్ జేకబ్ డఫ్పీ 3/12, మ్యాట్ హెన్రీ 2/28 చేసి లంక బ్యాటర్లను కట్టడి చేశారు. అంతకు ముందుకు డారిల్ మిచెల్ 62 పరుగులు, మైఖేల్ బ్రాస్‌వెల్ 59 పరుగులతో మెరవడంతో న్యూజిలాండ్ నిర్ణీత ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 172 పరుగుల స్కోరు సాధించింది.




## ఐసిసి టి20లో.. ప్లేయర్ ఆఫ్ ది ఇయర్‌కు

# నలుగురు నామినేట్

## అర్ష్‌దీప్, సికిందర్, బాబర్, ట్రావిస్ హెడ్

**ఢిల్లీ:** ఐసీసీ టీ20కి సంబంధించి ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డులకు నామినేట్ అయిన వారి పేర్లను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ప్రకటించింది. ఈ ఏడాది అంటే 2024 సంవత్సరంలో జరిగిని టీ20 మ్యాచ్‌ల్లో అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఆటగాళ్లకు ఈ అవార్డును ఇస్తారు. ఈ క్రమంలోనే ఐసీసీ వివిధ జట్ల నుండి మంచి ప్రతిభ కనపరచిన నలుగురు ప్లేయర్లను ఎంపిక చేసింది. వీరిలో టీమిండియా నుండి అర్ష్‌దీప్ సింగ్‌కు అవకాశం దక్కింది. అలాగే జింబాబ్వేకు చెందిన సికిందర్ రాజా, పాకిస్థాన్‌కు చెందిన బాబర్ అజామ్, ఆస్ట్రేలియాకు చెందిన ట్రావిస్ హెడ్ నామినేట్ అయ్యారు. అయితే ఈ ఏడాది టీ20ల్లో అద్భుతమైన ప్రదర్శన చేసిన ఆల్ రౌండర్ హార్ధిక్ పాండ్య, స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాలలో ఒక్కరు కూడా నామినేట్‌లో పరిగణనలోకి తీసుకోకపోవడం చర్చనీయాంశమైంది. ఈ ఏడాది హార్థిక్ అంతర్జాతీయ టీ20ల్లో 44 సగటు, 152 స్ట్రైక్ రేట్‌తో 352 పరుగులు చేశాడు. 8.23 ఎకానమీతో 16 వికెట్లు పడగొట్టాడు. ఇక బుమ్రా టీ20 ప్రపంచ కప్ ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డును కూడా అందుకున్నాడు. ఆ టోర్నీలో బుమ్రా 8 మ్యాచ్‌లోలన 4.17 ఎకానమీతో 15 వికెట్లు పడగొట్టాడు. ఇక అర్స్‌దీప్ విషయానికి వస్తే ఈ ఏడాది టెస్టులు ఆడే దేశాల్లో అత్యధిక వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా నిలిచాడు. 18 మ్యాచ్‌ల్లో 36 వికెట్లు పడగొట్టాడు. అలాగే బాబర్ అజామ్ 23 ఇన్నింగ్స్‌లో 33.54 సగటుతో 738 పరుగులు చేశాడు. టెస్టులు ఆడే దేశాల్లో ఎక్కువ రన్స్ చేసింది అతడే. ఇక ఈ ఏడాది ఆస్ట్రేలియా తరపున ఎక్కువ పరుగులు చేసిన ఆటగాడిగా ట్రావిస్ హెడ్ నిలిచాడు. హెడ్ 15 ఇన్నింగ్స్‌ల్లో 38.50 సగటుతో 539 పరుగులు సాధించాడు. జింబాబ్వే ఆల్ రౌండర్ సికిందర్ రజా 23 ఇన్నింగ్స్‌ల్లో 573 పరుగులు చేశాడు. 23 వికెట్లు దక్కించుకున్నాడు.



# ఐపిఎల్‌లో ఫ్యాన్స్ కిక్


## మార్చి 14 నుండి ప్రారంభం

**ఢిల్లీ:** ఇండియన్ రిచ్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌గా పేరుగాంచిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025, సీజన్ 18కి కొన్ని నెలలు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీకి ముందు మహిళల ప్రీమియర్ లీగ్ జరగనుంది. ఈ టోర్నమెంట్ ఫిబ్రవరి 6 నుంచి ప్రారంభమవుతుంది. ఆ తర్వాత ఐపీఎల్ సీజన్18 కూడా మార్చి 14 నుంచి ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఫైనల్ మ్యాచ్ మే చివరి వారంలో జరిగే అవకాశం ఉంది. అంతకు ముందు ఐపీఎల్-2025లో గణనీయమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఫ్యాన్స్‌కు మరింత కిక్కిచ్చేలా మ్యాచ్‌ల సంఖ్య కూడా భారీగా పెరగనుంది. ఈ లెక్కన వచ్చే ఐపీఎల్ టోర్నీలో మొత్తం 84 మ్యాచ్‌లు జరగనున్నాయి. వాస్తవానికి ఇప్పటిదాకా ఐపీఎల్‌లో ప్లే ఆఫ్‌లతో కలిపి మొత్తం 74 మ్యాచ్‌లు జరుగుతున్నాయి. అయితే రానున్న సీజన్లలో అదనంగా మరో 10 మ్యాచ్‌లు నిర్వహించడంపై బీసీసీఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపీఎల్ 2025, 2026 సీజన్లలో మొత్తంగా 84 మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. అలాగే, ఐపీఎల్ 2027లో ఈ మ్యాచ్‌ల సంఖ్యను 94కి పెంచనున్నారు. దీంతో 2027లో లీగ్ ఫార్మాట్‌లో టోర్నీ జరగనుంది. ప్రస్తుతం ఐపీఎల్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో జరుగుతోన్న సంగతి తెలిసిందే.

ఐపీఎల్ 2021లో మొత్తం 60 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో 56 లీగ్ మ్యాచ్‌లు, 4 ప్లే ఆఫ్ మ్యాచ్‌లు జరిగాయి. ఈ సమయంలో, ప్రతి జట్టు ఇతర జట్లతో ఒకటి లేదా రెండు మ్యాచ్‌లు ఆడింది. దీని ద్వారా, లీగ్‌లోని అన్ని జట్లు ఒకదానితో ఒకటి 2 మ్యాచ్‌ల మాదిరిగా 14 మ్యాచ్‌లు ఆడాయి. కానీ ఐపీఎల్ 2022 నుంచి టోర్నమెంట్ రౌండ్ రాబిన్ ఫార్మాట్‌లో నిర్వహించబడుతుంది. ఐపీఎల్ ఈ 2025, 2026లో కూడా ఇదే ఫార్మాట్ పద్ధతి కొనసాగనుంది. కానీ ఐపీఎల్ 2027 సీజన్‌ను లీగ్ ప్రాతిపదికన నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేసింది. అంటే అన్ని జట్లు ఒకదానితో ఒకటి రెండు మ్యాచ్‌లు ఆడతాయి. దీని ద్వారా లీగ్ దశలోనే 90 మ్యాచ్‌లు జరగనున్నాయి. అయితే రానున్న సీజన్లలో ప్లే ఆఫ్స్ విధానంలో ఎలాంటి మార్పు ఉండదు. ప్రస్తుతం తొలి క్వాలిఫయర్ మ్యాచ్, ఎలిమినేటర్ మ్యాచ్, రెండో క్వాలిఫయర్ మ్యాచ్, ఫైనల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టు ఫైనల్‌కు చేరితే ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ మే 25న జరగనుందని బీసీసీఐ వర్గాల సమాచారం. టీమిండియా డబ్ల్యూటీసీ ఫైనల్‌కు చేరుకోకపోతే, ఈ తేదీలో మార్పు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. ఎందుకంటే, జూన్ 11 నుంచి వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ మ్యాచ్ ప్రారంభం కానుంది. ఐపీఎల్ టోర్నీని రెండు వారాల ముందుగానే పూర్తి చేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. కానీ, భారత జట్టు ఫైనల్ చేరకపోతే మే నెలాఖరు వరకు ఐపీఎల్ టోర్నీ నిర్వహించే అవకాశం ఉంది. మార్చి 14న జరిగే తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్లు పోటీపడే అవకాశం ఉంది.

# స్టాక్ మార్కెట్లను కుదిపేసిన విషయాలివే!

**ముంబై, డిసెంబరు 29:** భారతీయ స్టాక్ మార్కెట్లు వాస్తవానికి 2024లో భారీగా ప్రగతిని సాధించాయి. ఈ క్రమంలో బుల్స్ జోరు నిరంతరాయంగా కొనసాగటంతో పాటు ఐపీవోల కోలాహలం, మ్యూచువల్ ఫండ్స్ నిధులను మార్కెట్లలోకి తీసుకురావటం వంటివి జోరుకు ఊతం ఇచ్చాయి. ఈ క్రమంలో ప్రధానంగా గుర్తించదగినది రిటైల్ ఇన్వెస్టర్లు భారీగా ఈక్విటీల్లో పెట్టుబడులు పెట్టి మార్కెట్ల స్థిరత్వానికి అండగా నిలవటమే. అందుకే ఈ యేడాది దేశీయ స్టాక్ మార్కెట్లు ఉత్తమ పనితీరుతో రాబడులను అందించగలిగాయి. ఈ ఏడాది బెంచ్ మార్క్ సూచీలు తమ ర్యాలీతో గోల్డ్‌తో పోటీగా రాబడులను అందించ




టం గమనార్హం. అయితే మార్కెట్లు పతాన్ని ప్రేరేపించిన అనేక కీకల పరిణామాలు 2024లో భారతీయ స్టాక్‌మార్కెట్లను కుదిపేశాయి. ముందుగా ఈ యేడాది దేశవ్యాప్తంగా జరిగిన సార్వత్రిక ఎన్నికల ప్రభావం ఈక్విటీ మార్కెట్లపై భారీగా కనిపించింది. కొత్తగా ఏర్పడే ప్రభుత్వంపై ఇన్వెస్టర్లు భారీగా బెట్టింగ్ వేశారు. అయితే చివరికి బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారాన్ని చేజిక్కించుకోవటంతో మార్కెట్లు స్థిమిత పడ్డాయి. దీని తర్వాత మార్కెట్లను ఈ యేడాది ఎక్కువగా ప్రభావితం చేసిన అంశాల్లో రెండవది మాంద్యం భయాలు. ప్రపంచ వ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక మందగమనం, అస్థిరతలతో చాలా దేశాలు మాంద్యం భయాన్ని చూశాయి. ఈ క్రమంలో అమెరికాలోని అనేక బ్యాంకులు వరుసగా దివాలా కూడా తీయటంతో

ప్రపంచ దేశాలు వణికిపోయాయి. ప్రధానంగా అదుపులోకి రాని ద్రవ్యోల్బణం సెంట్రల్ బ్యాంకులకు ముచ్చెమటలు పట్టించింది. ఇక ఎప్పటి మాదిరిగానే కొత్తగా ఏర్పడిన ప్రభుత్వ వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం కూడా మార్కెట్లను కొంత ప్రభావితం చేసింది. ప్రభుత్వం కీలకంగా భావించి డబ్బు వెచ్చించిన రంగాల్లోని కంపెనీల షేర్లు దీంతో ప్రభావితం అయ్యాయి. అలాగే ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల మధ్య మెదలైన యుద్ధం మార్కెట్లలో తీవ్ర ఒడిదొడుకులను కలిగించింది. ఈ యుద్ధం క్రూడ్ ఆయిల్ ధరలను సైతం భారీగా ప్రభావితం చేసింది. ఇరాన్‌పై యుద్ధం చమురు ధరల పెరుగుదలకు దారితీయటంతో పాటు ప్రపంచ మార్కెట్లపై కూడా ప్రభావాన్ని చూపించిందని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక రాజకీయ అస్థిరతలు మార్కెట్ల స్థిరత్వానికి ఎల్లప్పుడూ విఘాతంగానే నిలుస్తాయి. ఇక మార్కెట్లలో పెద్ద సంచలనంగా నిలిచిన మరొక అంశం అదానీపై అమెరికా కోర్టులోజరుగుతున్న దర్యాప్తు. సోలార్ విద్యుత్ విక్రయాల కోసం చేసుకున్న ఒప్పందాల్లో ప్రభుత్వంలోని కీలక వ్యక్తులను ప్రభావితం చేసేందుకు, తనకు అనుకూలంగా డీల్స్ కుదుర్చుకునేందుకు అదానీ లంచం ఎరచూపినట్లు ప్రాథమికంగా వెల్లడికావటంతో ఇది మార్కెట్లతో పాటుగా అనేక రాష్ట్రాల్లో ప్రభుత్వాలను కుదిపేసింది. ముఖ్యంగా ఏపీ ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాలకు వేలకోట్లు లంచాలు చేతులు మారినట్లు ఆరోపణలు గుప్పుమన టంతో గత ప్రభుత్వ హయాంలో కుదుర్చుకున్న డీల్ రద్దు చేసుకోవాలా లేక మార్పులతో కొనసాగించాలా అనే డైలమాలో చంద్రబాబు సర్కార్ ఏపీలో ఉంది. ఇదే క్రమంలో అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ విక్టరీ కూడా భారతీయ స్టాక్ మార్కెట్లలో కొంత ర్యాలీకి దోహద పడింది. కానీ ట్రంప్ అగ్రెసివ్ నిర్ణయాలు చేటు చేస్తాయనే భయాలు కూడా మార్కెట్లను వెంటాడుతున్నాయి.

# ఈ వారమూ ఐపిఓల వెల్లువ..

**ముంబై, డిసెంబరు 29:** ఈ యేడాది దేశీయ మార్కెట్లో ఐపీఓల హవా కొనసాగుతోంది. 2024లో ఇప్పటివరకు మెయిన్ బోర్డ్ నుంచి 91 కంపెనీలు ఐపీఓకు వచ్చాయి. పబ్లిక్ఇష్యూ ద్వారా రూ.1.59 లక్షలకోట్ల నిధులను సమీకరించాయి. దలాల్ స్ట్రీట్‌లో వచ్చే వారం కూడా ఐపీఓల సందడి కొనసాగనుంది. మెయిన్ బోర్డ్ నుంచి ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ కంపెనీ ఐపీఓకు రానుంది. ఎస్ఎంఈ కేటగిరీ నుంచి రెండు కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు రానున్నాయి. వీటితో పాటు ఆరు కంపెనీల జాబితా కానున్నాయి. మెయిన్ బోర్డ్ సెగ్మెంట్ నుంచి ఇండో ఫార్మ్ ఎక్విప్మెంట్ పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ డిసెంబర్ 31న ప్రారంభం. ట్రాక్టర్లు, క్రేన్లు తయారుచేసే ఈసంస్థ ఐపీఓ ద్వారారూ.260.15 కోట్లు సమీకరించాలని కంపెనీని లక్ష్యంగా చేసుకుంది. ఇష్యూలో భాగంగా 1,21,00,000 షేర్లను పబ్లిక్ జారీ చేయనున్నారు. ధరల శ్రేణి రూ.204 రూ.215గా కంపెనీ నిర్ణయించింది. సబ్‌స్క్రిప్షన్ జనవరి 2తో ముగియనుంది. షేర్ల అలాట్మెంట్, జాబితా తేదీలను కంపెనీ ఇంకా వెల్లడించలేదు. ఎస్ఎంఈ విభాగం నుంచి లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్ (లియో డ్రై ఫ్రూట్స్ అండ్ స్పైసెస్) ఐపీఓకు రానుంది. డ్రైట్స్, ఇతర మసాలా సంస్థ పబ్లిక్ని తయారుచేసే




ఈ ఇష్యూ జనవరి 1 న ప్రారంభమై 3న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.5152గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.25.12 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 48.3 లక్షల షేర్లను జారీ చేసింది. ప్రారంభమై 3న ముగుస్తుంది. ధరల శ్రేణి రూ.5152గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓ ద్వారా రూ.25.12 కోట్లు సమీకరించనుంది. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 48.3 లక్షల షేర్లను జారీ చేయనుంది. మార్కెట్లో జాబితా తేదీని కంపెనీ ఇంకా వెల్లడించలేదు. రసాయనాలను ఉత్పత్తి చేసే టెక్నికెమ్ ఆర్గానిక్స్ (టెక్నికెమ్ ఆర్గానిక్స్) పబ్లిక్ ఇష్యూకురానుంది. ఎస్ఎంఈ విభాగం నుంచి వస్తోన్న మరో సంస్థ ఐపీఓ ద్వారా రూ.25.25 కోట్లు సమీకరించేందుకు సిద్ధమవుతోంది. డిసెంబర్ 31 నుంచి బిడ్లు దాఖలు చేయొచ్చు. పబ్లిక్ ఇష్యూలో భాగంగా 45.9 లక్షల షేర్లను జారీ చేయనుంది. ధరల శ్రేణి రూ.52 55గా కంపెనీ నిర్ణయించింది. జనవరి 2న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. మెయిన్ బోర్డ్ నుంచి కారారో ఇండియా, సెనోర్స్ ఫార్మాస్యూటికల్స్, వెంటివ్ హాస్పిటల్స్ డిసెంబర్ 30న మార్కెట్లో జాబితా కానున్నాయి. యూనిమెక్ ఏరోస్పేస్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ షేర్లు డిసెంబర్ 31న దలాల్ స్ట్రీట్‌లో అరంగేట్రం చేయనున్నాయి.

# వాణిజ్యం

# జనవరి 1 నుంచి కీలక మార్పులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 29:** 2024 సంవత్సరం ముగియబోతోంది. ఇప్పుడు కొత్త సంవత్సరంలో కొత్త కోరికలు, కొత్తఖర్చులు ఉంటాయి. అందువల్ల జనవరి 1, 2025 నుండి ఏయే ముఖ్యమైన విషయాలు మారబోతున్నాయో తెలుసు కోవడం మీకు చాలా ముఖ్యం. ఇది నేరుగా మీ జేబుపై ప్రభావం చూపుతుంది. పలు కార్ల కంపెనీలు తమ ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. ఇది కాకుండా, జీఎస్టీ పోర్టల్‌లో మూడు ముఖ్యమైన మార్పులు ఉంటాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఫిక్స్‌డ్ డిపాజిట్లకు (ఎఫ్‌డి) సంబంధించిన పాలసీ లలో కూడా మార్పులు చేసిం ది. టెలికాం కంపెనీల కొత్త నిబంధనలు జనవరి 1, 2025 నుండి టెలికాం కంపెనీలకు కొన్ని కొత్త నిబంధనలు వర్తిస్తాయి. ఈ రంగంలోని కంపెనీలు ఆప్టికల్ ఫైబర్, కొత్త మొబైల్ టవర్లను ఇన్‌స్టాల్ చేయడంపై దృష్టి పెట్టాల్సి ఉంటుంది. దీంతో యూజర్ల అనుభవంతో పాటు సేవలను మెరుగుపరచటానికి సహాయ పడతాయి. టవర్‌ను ఇన్‌స్టాల్ చేసే ప్రక్రియలో తక్కువ అవాం తరం ఉంటుంది.అమెజాన్ ఇండియా తన ప్రైమ్ మెంబర్‌షిప్ నియమాలను జనవరి 1, 2025 నుండి మార్చింది. ఇప్పుడు ప్రైమ్ వీడియోను ఒక ఖాతా నుండి రెండు టీవీలలో మాత్రమే ప్రసా రం చేయవచ్చు. దీని కంటే ఎక్కువ టీవీలో ప్రసారం చేయడానికి, అదనపు సబ్‌స్క్రిప్షన్ తీసుకోవలసి ఉంటుంది. మొదటి ఐదు డివైజ్‌ల వరకు ఎటువంటి పరిమితిలేదు. జీఎస్‌టి జనవరి 1, 2025 నుండిజీఎస్‌టి పోర్టల్‌లో మూడు ముఖ్యమైన మార్పులను ప్రకటిం చింది. వీటిలో రెండు మార్పులు ఇవే బిల్లు కాల పరిమితి, చెల్లుబాటుకు సంబంధించినవి. ఒక మార్పు జీఎస్టీ పోర్టల్‌కి సురక్షిత యాక్సెస్‌కి సంబంధించినది. ఈ నిబంధనలను సరిగ్గా అమలు చేయకపోతే కొను గోలుదారు,




విక్రేత, రవాణాదారు నష్టపోవచ్చు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఫిక్స్‌డ్ డిపాజిట్లకు సంబంధిం చిన విధానాలను మార్చింది. వీటిలో ప్రజల నుండి డిపాజిట్లు తీసుకునే నియమాలకు సంబంధించిన మార్పులు, లిక్విడ్ ఆస్తులను ఉంచే శాతం, డిపాజిట్ల ను బీమా చేయడం వంటివి ఉన్నాయి. కొత్త సంవత్స రం రాగానే కార్ల ధరలు పెరగనున్నాయి. పలు ప్రధాన కార్ల కంపెనీలు ధరలను పెంచుతున్నట్లు ప్రకటించా యి. మారుతీ సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా, మెర్సిడెస్ బెంజ్, బిఎమ్‌డబ్ల్యూ, ఆడి ఇందులో ఉన్నాయి. ఈ కంపెనీలు ధరను సుమారు 3 పెంచ నున్నాయి. చమురు కంపెనీలు ప్రతి నెలా మొదటి తేదీన ఎల్‌పిజిధరలను సమీక్షిస్తాయి. గత ఐదునెలల్లో 19 కిలోల వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెరిగింది.

# ఈ యేడాది స్మాల్ స్టాక్స్‌దే హవా..

**ముంబై, డిసెంబరు 29:** దలాల్ స్ట్రీట్ స్మాల్ స్టాక్స్ ఈ యేడాది మెరుగ్గా రాణించాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టిన మదుపర్లకు అద్భుతమైన రాబడులను అందించారు. ముఖ్యంగా స్టాక్ మార్కెట్ పట్ల ఆశావహ దృక్పథం, రిటైల్ ఇన్వెస్టర్ల భాగస్వామ్యం పెరగడం దీనికి కారణాలుగా నిలిచాయి. దేశీయంగా వినియోగం పెరగడం, మౌలిక వసతులకు కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుండడం వంటి కారణాలతో వచ్చే యేడాది కూడా ఇవి రాణిస్తాయని నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. డిసెంబర్ 23 వరకు డేటాను పరిశీలిస్తే, ఈ యేడాది బీఎస్ఈ సెన్సెక్స్ 8.72 శాతం వృద్ధితో 6299.91 పాయింట్ల మేర లాభపడింది. మరో బెంచ్‌మార్క్ ఇండెక్స్ నిఫ్టీ సైతం 9శాతం మేర ప్రతిఫలాన్ని అందించింది. అదే సమయంలో బీఎస్ఈ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఏకంగా 28.45శాతం వృద్ధి చెంది 12,144.15పాయింట్లు లాభపడగా, మిడిక్యాప్ సూచి 25.61శాతం లాభంతో 9,435.09 పాయింట్లు పెరిగాయి. అంతర్జాతీయంగా ఆర్థిక అనిశ్చిత పరిస్థితులు ఉన్నా.. స్మాల్, మిడ్‌స్మాప్ షేర్లు రాణించాయని మాస్టర్ కేపిటల్ సర్వీసెస్ లిమిటెడ్ పాల్కా అరోరా చోప్రా పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేయడం, దేశీయ వినియోగం, ప్రభుత్వ ఆర్థిక సంస్కరణలు కారణమని చెప్పారు. విదేశీ ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగగా, దేశీయ సంస్థాగత మదుపర్లు మార్కెట్‌కు నిలిచారని పేర్కొన్నారు.




# బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్ రాబడి కంటే ఫండ్స్ రాబడే ఎక్కువ!

**ముంబై, డిసెంబరు 29:** బ్యాంకుల్లోని ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలను నుంచి వచ్చే వడ్డీతో పోల్చితే మ్యూచువల్ ఫండ్స్ నుంచి వచ్చే రాబడి అధికంగా ఉంటుంది. అలాగే వీటిలో పెట్టుబడులు పెట్టడం కూడా చాలా సులభమే. ఈ నేపథ్యంలో 2024లో వీటిలో పెరిగిన పెట్టుబడులు, ఇన్వెస్టర్లకు వచ్చినరాబడి వివరాలు ఇలా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌ను వాడుక భాషలో ఎంఎఫ్‌లు అని పిలుస్తారు. ఇవి 2024లో ఇన్వెస్టర్లకు 35శాతం కంటే ఎక్కువ రాబడిని అందజేశాయి. ఈపరిశ్రమ ఈయేడాది బలమైన ప్రగతి సాధించింది. వీటిలో పెట్టుబడులు గణనీయంగా పెరిగాయి. దానికి అనుగుణంగానే పెట్టుబడిదారులకు రాబడి బాగా వచ్చింది. ముమ్ముందు ఇవి మరింత పెరిగే అవకాశం ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఎంఎఫ్ పరిశ్రమ నిర్వహణలో ఆస్తులు (ఏయూఎం) ఈ ఏడాది బాగా పెరిగాయి. నవంబర్ నాటికి 68.08 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఇవి 2023లో రూ.50.24 లక్షల కోట్లు మాత్రమే ఉండేవని లెక్కలు చెబుతున్నాయి. దీని ప్రకారం ఏడాదిలో దాదాపు 35.50 శాతం పెరుగుదలను నమోదైంది. వివిధ ఫండ్స్‌లో పెరి గిన పెట్టుబడులు ఈ కింద విధంగా ఉన్నాయి. ఓపెన్ ఎండ్ మ్యూచు వల్ ఫండ్స్ ఓపెన్ ఎండ్ ఎంఎఫ్ స్కీమ్‌లో ఏ సమయంలోనైనా కొనుగోలు, అమ్మకాలు జరుగుతాయి. వీటికి మెచ్యూరిటీ పిరియడ్ లేదు. వీలున్నంత కాలం పెట్టుబడి పెట్టవచ్చు. ఈ



ఏడాది వీటిలో సుమారు 5.13 కోట్ల ఫోలియోలు వచ్చాయి. మొత్తం 22.02 కోట్లకు చేరుకున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఏఎంఎఫ్ఐ) డేటా ప్రకారం 2024లో దీనిలో 174 ఓపెన్ ఎండ్ స్కీమ్‌లు చేరాయి. నవంబర్ నాటికి మొత్తం పథకాల సంఖ్య 1,552కి పెరిగింది. ఈక్విటీ ఫండ్స్ గణనీయమైన ప్రగతి సాధించాయి. మిడ్, స్మాల్ క్యాప్ లతో పాటు థిమాటిక్ ఫండ్‌లలో పెట్టుబడులు బాగున్నాయి. ఆయా రంగాలలో ప్రగతితో పాటు రిటైల్ ఇన్వెస్టర్ల ఆసక్తితోనే ఈ విజయం సాధ్యమైంది. ఈ ఏడాది జనవరిలో 11.64 కోట్లు ఉన్న పెట్టుబడులు నవంబర్‌కు రూ.15.41 కోట్లకు పెరిగాయి. ఏడాదిలో 54 కొత్త పథకాలు వచ్చి చేరాయి. దీంతో మొత్తం ఈక్విటీ పథకాల సంఖ్య 481కి చేరింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14